01-02Pg1fB.qxd:01-02Pg1fB.qxd 01/01/01 9:13 AM Page 1


లలితా జ్యువెల్లరి
మార్ట్ లిమిటెడ్
డబ్బులు ఎవరికీ ఊరికే రావు!
కడప • వైజాగ్ • గోపాలపట్నం • విజయవాడ • విజయనగరం • గాజువాక
రాజమహేంద్రవరం • భీమవరం • కాకినాడ • తిరుపతి • అనంతపురం
గుంటూరు • శ్రీకాకుళం • ఒంగోలు • నరసారావుపేట • చిత్తూరు • అనకాపల్లి
సూళ్లూరుపేట • గూడూరు • నెల్లూరు • కర్నూలు • అమలాపురం • తుని
హైదరాబాద్ (సోమాజిగూడ | దిల్‌సుఖ్‌నగర్ | కూకట్‌పల్లి |
చందానగర్ | సుచిత్రా సర్కిల్) • నిజామాబాద్ • వరంగల్ • మిర్యాలగూడ



epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త



లలితా జ్యువెల్లరి
మార్ట్ లిమిటెడ్
డబ్బులు ఎవరికీ ఊరికే రావు!
కడప • వైజాగ్ • గోపాలపట్నం • విజయవాడ • విజయనగరం • గాజువాక
రాజమహేంద్రవరం • భీమవరం • కాకినాడ • తిరుపతి • అనంతపురం
గుంటూరు • శ్రీకాకుళం • ఒంగోలు • నరసారావుపేట • చిత్తూరు • అనకాపల్లి
సూళ్లూరుపేట • గూడూరు • నెల్లూరు • కర్నూలు • అమలాపురం • తుని
హైదరాబాద్ (సోమాజిగూడ | దిల్‌సుఖ్‌నగర్ | కూకట్‌పల్లి |
చందానగర్ | సుచిత్రా సర్కిల్) • నిజామాబాద్ • వరంగల్ • మిర్యాలగూడ



ఒంగోలు, : fb.com/vaartha

Published from Ongole, Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

1-2-2025 శనివారం సంపుటి: 30 సంచిక: 364 పేజీలు: 12 వెల: 6.50






నానాటికి బంగారం, వజ్రం, వెండి ధరలు పెరుగుతున్న ఈ తరుణంలో..
మీ సంతోషాన్ని దృష్టిలో ఉంచుకొని నా వంతుగా చేస్తున్న సహాయం ఇది.

అన్ని బంగారు నగలపై
మార్కెట్ కంటే మా తక్కువ తరుగులో ఇంకా
తగ్గింపు 1%

అన్ని వజ్రాభరణాలు
క్యారెట్‌కు రూ. 5000 తగ్గింపు
1 Carat = 200 Milligrams

వెండి వస్తువులకు ప్రత్యేక తగ్గింపు.

త్వరపడండి, పరిమితకాల ఆఫర్ !



ధరలు పోల్చండి!

నగల ధరలు కంపేర్ చేసేటప్పుడు ఈ డిజైన్ అలా ఉంది.. పనితనం ఇలా ఉంది.. అని మార్కెట్‌లో తికమక పెడుతున్నారా? లలితా జ్యువెల్లరిలో మీకు నచ్చిన నగకు ఎస్టిమేట్ స్లిప్ తీసుకోండి. ఆ నగను మొబైల్‌లో ఫోటో కూడా తీసుకోండి. రెండింటిని పెట్టుకుని నాలుగైదు షోరూంలలో కంపేర్ చేయండి. ఎక్కడ ధర తక్కువగా ఉంటే.. అక్కడే కొనండి!

లలితా జ్యువెల్లరి మార్ట్ లిమిటెడ్
బంగారం • వజ్రం • వెండి
ఆంధ్రప్రదేశ్ • తెలంగాణ • తమిళనాడు • పుదుచ్చేరి • కర్ణాటక
లక్షలాది డిజైన్లు! | Customer Care: 90 99 999 916 | BIS 916 హాల్‌మార్క్
www.lalithaajewellery.com



మీ లలితా జ్యూవెల్లరిలో.. మార్కెట్ లోనే అధిక ఆదాయం అందించే
2 నగల కొనుగోలు పథకాలు
FREE & FLEXI
11 నెలల
'నగలు కొనుగోలు పథకం'!
బంగారం ధర
పెరిగినా మీకే లాభం,
తగ్గినా మీకే లాభం
100%
తరుగు లేదు
అన్ని బంగారు నగలు, అన్‌కట్ వజ్రాభరణాలు
మరియు వెండి వస్తువులకు వర్తిస్తుంది.
బంగారం ధర పెరిగినా మీకే లాభం,
తగ్గినా మీకే లాభం
వజ్రాభరణాలకు ప్రత్యేక ఆఫర్ కలదు!
చిన్న వాయిదాలు:
రూ.1000 / రూ.1500 / రూ.2000 / రూ.2500 / రూ.5000
రూ.10000 / రూ.15000 / రూ.20000 / రూ.25000
BOSS
Lalithaa
EXCHANGE UTSAV
అడ్వాన్స్ నగల బుకింగ్ స్కీమ్
ఖర్చు లేకుండా,
ముందుగా పాత నగలు ఇచ్చి,
కొత్త నగలు తీసుకోవచ్చు!
100%
తరుగు లేదు
5వ నెల ఆఖరు నుంచి, కొనే నగను బట్టి,
తరుగు (V.A.) లేకుండా నగలు కొనొచ్చు.
11 నెలల తర్వాత నగలు తీసుకొంటే ఏ బంగారు నగ అయినా కానీ,
తరుగు ఛార్జీలు ఇవ్వాల్సిన పనిలేదు.
కేవలం అరశాతం (0.5%) మీ పాత బంగారు నగలను మెల్టింగ్,
ప్యూరిఫికేషన్ చేసేందుకు పట్టుకుంటాం.
పాత నగలతో మాత్రమే కాదు,
నగదు చెల్లించి కూడా ఈ స్కీమ్‌లో చేరొచ్చు!
అన్ని బంగారు నగలపై
మార్కెట్ కంటే మా తక్కువ తరుగులో ఇంకా
1% తగ్గింపు
వజ్రాభరణాలు
క్యారెట్‌కు రూ. 5000 తగ్గింపు
1 Carat = 200 Milligrams
ఇతర షోరూం మాదిరిగా తరుగు మరియు మజూరి వంటి రెండు ఛార్జీలు వేయడం లేదు.
V.A. మాత్రమే.. అది కూడా మార్కెట్‌లో కంటే తక్కువ!
నాణ్యత సర్టిఫికెట్ | కలర్ & క్లారిటి | ఎక్స్‌ఛేంజ్ పాలసి
వెండి వస్తువులకు
ప్రత్యేక తగ్గింపు.
Lalithaa
www.lalithaajewellery.com
లలితా జ్యూవెల్లరి మార్ట్ లిమిటెడ్
Customer Care
90 99 999 916
BIS 916 హాల్‌మార్క్ లక్షలాది డిజైన్లు!
విజయవాడ: పిన్నమనేని పాలిక్లినిక్ రోడ్. ఫోన్: 0866-2481133. వైజాగ్: ఆర్‌టీసీ బస్టాండ్, ద్వారకా నగర్. ఫోన్: 0891-6600001. గోపాలపట్నం: బాజీ జంక్షన్, విశాఖపట్నం. ఫోన్: 0891-2515550.
విజయనగరం: ఎం.జి.రోడ్, జగన్నాథస్వామి ఆలయం సమీపంలో. ఫోన్: 0892-256123. అనకాపల్లి: ట్రంక్ రోడ్. ఫోన్: 0892-4226678 / 79. గాజువాక: మెయిన్‌రోడ్, విశాఖపట్నం. ఫోన్: 0891-2534789 / 0891-2553456.
శ్రీకాకుళం: గొల్లెవారి వీధి, G.T. రోడ్ నార్తన్ రో చెక్ వార్డ్. ఫోన్: 08942-227799. కాకినాడ: బాలాజీ చెరువు సమీపం. ఫోన్: 0884-2373777. భీమవరం: సండే మార్కెట్. ఫోన్: 08816-221799.
అమలాపురం: ఏజీ రోడ్, సినిమా రోడ్. ఫోన్: 08856-297304. రాజమహేంద్రవరం: కంబాల చెరువు, దేవిచౌక్ సమీపంలో. ఫోన్: 0883-2020300. గుంటూరు: లక్ష్మీపురం, మెయిన్ రోడ్. ఫోన్: 0863-2332123.
ఒంగోలు: కర్నూల్ రోడ్, ప్రకాశం జిల్లా ఫోన్: 08592-224404 / 05 /06. నరసారావుపేట: రైల్వేస్టేషన్ రోడ్, గుంటూరు జిల్లా. ఫోన్: 08647-221123. అనంతపురం: సప్తగిరి సర్కిల్, అనంతపురం టౌన్. ఫోన్: 08554-220346 / 47.
కర్నూలు: మేడం కాంపౌండ్, పార్కు రోడ్, జెడ్.పి. మెయిన్ రోడ్. ఫోన్: 08518-224474. కడప: కడప కేఫ్, కోటిరెడ్డి సర్కిల్, రైల్వే స్టేషన్ రోడ్. ఫోన్: 08562-240035 / 25. సూళ్లూరుపేట: జీఎన్‌టీ రోడ్. ఫోన్: 0862-3243244.
గూడూరు: హాస్పిటల్ రోడ్. ఫోన్: 0862-4229 599 / 699. నెల్లూరు: మినీ బైపాస్ రోడ్, మాగుంట లేఅవుట్. ఫోన్: 0861-2314233. చిత్తూరు: చామంతిపురం, వేలూరు రోడ్. ఫోన్: 08572-227799, 233799.
తిరుపతి: 481/482, V.V. మహల్‌రోడ్. ఫోన్: 0877-666 0505 / 0606 / 7888. తుని: మార్కెట్ మెయిన్‌రోడ్, వార్డు నెం.9 ఫోన్: 89259 90415 / 16.
హైదరాబాద్ (సోమాజిగూడ | దిల్‌సుఖ్‌నగర్ | కూకట్‌పల్లి | చందానగర్ | సుచిత్రా సర్కిల్) • నిజామాబాద్ • వరంగల్ • మిర్యాలగూడ • ఖమ్మం
తమిళనాడు • పుదుచ్చేరి • కర్ణాటక

1-2Pg3exHMNWJQER.qxd:1-2Pg3exHMNWJQER.qxd 01/01/01 9:44 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

ఒంగోలు, : fb.com/vaartha

Published from Ongole, Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

1-2-2025 శనివారం సంపుటి: 30 సంచిక: 364 పేజీలు: 12 వెల: 6.50

డిజిపిగా హరీష్ కుమార్ గుప్తా బాధ్యతల స్వీకరణ 11

సంజయ్ సస్పెన్షన్‌ను పొడిగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ



## 6.8% ఆర్థిక వృద్ధి అంచనా

### లోక్‌సభలో ఆర్థిక సర్వే సమర్పించిన మంత్రి నిర్మలా సీతారామన్

**న్యూఢిల్లీ, జనవరి 31:** భారత్ ఆర్థికవృద్ధి 6.3శాతంనుంచి 6.8శాతంగా ఉంటుందని, ద్రవ్యోల్బణం స్థిరంగానే నియంత్రణలో ఉంటుందని ఆర్థికసర్వేలో ప్రభుత్వం ప్రకటించింది. ప్రభుత్వ ప్రధాన ఆర్థికసలహాదారు అనంత నాగేశ్వరన్ ఆధ్వర్యంలోరూపొందించిన కొత్తసంవత్సర ఆర్థికసర్వే నివేదికను మంత్రి నిర్మలా సీతారామన్ లోక్‌సభలో ప్రవేశపెట్టారు. దేశీయంగా ఆర్థిక వ్యవస్థ పటిష్టంగా ఉందని, నిరుద్యోగిత రేటు తగ్గుతోందని, ద్రవ్యోల్బణం స్థిరంగా ఉంటూనే మరికొన్ని సంస్కరణలు ప్రవేశపెట్టాలని >>11



## ప్రపంచంలో 3వ ఆర్థిక వ్యవస్థగా మారుతున్న భారత్ : రాష్ట్రపతి ముర్ము

**న్యూఢిల్లీ,జనవరి 31:** ఎన్డీయే ప్రభుత్వం గత ప్రభుత్వాల పాలనతో పోలిస్తే మూడురెట్లు వేగంగా పనిచేస్తోందని త్వరలో ప్రపంచంలోమూడో ఆర్థికవ్యవస్థగా భారత్ మారనున్నదని రాష్ట్రపతి ద్రౌపదిముర్ము అన్నారు. అంతర్జాతీయ స్థాయిలో గ్లోబల్ ఇన్నొవేషన్ పవర్‌హౌస్‌గా భారత్ మారిపోతోందని రాష్ట్రపతి అన్నారు. వక్ఫ్ చట్టాలకు సవరణలు, ఒకే దేశం ఒకే ఎన్నిక వంటి అంశాలపై ప్రభుత్వం కీలక నిర్ణయాలు ప్రకటించిందని అన్నారు. బడ్జెట్ సమావేశాల ప్రారంభం రోజున ఉభయసభలనుద్దేశించి రాష్ట్రపతి ప్రసంగించారు. సంస్కరణలు, పనితీరు, పరివర్తనం అన్న మూడు అంశాల ఆధారంగా మరింత పురోగతివైపు భారత్ పయనిస్తోందని అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా భారత్ కొత్తపాలన నమూనాకు పర్యాయపదంగా మారాయని ఆమె అన్నారు. జి20, బ్రిక్స్ >>11

## రిజిస్ట్రేషన్ విలువలు నేటి నుంచి పెంపు

### రాష్ట్రమంతా కిటకిటలాడిన సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాలు


**విజయవాడ, జనవరి 31 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా భూముల రిజిస్ట్రేషన్లకు సంబంధించి కొత్త మార్కెట్ విలువలు శనివారం నుంచి అమల్లోకి రాబోతున్నాయి. సీఆర్డీ పరిధిలో మినహాయించి రాష్ట్రంలోని అన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల వద్ద రద్దీ వాతావరణం ఉంది. రిజిస్ట్రేషన్లు అధికంగా ఉండటంతో సర్వర్‌పై ఒత్తిడి పెరిగింది. దీనివల్ల రిజిస్ట్రేషన్ల నిర్వహణకు అధిక సమయం పట్టింది. చలానాల చెల్లింపులకూ నిరీక్షించాల్సి వచ్చింది. దీంతో క్రయ, విక్రయదారులు అవస్థలు పడ్డారు. సాయంత్రం నుంచి క్రమంగా సర్వర్‌పై ఒత్తిడి తగ్గడంతో రిజిస్ట్రేషన్లు ఊపందుకున్నాయి. కొన్ని కార్యాలయాల్లో రాత్రి పొద్దుపోయే వరకు రిజిస్ట్రేషన్లు కొనసాగాయి. నివాస భవనాల విభాగంలో అపార్టుమెంట్ ప్లాట్‌కు రూ.1490, రూ.1270, రూ.900 చొప్పున ఖరారు చేశారు. ఇదేవిధంగా మూడో అంతస్తు ఆపైన వాటికి అదనంగా రూ.30, రూ.25, రూ.20గా నిర్ణయించారు. వాణిజ్యభవనాల విభాగంలో గ్రౌండ్ ఫ్లోర్‌కు రూ.1800, రూ.1540, రూ.1060 చొప్పున నిరణయించారు. మొదటి అంతస్తుకు రూ.1700, రూ.1480, రూ.1010, రెండో అంతస్తు, ఆపైన ప్రతి ఫ్లోర్‌కు రూ.1590, రూ.1380, రూ.950 చొప్పున చెల్లించాలి. సినిమా హాళ్లు కర్మాగారాలకు చదరపు అడుగుకు రూ.950, రూ.880, రూ.690 చొప్పున ఖరారు చేశారు. పెంకుటిల్లు రేకులషెడ్లు, ఇతర వాటికి రూ.740, రూ.590,రూ.420 చవిటి మిద్దెలకు రూ.420, రూ.320, రూ.240 చొప్పున ఖరారు చేశారు. వీటితోపాటు మరికొన్ని నిర్మాణాలు విలువలు కూడా పెరిగాయి. భూముల రిజిస్ట్రేషన్ల కోసం ఆయా ప్రాంతాల అభివృద్ధి ప్రతిపాదికన 10% నుంచి 20% వరకు ఇవి పెరిగాయి. కొన్నిచోట్ల పెంపు కాస్త ఎక్కువగానే ఉంది. కొత్త మార్కెట్ విలువల అమలుకు ఏర్పాట్లు చేసుకోవాలని ప్రభుత్వం రిజిస్ట్రేషన్లు, స్టాంపుల శాఖను ఆదేశించింది. భూములతోపాటు నిర్మాణాల విలువలపెంపు కూడా ఫిబ్రవరి 1నుంచే అమల్లోకి రానుంది. ఇందుకు సంబంధించిన వివరాలనూ రిజిస్ట్రేషన్లశాఖ సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాలకు పంపింది. ప్రస్తుతం అమల్లో ఉన్న నిర్మాణాల >>11

# గాడిన పడుతున్న రాష్ట్రం

### ప్రతి ఎన్నిక ఫలితం సుస్థిరపాలనపై నమ్మకం కలిగించేలా ఉండాలి

### ఎప్పుడు ఎన్నికలొచ్చినా గెలుపు ప్రణాళికలు పకడ్బందీగా రూపొందించాలి

### గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలపై సిఎం చంద్రబాబు దిశానిర్దేశం



**విజయవాడ.జనవరి31,ప్రభాతవార్తప్రతినిధి:** ఏ ఎన్నిక వచ్చినా గెలిచినప్పుడే ప్రజలల్లో మనం ఎంత విశ్వసనీయత ఉందో స్పష్టమవుతుందని ఏపీ సీఎం చంద్రబాబునాయుడు వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో సుస్థిర పాలనపై నమ్మకానికి గుర్తుగా ఉంటుందన్నారు. ఎన్డీయే కూటమి మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ముఖ్యనేతలతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శుక్రవారం టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలపై నేతలకు సీఎం దిశానిర్దేశం చేశారు. ఉభయ గోదావరి జిల్లాలు, ఉమ్మడి కృష్ణా , గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పేరాబత్తుల రాజశేఖర్,ఆలపాటి రాజేంద్రప్రసాద్ ను కూటమి అభ్యర్థులుగా బలపరిచామన్నారు. ఫిబ్రవరి 3న నోటిఫికేషన్ వస్తుందన్నారు. అదే నెల 27న ఎన్నికలు, మార్చి 3న ఓట్లు లెక్కింపు జరుగుతాయని తెలిపారు. ప్రతి గ్యాడ్యుయేట్‌ను కలిసి భారీ మెజారిటీ సాధించాలన్నారు.. చదువుకున్న వాళ్లంతా కూటమితోనే ఉన్నారని చెప్పారు. ఎవరూ ఓవర్ కాన్ఫిడెన్స్‌లో ఉండొద్దని నేతలకు సూచించారు.అతి విశ్వసనీయత వలన మన నుంచి ప్రజలు ఏం కోరుకుంటున్నారో గుర్తించలేమన్నారు. ఎన్డీయే పక్షాలతో సమన్వయ సమావేశాలు పెట్టుకుని పని చేయాలని వెల్లడించారు. క్లస్టర్, యూనిట్, బూత్, ఇంచార్జ్‌లతో పాటు, జనసేన, బీజేపీ కమిటీల నేతలతో ముందుకెళ్లాలని నిర్దేశించారు. ఈ ఎన్నికలు ఏక పక్షంగా జరగాలన్నారు.ప్రజల్లో మన పట్ల మరింత ఆదరణ పెరుగుతుందని చెప్పారు. మొదటిసారి గెలిచిన ఎమ్మెల్యేలు, కొత్తగా రాజకీయాల్లోకి వచ్చిన నేతలు మరింత చిత్తశుద్ధితో పని చేయాలని తెలిపారు. కూటమి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించాలన్నారు. ప్రభుత్వం ఏర్పాటైన 7నెలల్లో ఇబ్బందులు అధిగమించి సుపరిపాలన వైపు అడుగులు వేస్తున్నామని, ప్రజలకు ఇబ్బంది లేని పాలన సాగిస్తున్నామని పేర్కొన్నారు. రాత్రికి రాత్రి అన్నీ జరిగిపోతాయని మనం చెప్పడం లేదని గాడి తప్పిన వ్యవస్థలను సరిదిద్దుతు న్నామన్నారు. కేంద్ర ప్రభుత్వ సాయంతో విశాఖ స్టీల్ ప్లాంట్, రాజధాని అమరావతికి ఆర్థిక సాయం, పోలవరానికి నిధులు, రైల్వే జోన్‌తో పాటు ఇతర అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. జాబ్ ఫస్ట్ విధానంతో నూతన ఇండస్ట్రియల్ పాలసీలు తీసుకొచ్చామన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక దాదాపు రూ.7 లక్షల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి తీసుకొచ్చామని.. ఈ పెట్టుబడుల ద్వారా 4,10,125 ఉద్యోగాలు యువతకు వస్తాయని అన్నారు. త్వరలోనే 16,347 టీచర్ పోస్టులకు డీఎస్సీ నోటిఫికేషన్ ఇస్తున్నామన్నారు. ఇవన్నీ ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత ఉందన్నారు. మూడు పార్టీల నేతలు సార్వత్రిక ఎన్ని కలకు ముందు సమన్వయంతో పని చేసినట్లుగానే ఇప్పుడూ అదేవిధంగా పని చేయాలని సూచనలు చేశారు. జరిగే ప్రతి ఎన్నికల్లో గెలిచేందుకు ప్రణాళిక రూపొందించుకోవాలని సీఎం చంద్రబాబు అన్నారు. కూటమికి యూటీఎఫ్ మినహా >>11

## 'ఆప్'కు ఏడుగురు ఎమ్మెల్యేలు గుడ్‌బై

### తాజా ఎన్నికలకు పార్టీ టిక్కెట్లు రాకపోవడమే కారణం

### 5న ఢిల్లీ పోలింగ్

**న్యూఢిల్లీ, జనవరి 31:** అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఆమ్ ఆద్మీపార్టీకి భారీ షాక్ తగిలింది. ఒకేసారి ఏడుగురు ఎమ్మెల్యేలు శుక్రవారం రాజీనామాచేసారు. అరవింద్ కేజ్రివాల్‌తోపాటు పార్టీపైనా తమకు నమ్మకం పోయిందని వారంతా తమతమ రాజీనామా లేఖల్లో ప్రకటించారు. పార్టీలో ప్రాథమిక సభ్యత్వాలకు రాజీనామా చేస్తున్నట్లు వెల్లడించారు. ఎమ్మెల్యేలు భావనాగౌర్, మదన్ లాల్‌లు కేజ్రీవాల్ పైనా, పార్టీపైనా తమకు నమ్మకం లేదని అన్నారు. ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రివాల్‌కు వేరువేరుగా లేఖలు పంపించారు. మీపట్ల పార్టీపట్ల విశ్వాసం లేదని అందువల్లనే ఈనిర్ణయం తీసుకున్నా దయచేసి నా రాజీ నామాను ఆమోదించాలని భావనాగౌర్ తన లేఖలో వివరించారు. ఎమ్మెల్యేలు మెహ్రౌలి నుంచి నరేష్ యాదవ్, త్రిలోక్‌పురి రోహిత్ కుమార్, జనక్‌పురి రాజేష్ >>11

## నేడు ఢిల్లీ ఎన్నికల ప్రచారానికి సిఎం

**విజయవాడ,జనవరి31,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఫిబ్రవరి1న ఢిల్లీకి వెళ్లనున్నారు. ఫిబ్రవరి 5న ఢిల్లీ అసెంబ్లీకి సార్వత్రిక ఎన్నికలు జరుగుతున్నాయి. ఈ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి పక్షాన ఆయన ప్రచారం చేయనున్నారు. ఎన్డీయే పొత్తులో భాగంగా బీజేపీ తరఫున ప్రచారం చేయాలని టీడీపీ నిర్ణయించింది. ఈ మేరకు ఢిల్లీకి చంద్రబాబు రేపు వెళ్లనున్నారు. బీజేపీకి మద్దతుగా తెలుగువారున్న ప్రాంతాల్లో ఆయన ప్రచారం చేయనున్నారు. దీనికి సంబంధించి శుక్రవారం ఢిల్లీలో ఆంధ్ర అసోసియేషన్‌తో టీడీపీ ఎంపీలు సమావేశం అయ్యారు. ఇక ఆదివారం రోజు ఎంపీలతో కలిసి బీజేపీ తరఫున చంద్రబాబు ప్రచారం చేయనున్నారు.?ఉభయ గోదావరి జిల్లాలు, ఉమ్మడి కృష్ణా గుంటూరు జిల్లాల నేతలతో నేడు ఆయన టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్యాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పేరాబత్తుల రాజశేఖర్, ఆలపాటి రాజేంద్ర ప్రసాద్‌ను కూటమి అభ్యర్థులుగా బలపరిచామని తెలిపారు. ఫిబ్రవరి 27న జరిగే ఎన్నికల్లో వారిని భారీ మెజార్టీతో గెలిపించేలా చూడాలని ఆదేశించారు.

## గత ప్రభుత్వ వైఫల్యాలు విస్తృతంగా ప్రజల్లోకి




శుక్రవారం టిడిపి పొలిబ్యూరో సమావేశంలో మాట్లాడుతున్న సిఎం చంద్రబాబు

### వైఎస్సార్సీ హయాంలో తప్పులు చేసిన వారిని శిక్షించేందుకు ప్రత్యేక ట్రిబ్యునల్

### టిడిపి పొలిట్‌బ్యూరో సమావేశంలో పలుకీలక నిర్ణయాలు

### లోకేష్‌కు డి.సిఎంపైనా ప్రస్తావన

### 3విడతల్లో అన్నదాత సుఖీభవ చెల్లింపు

**విజయవాడ,జనవరి31,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను, గత ప్రభుత్వ వైఫల్యాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకుని వెళ్ళాలని ఏపీ చంద్రబాబు అన్నారు.పార్టీని పటిష్టం చేసేందుకు ప్రతి క్రియాశీలక కార్యకర్త ఇచ్చే సలహాను పరిగణనలోకి తీసుకుంటామన్నారు.ఏపీ సీఎం చంద్రబాబు అధ్యక్షతన టీడీపీ పొలిట్ బ్యూరో సమావేశం శుక్రవారం పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగింది. వైఎస్సార్సీపీ హయాంలో స్థానిక సంస్థల్లో తగ్గిన బీసీ కోటా రిజర్వేషన్ పునరుద్ధరించేలా చట్టపరమైన అంశాలు పరిశీలించాలని నేతలకు సూచించారు. చంద్రబాబు అధ్యక్షతన జరిగిన పొలిట్ బ్యూరో సమావేశంలో చర్చించారు. నాలుగున్నర గంటల పాటు ఈ సమా వేశం జరిగింది.వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో జరిగిన పొరపాట్లను సరిదిద్దాలని నిర్ణయించారు. తెలుగుదేశం పార్టీ పరంగా అత్యున్నత నిర్ణాయక వేదిక పొలిట్ బ్యూరో ఉంది,ప్రస్తుతం పొలిట్ బ్యూరోలో పలువురు సీనియర్ నేతలు ఉన్నారు. వారంతా కేబినేట్‌లో మాదిరిగానే పొలిట్ బ్యూరోలో కూడా సీనియర్లు, జూనియర్లకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.వారు ఈ అంశంలో కొంత చర్చ జరగాలన్నారు. అప్పుడే బ్యాలెన్స్ కుదురుతుందని పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేశ్ భావిస్తున్నారు.అదే విషయాన్ని ఆయన సమావేశంలో ప్రస్తావించారు.అందుకే ప్రస్తుతం పొలిట్ బ్యూరోలో రాజకీయంగా క్రియశీలంగా నలుగురైదుగురి స్థానే నూతన ఆలోచన విధానంతో ఉన్నవారికి అవకాశం కల్పించాలని పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా నారా లోకేశ్ నూతన ప్రతిపాదనలు చేసారు. పొలిట్‌బ్యూరో సహా ఇతర సంస్థాగత వ్యవస్థలో కీలక బాధ్యతలను మూడు పర్యాయాల పనిచేసిన వారికి >>11

## టీచర్ల బదలీల్లో పారదర్శకత కోసం ట్రాన్స్‌ఫర్ యాక్ట్

### విద్యామంత్రి లోకేష్



**విజయవాడ,జనవరి31,ప్రభాతవార్తప్రతినిధి:** ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం విషయంలో ప్రభుత్వం ఎప్పటికప్పుడు స్దిర కార్చచరణ తీసుకుంటుందని విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. ప్రభుత్వం తీసుకునే ప్రతి నిర్ణయంలోనూ టీచర్ల అభిప్రాయ సేకరణ ఉంటోందన్నారు. పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో మంత్రి నారా లోకేశ్ మీడియాతో ఇష్టాగోష్టిలో పాల్గొన్నారు.విద్యాశాఖ కమిషనర్ ప్రతి శుక్రవారం టీచర్ల సమస్యలు వింటున్నారని వివరించారు. ఆ దిశలో చర్యలు తీసుకున్నామన్నారు.టీచర్ల బదిలీ పారదర్శకంగా ఉండేందుకు ట్రాన్స్ ఫర్ యాక్ట్ తీసుకొస్తున్నట్లు తెలిపారు. విద్యా వ్యవస్థ అంటే అనాలోచిత నిర్ణయాలు తీసుకునే వ్యవస్థ కాదని నిరూపిస్తున్నామని తేల్చి చెప్పారు. అందులో భాగస్వామ్యులైన వారందరితో చర్చించాకే నిర్ణయం తీసకుంటూ ప్రజాస్వామ్య విలువలు చాటుతున్నామన్నారు. రాష్ట్రంలో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ముగియగానే డీఎస్సీ నోటిఫికేషన్ ఇస్తామని మార్చిలో ప్రక్రియ ప్రారంభించి విద్యాసంవత్సరం ప్రారంభంలోనే టీచర్ల భర్తీ పూర్తి చేస్తామన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనూ, నవ్యాంధ్రలోనూ 80శాతానికిపైగా టీచర్ల నియా >>11

### లిక్కర్ స్కాం నిందితుడు

## వాసుదేవరెడ్డి డిప్యుటేషన్ పొడిగింపు

### ప్రభుత్వం ఆదేశాలు

**విజయవాడ,జనవరి31,ప్రభాతవార్తప్రతినిధి:** మద్యం కుంభకోణంలో కీలక నిందితుడు, ఐఆర్ టీఎస్ అధికారి డి.వాసుదేవరెడ్డి డిప్యుటేషన్ పొడిగిస్తూ ప్రభుత్వం ఆదేశాలిచ్చింది. రాష్ట్రంలో ఆయన డిప్యుటేషన్‌ను మరో ఆరు నెలల పాటు పొడిగిస్తున్నట్టుగా రాష్ట్ర ప్రభుత్వం పేర్కొంది. మద్యంకేసు విచారణ జరుగుతున్నందున ఆయన్ని రాష్ట్రం నుంచి రిలీవ్ చేయకుండా, డిప్యుటేషన్‌పై కొనసాగిస్తున్నారు. మద్యం సీసాలపై ముద్రించే సెక్యూరిటీ హాలోగ్రామ్‌ల తయారీ, సరఫరా విషయంలో వాసుదేవరెడ్డి అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని చెన్నైకి చెందిన సీనియర్ పాత్రికేయుడు వి.శివరామన్ గతేడాది నవంబరు 23వ తేదీన ఫిర్యాదు చేశారు. తద్వారా కుంభత్ హాలోగ్రాఫిక్స్ సంస్థ, హోలిస్టిక్ ఇండియా, అల్ఫాలేజర్ టెక్ సంస్థలను టెండర్ ప్రక్రియలో పాల్గొనేందుకు నాటి ఏపీఎస్ బీసీఎల్ ఎండీ వాసుదేవరెడ్డి అవకాశమిచ్చారంటూ ఫిర్యాదులో పేర్కొన్నారు. వి.శివరామన్ ఫిర్యాదు ఆధారంగా సీఐడీ కేసు నమోదు చేసింది. ఈ కేసులో ముందస్తు బెయిల్ కోసం వాసుదేవరెడ్డి ఇప్పటికే హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.ఐఆర్ టీఎస్ అధికారిగా ఉన్న డి.వాసుదేవరెడ్డిపై జరుగుతున్న విచారణ దృష్ట్యా డిప్యుటేషన్‌పై ఏపీలోకొనసాగించేందుకు అనుమతిస్తూ రైల్వేశాఖ ఏపీ ప్రభుత్వానికి >>11

## ప్రజాస్వామ్యానికి బిజెపి తూట్లు

### మార్చి 23 నుంచి దేశవ్యాప్త ఉద్యమం: సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా




శుక్రవారం మీడియా సమావేశంలో మాట్లాడుతున్న డి.రాజా

**విశాఖపట్నం, జనవరి 31, ప్రభాతవార్త :** కేంద్రంలో ప్రజావ్యతిరేక పాలన సాగుతోందని, ప్రజాస్వామ్యానికి తూట్లు పొడుస్తోందని మతం పేరుతో ప్రజల మధ్య చిచ్చు పెడుతున్న బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించాలని దీనికోసం వామపక్ష, లౌకికపార్టీలతో కలిసి పనిచేస్తాయని సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా వెల్లడించారు. విశాఖలో గురు, శుక్రవారాల్లో జరిగిన పార్టీ జాతీయ కార్యవర్గ సమావేశాల అనంతరం శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిజెపి ప్రజా వ్యతిరేక పాలనపై భగత్ సింగ్ వర్ధంతి మార్చి 23వ తేదీ నుంచి అంబేద్కర్ జయంతి ఏప్రిల్ 14 వరకు దేశవ్యాప్తంగా రాజకీయ ప్రచార ఉద్యమాన్ని నిర్వహిస్తామని తెలియజేశారు. దేశంలో ప్రజల మధ్య ఐక్యత, శాంతి, సౌభ్రాతృత్వం వెల్లివిరియాలంటే బిజెపిని అధికారం నుంచి దించాలని అన్నారు. సిపిఐ శతజయంతి ఉత్సవాల సందర్భంగా విజయవాడలో డిసెంబర్ 24, 25 తేదీల్లో అంతర్జాతీయ సదస్సు నిర్వహిస్తామని, దీనికి ప్రపంచవ్యాప్తంగా పలు దేశాల్లో ఉన్న కమ్యూనిస్టు పార్టీల ప్రతినిధులను ఆహ్వానిస్తామని తెలిపారు. డిసెంబర్ 25న శతవార్షికోత్సవాల ముగింపు సభను ఖమ్మంలో నిర్వహించనున్నట్టు చెప్పారు. దేశంలో ప్రస్తుతం సంక్లిష్ట పరిస్థితులు నెలకొన్నాయని, ఆర్థిక పరిస్థితి అధ్వానంగా ఉందని, విదేశీ అప్పు 700 బిలియన్ డాలర్లకు చేరుకుందని, రూపాయి విలువ భారీగా పడిపోతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నిరుద్యోగం పెరిగి యువతలో నిస్పృహ అలుముకుంటోందని, ధరలు విపరీతంగా పెరుగుతున్నాయని బిజెపి చెపుతున్న వికసిత భారత్ ఎక్కడా కనిపించడం లేదని రాజా విమర్శించారు. రైతు ప్రయోజనాలకు వ్యతి రేకంగా మూడు నల్ల చట్టాలను తీసుకొచ్చిందని, కార్మిక, ఉద్యోగ వ్యతిరేక విధానాలను అనుసరి స్తోందని తెలిపారు. బిజెపి పాలనలో రాజ్యాంగానికి, ప్రజాస్వామ్యానికి పెనుముప్పు మంచి ఉందని, దేశ ప్రజలు రాజ్యాంగాన్ని, ప్రజాస్వా మ్యాన్ని కాపాడుకోవాలని అన్నారు. రాజ్యాంగ రూపశిల్పి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్‌పై >>11

వార్త

ప్రతి కష్టంలోనూ అవకాశాన్ని చూస్తాడు ఆశావాది, ప్రతి అవకాశంలోనూ కష్టాన్నే చూస్తాడు నిరాశావాది.

-షేక్స్పియర్

# లెక్కలు తేల్చేస్తాయి

నీతి ఆయోగ్ నివేదికల్లో తెలుగు రాష్ట్రాల్లో కాస్తంత వెనుకబడి ఉన్నట్లు ర్యాంకుల్లో తేలిపోయింది. దేశంలోని అన్ని రాష్ట్రాల నివేదికలలో ఆంధ్రప్రదేశ్ అట్టడుగు స్థాయిలో ఉండగా తెలంగాణ కాస్త బెటర్. నీతి ఆయోగ్ నివేదిక ప్రకారం ఎపి డెబిట్ సస్టెన్‌బిలిటీలో జీరో స్థాయిలోఉంది. రాష్ట్ర ఆర్థికాభివృద్ధిలోనూ వెనుకబడి ఉన్నట్లు పాలకులు, పాలితుల మధ్య చర్చ నడుస్తోంది. గత పాలన లోటుపాట్లు ఎత్తి చెప్పడంలోనూ ఆర్థిక వెనుకబాటుతనం, ఆర్థిక ఖాతాల నిర్వహణ, అభివృద్ధిలో లోటుపాట్లను దిద్దడానికి నీతిఆయోగ్, కాగ్, ఫిస్కల్ ఇండెక్స్‌లు ఎత్తి చూపుతుంటాయి. తాజాగా నీతి ఆయోగ్ నివేదికలో ఆంధ్రప్రదేశ్ 17వ స్థానానికి, తెలంగాణ 8వ స్థానంలోనూ ఉన్నాయి. 2022-23లో రాష్ట్రంలో ఆర్థిక వనరులు బాగా దెబ్బ తిన్నాయని ఈ అంకెలు చెబుతున్నాయి. అసలు మూలధనవ్యయమేదీ కనపడడం లేదు. అంటే విద్య, వైద్యం వంటి సామాజిక అంశాలలోనూ మూలధన వ్యయమేదీ లేదు. ఐతే 2023లో అప్పులు మాత్రం 62 వేల కోట్లు. ఇదే సందర్భంలో స్టేట్ ఫిస్కల్ హెల్త్ ఇండెక్స్ నివేదికపై కూడా చర్చ జరుగుతోంది. రాష్ట్రాభివృద్ధి పేరిట 16.5 శాతం రుణాలు పెరగగా 9.8 శాతం ఆదాయం తగ్గింది. వడ్డీ మొత్తాలు 15 శాతం మేరకు పెరిగాయి. ఎక్కువ వడ్డీకి అప్పులు తీసుకురావడం, మూలధనవ్యయం అసలే లేకపోవడం, పన్నుల పెంపు వంటి కారణాల వల్లనే ఆంధ్రప్రదేశ్ అప్పుల సూచికలో కూరుకుపోయిందనే ఆరోపణలున్నాయి. నీతిఆయోగ్ నివేదికలో ఈ అంశాలపై వ్యాఖ్యానాలు రాగానే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడి గత పాలన తప్పిదాలను ప్రత్యేకించి ఏకరువు పెట్టారు. నిజానికి ఈ నివేదికలు తాజా ప్రభుత్వాలకు పాలనా మార్గదర్శకత్వం చేస్తాయి. ఇలాంటి సమీక్షలతో పాలనా క్రమంలో 'చేయదగినవి, చేయకూడనివి, చేయాల్సినవి' దృష్టిలో ఉంచుకునేందుకు సూచికలుగా పని చేస్తాయి. 2014-19లో తెలుగుదేశం ప్రభుత్వ పాలన చేయగా, 2019-2024 వరకు రాష్ట్రంలో వైసిపి పాలనలో ఉంది. మళ్లీ తెలుగుదేశం నేతృత్వంలోని ఎన్డీఏ కూటమి పాలనా పగ్గాలు చేపట్టడంతో ముందుగతిని నిర్దేశించే అవసరమొచ్చింది. తాజాగా గతంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విడుదల చేసిన 7 శ్వేత పత్రాల్లో ఉన్న అంశాలనే నీతి ఆయోగ్ ధృవీకరించినట్లయింది. దీని నేపథ్యంలోనే భవిష్యత్ ఆలోచనలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై పడింది. దేశవ్యాప్తంగా 18 పెద్ద రాష్ట్రాల ఆర్థిక పరిస్థితులను సైతం నీతిఆయోగ్ నివేదిక విశ్లేషించింది. 2023-23 నాటికి ఉన్న ఆర్థిక పరిస్థితులను క్రోడీకరించి, కొన్ని ఆర్థిక ప్రమాణాలను ఐదు కీలకాంశాల ఆధారంగా ఈ ఆర్థిక సూచి 2025లో ర్యాంకులు కూడా కేటాయించింది. 5 ప్రధాన సూచికలు 9 మైనర్ సబ్ ఇండికేటర్‌లు ఆధారంగా నీతి ఆయోగ్ సర్వే చేసింది. వీటిలో ఉత్పాదక వ్యయం రెవెన్యూ లోటు, వడ్డీ చెల్లింపులు ప్రస్తుత రుణాలు, రుణ సామర్థ్యం, జిఎస్టీ వృద్ధి తదితర అంశాలను ప్రామాణికంగా ఈ నివేదిక రూపొందించారు. ఆర్థిక ఆరోగ్యసూచీ- 2025లో ఒడిశా 67.8 స్కోలర్‌తో మొదటి స్థానంలో కంటే ప్రప్రథమ స్థానంలో ఉంది. ఆంధ్రప్రదేశ్ 20.9 స్థానంతో అట్టడుగున ఉంది. గతంలో వెనుకబాటు తనంలో బీహార్‌ను ఒక సంకేతంగా భావిస్తారు. తాజా పరిస్థితులను బట్టి ఆంధ్రప్రదేశ్ దాని తర్వాతనే ఉండడం ఆలోచించదగిన విషయం. ఒక దానితోనొకటి పోటీపడుతూ అభివృద్ధి చెందాల్సిన తెలుగు రాష్ట్రాల అభివృద్ధి సూచీలు పెద్దగా ఆశించినట్లు లేవు. నీతి ఆయోగ్ 2022-23 ఆర్థిక ఆరోగ్య డేటా పరిశీలిస్తే ఆర్థిక సంవత్సరంలో పలు పారామీటర్‌ల ప్రకారం 17వ స్థానంలో నిలిచిందంటే బాగా వెనకబడినట్లే. ఆ ఏడాది ఆర్థిక ఆరోగ్యంలో ఒడిశా అద్భుతంగా ఉండగా, తర్వాత స్థానంలో ఛత్తీస్‌గఢ్ ఉంది. ఆంధ్రప్రదేశ్ కంటే పంజాబ్ మినహా మిగిలిన అన్ని రాష్ట్రాల ఆర్థిక, ఆరోగ్య స్థితి బావుందని నివేదికలో నీతి ఆయోగ్ పొందుపరిచింది. నీతి ఆయోగ్ నివేదికను 16వ ఆర్థికసంఘం చైర్మన్ అరవింద్ పనగడియా విడుదలచేసి పలుసూచనలు కూడా చేసారు. వాటి ఆధారంగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణాకు తమ ఆర్థిక ప్రణాళికలను రూపొందించుకోవాల్సి ఉంటుంది. 2014-19లో పోల్చి చూసినప్పుడు ఆంధ్రప్రదేశ్‌కి సంబంధించి మూల ధనవ్యయం 60శాతం నుంచి గత పాలనలో 15 శాతానికి తగ్గిపోయింది. అభివృద్ధికి నిధులు కేటాయించలేనప్పుడు జరిగే అభివృద్ధి శూన్యమే. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేనప్పుడు ప్రజలమీద పన్నులు వేయడంతప్ప గత్యంతరం ఉండదు. నిన్న మొన్నటి ఎన్నికల్లో సూపర్ సిక్స్ పథకాలను ప్రకటించి వాటిని పూర్తిగా అమలులోకి తేకుండానే రాష్ట్ర ఆర్థికపరిస్థితిపై సిఎం చంద్రబాబు నాయుడు పెదవి విరవడంతో విపక్షాలు, 'సూపర్ సిక్స్ అట్టర్‌ప్లాప్' అని ఎద్దేవా చేసే పరిస్థితి తలెత్తింది. ఆర్థిక పరిస్థితి ఎలాఉన్నా ఆంధ్రప్రదేశ్ 2047 నాటికి అభివృద్ధి ప్రణాళికలకు రూపుదిద్దడంతో మరింత అభివృద్ధికి పునాదులు పడుతున్నాయని జనం ఆశపడుతున్నారు. ఆంధ్రప్రదేశ్ విషయంలో గత ప్రభుత్వ హయాంలో చెప్పుకోదగిన తప్పులేమీ జరగలేదంటూ తాజా అప్పుల మోతపై ఆనాటి ప్రభుత్వ అనుయాయులు విమర్శలు గుప్పిస్తూ సమర్థించుకుంటున్నారు. ఇలాంటి బేరీజులు, దిశానిర్దేశం చేసే విషయంలో నీతిఆయోగ్,కాగ్ నివేదికలు మార్గదర్శకమే అవుతాయి. ఆసరాగా చేసుకుని పాలకులు దిశానిర్దేశం చేసుకోగలిగితే ఆంధ్ర ప్రదేశ్ అభివృద్ధిలో మూడు పువ్వులు - ఆరు కాయలుగా వర్ధిల్లుతుంది.

సమస్య చిన్నదైనా, పెద్దదైనా సకాలంలో చర్య తీసుకుంటే ఎందులోనూ అపజయం అనేది ఉండదు.



సిసి.కాల్టన్

వాడని ఇనుము తుప్పు పడుతుంది. కదలని నీరు స్వచ్ఛతను కోల్పోతుంది. బద్ధకం మెదడును నిస్తేజం చేస్తుంది.



దావిన్సి

# ప్రజావాక్కు



## పథకాల దుర్వినియోగం సరికాదు

ఒక పథకం పది సంవత్సరాలు పూర్తి చేసుకోవడం అంటే చాలా గొప్పవిషయం. ఏదేశమైనా ఆర్థికాభివృద్ధి సాధించడానికి పరిపూర్ణ ఆరోగ్యం సమకూర్చుకోవడం ముఖ్యం. అయితే 2014ముందు 39శాతం ఉన్న స్వచ్ఛత 2014 తరవాత ప్రజా భాగస్వామ్యం పౌరుల బాధ్యతాయుత వైఖరి మూలంగానే ఇవ్వాళ 93 శాతం మంది మహిళలు డిగ్నిటీ ఆఫ్ లైఫ్‌ను ఎంజాయ్ చేస్తున్నారు. నేడు భారత దేశంలో ఈ పది సంవత్సరాలలో 11.5 కోట్ల సౌచాలయాలు నిర్మాణం చేసి ఇవ్వాళ ఓడీఫ్ నుండి ఓడీఫ్ ప్లేస్ వరకుప్రయాణంసాగుతోంది. ఈ ప్రయాణంలో సుస్థిరాభివృద్ధిలక్ష్యాలలో మూడో లక్ష్యమైన అందరికి ఆరోగ్యం, ఐదవ లక్ష్యం అయిన జెండర్ సమానత్వంను సాధించే వైపుగా ప్రయాణం చేస్తున్నది. సుస్థిరాభివృద్ధి లక్ష్యాలలో ఆరోవ లక్ష్యంలో శుభ్రత కూడా చేకూరుతుంది అయితే దీనివల్లభారతఆర్థికవ్యవస్థకు 6శాతంవృద్ధి చేకూరుతుంది.

-భారత అవినాష్, జనగామ

## వలంటీర్ల పరిస్థితి ఏమిటి?

రాష్ట్రంలో గత వై.సీ.పీహయాంలో వలంటీర్ వ్యవస్థ మొదలైంది. సంక్షేమ పథకాలవిషయంలో లబ్ధిదారులు ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతో ఈ వ్యవస్థను ప్రారంభించారు. గత ప్రభుత్వం వాలంటీర్లకు నెలకు 5 వేల రూపాయలు మాత్రమేఇచ్చి బండచాకిరీ చేయించుకుంది. డిగ్రీలు, పీజీలు, బీటెక్ చేసిన యువత ప్రభుత్వ సర్వీస్ అవుతుందనే ఆశతో తక్కువ వేతనానికేపనిచేసారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం వలంటీర్లకు న్యాయం చేసేలా ప్రస్తుత ప్రభుత్వం మానవతా దృక్పథంతో తగిన చర్యలు తీసుకోవాలి.

- ఆర్. కృష్ణ , గోపంపల్లి

## ఉపాధ్యాయుల కొరత

తెలంగాణ ఆదర్శ పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత వేధిస్తోంది. విద్యార్థులకు ఒక్కవ్యాయామ ఉపాధ్యాయుడు కూడా లేడు. గంటల తరపున ఉపాధ్యాయులను వలంటీర్లుగా నియమించుకుని అరకొర జీతాలతో నెట్టుకుస్తుంది ప్రభుత్వం. ఉపాధ్యాయుల కొరత వలన విద్యార్థులలో క్రమశిక్షణ లోపిస్తుంది. ప్రభుత్వం మొద్దు నిద్ర వీడి ఇకనైనా ఉపాధ్యాయులను నియమించాలి.

-గూరుడు ప్రశాంత్, గోధుర్, జగిత్యాల జిల్లా

## తీగల కింద చెట్లు నాటొద్దు

పచ్చదనం కోసంరోడ్లకు ఇరువైపులా మొక్కలు నాటడం చేస్తుంటారు. రోడ్ల వెంబడి విద్యుత్తు లైను నడపబడి ఉన్నా అవేవీ పట్టించుకోకుండా మొక్కలునాటేస్తున్నారు. అవి పెరిగి పెద్దయ్యాక విద్యుత్ తీగలకు అడ్డ వస్తుండడంతో వాటి కొమ్మలు కొట్టి వేసి మోడుగా మిగిలిస్తున్నారు. మొక్కలను నాటి వాటికి నీరుపోసి, జంతువులనుండి కాపాడేందుకు ఫెన్సింగ్‌వేసి వాటిని చెట్లుగా మార్చడం చాలా వ్యయ ప్రయాసతో కూడిన పని. ఇంత చేశాక విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని మొక్కలను ఎదగనీయకుండా కొమ్మలునరకడం తరచుగా చూస్తున్నాం. తద్వారా ప్రయాణికులకు నీడ, మంచిగాలి దూరమవుతున్నాయి. విద్యుత్తు తీగలకింద మొక్కలు నాటకుండా చూడాలి. విద్యుత్ తీగలు లేని వైపు మాత్రమే మొక్కలను నాటాలి.

-డి. వెంకటరెడ్డి, నెల్లూరుజిల్లా

## శబ్దకాలుష్యాన్ని నివారించాలి

శబ్ద కాలుష్యం ఆరోగ్యాన్ని, ప్రవర్తనను రెండింటినీ ప్రభావితం చేస్తుంది. అవాంఛిత ధ్వని(మోత)శారీరక ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుంది. శబ్దకాలుష్యానికి అనేక ఆరోగ్యపరిస్థితులకూ సంబంధం ఉంది. వీటిలో హృదయ సంబంధ రుగ్మతలు, రక్తపోటు, అధిక ఒత్తిడి స్థాయిలు, టిన్నిటస్, వినికిడి లోపం, నిద్రలేమి, ఇతర హానికారక, కలతపెట్టే ప్రభావాలు ఉన్నాయి. 55 డెసిబెల్స్ కు పైబడి ఉండే మోతలు మానవ ఆరోగ్యానికి హానికరం.

-సింగు. లక్ష్మీనారాయణ, భూపాలపల్లి

## ఉపాధి కల్పనే పెద్ద సవాల్

యువతకు ఉద్యోగ, ఉపాధిఅవకాశాలు కల్పించడమే దేశం ఎదుర్కొనే అతి పెద్దసవాల్ అనిఇటీవలి రాయిటర్స్ సంస్థ అధ్యయనం తెలియజేస్తోంది. గ్రామీణ ప్రాంతాల్లో వినియోగం పెరగకపోవడం, ఆరు శాతం మంది పెరుగుతున్న ద్రవ్యోల్బణం, నాలుగు శాతంమంది పేదరికాన్ని ప్రధాన సమస్యలుగా సదరు అధ్యయనం పేర్కొంది. 2023 అక్టోబర్‌నుంచి డిసెంబర్ త్రైమాసికంలో 2024 ఏళ్ల మధ్య యువతలో నిరుద్యోగం 44.49 శాతానికి పెరిగిందని,, మార్చి 2021 నాటికి దేశ వ్యాప్తంగా 9.79 లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని కేంద్ర ప్రభుత్వం నివేదిక తెలియజేస్తోంది. ఇందులో ఒక్కరైల్వేలోనే 2.93 లక్షల ఉద్యోగాలు భర్తీ చేయాల్సి ఉంది. ఇవికాక, వివిధ రాష్ట్రాల్లో భర్తీ చేయాల్సిన ప్రభుత్వఉద్యోగాలూ లక్షల సంఖ్యలోనే ఉన్నాయి.

-సి.హెచ్.ప్రతాప్. కోటి వీధి, శ్రీకాకుళం

మన వి ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# అమలుకు నోచుకోని చట్టాలెందుకు?

**చట్టం అయితే చేశారు కానీ దాన్ని అమలు చేసేందుకు అవసరమైన ఏర్పాట్లు, యంత్రాంగాన్ని ఏర్పాటు చేయలేదు. అంతా అయోమయ పరిస్థితి. దేశవ్యాప్తంగా లక్షలాది కుటుంబాలు పొగాకు ఉత్పత్తులపై ఆధారపడి జీవనం సాగిస్తున్నాయి. లక్షలాది మంది రైతులు మరెందరో కూలీలు పొగాకు సాగుపై ఆధారపడి ఉన్నారు. ఈ కుటుంబాలు వీధిపాలు కాకుండా చూడాల్సిన బాధ్యత పాలకులపై ఉంది. ముందుగా వారికి ప్రత్యామ్నాయం చూపించాలి. అవేమీ పట్టించుకోకుండా కాగితాలపై చట్టాలు చేసి చేతులు దులుపుకుంటే ప్రయో జనం ఉండదు. పాలకులకు చిత్తశుద్ధి ఉండే జీవనోపాధి కోల్పోతున్నవారికి ప్రత్యామ్నాయం చూపి పొగాకు ఉత్పత్తు లను, అమ్మకాలను, వినియోగాన్ని భూటాన్ దేశంలో లాగా పూర్తిగా నిషేధించాలి. అప్పుడే దీనికి ఒక పరిష్కారం లభిస్తుంది. అంతేకానీ ఆచరణ సాధ్యంకానీ అమలు చేయలేని చట్టాలు చేస్తే పాలకులు నవ్వులపాలౌతారు.**

**దామెర్ల సాయిబాబ**

మానవజాతిని పట్టిపీడిస్తున్న మద్యపానం, ధూమపానాలను పారద్రోలే విషయంలో ఆరాటమే కానీ, త్రికరణ శుద్ధిగా పోరాటం చేయడంలేదనే చెప్పాలి. ఈ రెండు వ్యసనాలతో మాదకద్రవ్యాలు తోడు కావడంతో దేశంలో కోట్లాది కుటుంబాలు చితికిపోతున్నాయని, లక్షలాది మంది మంచానికే పరిమితమై కృంగికృశించి మరణిస్తున్నారనే విషయం పాలకులకు తెలియంది కాదు. చట్టాలు చేస్తున్నారు. ఉపన్యాసాలు ఇస్తున్నారు. కానీ త్రికరణశుద్ధిగా వీటిని నియంత్రించేందుకు మాత్రం ప్రయత్నం చేయడం లేదు. కొందరిని కొంతకాలం మోసం చేయవచ్చు. అందరిని కొంత కాలం మోసం చేయవచ్చు. అందరిని ఎల్లకాలం మోసం చేద్దామనుకుంటే అది భ్రమే అవుతుంది. అలా ప్రజలను మోసం చేసిన వారు, వేధించిన వారు ఎందరో చక్రవర్తులు, రాజులు, మరెందరో నేతలు చరిత్రహీనులుగా కాలగర్భంలో కలిసిపోయారు. ఎన్నో వ్యయప్రయాసలకు ఓర్చి ప్రజా అవసరాలను గుర్తించి ప్రజలకు ఇచ్చిన మాటను నెరవేర్చి ఆదరాభిమానాలు పొంది వారి హృదయాల్లో చోటు సంపాదించుకున్నవారు చిరస్థాయిగా మిగిలిపోతారు. మాదకద్రవ్యాల విషయంలో అటు కేంద్ర, రాష్ట్ర పాలకులు ఎన్ని చర్యలు తీసుకుంటున్నా, ఎంత మంది అధికారులను నియమిస్తున్నా నిందితులను పట్టుకొని జైళ్లల్లో పెడుతున్నా అది ఏమాత్రం ఆగడం లేదు. అంతకంతకు పెరుగుతున్నది. యేటా దేశ వ్యాప్తంగా వేలాది కోట్ల రూపాయల మత్తుపదార్థాలు పట్టుబడుతూనే ఉన్నాయి. తెలుగు రాష్ట్రాల్లో కూడా ఏమాత్రం తక్కువ లేదు. ఉన్నత విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు, గౌరప్రదమైన ఉద్యోగాలు చేస్తున్న కొందర సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు ఈ మత్తుకు అలవాటు పడడమే కాదు అందులో కొందరు ఆ వ్యాపారంలో భాగస్వాములవుతున్నారు. తాజాగా బెంగుళూరులో ఒక ప్రముఖ సాఫ్ట్‌వేర్ కంపెనీలో ఉద్యోగం చేస్తూ శని, ఆదివారాల్లో అక్కడ నుండి హైదరా బాద్‌కు మత్తు మందులు తెచ్చి అమ్ముకుంటున్న విషయం నిన్న సోమవారం బయటపడింది. ఆయనే కాదు ఎందరో యువకులు ఈ మత్తు వ్యాపారంలో మునిగితేలుతున్నారు. మద్యం విషయంలో పాలకులు పైకి ఏమి చెప్తున్నా ఆదాయం కోసం ప్రోత్సహిస్తున్నారనేది కాదనలేని వాస్తవం. గతంలో దశలవారీగా తగ్గిస్తామని చెప్పుకున్న పెద్దలే అంచెలంచెలుగా పెంచుతున్నారు. ఒకనాడు కేవలం వందకోట్ల ఆదాయంతో ప్రారంభమైన మద్యం వ్యాపారం నేడు రెండు రాష్ట్రాల్లో కలిసి యాభై, అరవైవేల కోట్లకుపైగా చేరుకుంటున్నది. ఈ యేడాది తెలంగాణ ప్రభుత్వం ప్రస్తుతం వస్తున్న ఇరవైఐదు వేల కోట్లకు అదనంగా ఐదువేల కోట్ల రూపాయలకుపైగా ఆదాయాన్ని పెంచుకోనున్నట్లు మొన్నటి బడ్జెట్ అంచనాలు స్పష్టం చేస్తున్నాయి. కొన్ని రాష్ట్రాలకు మద్యం ఆదాయమే మహాప్రసాదంగా పరిణమించింది. ఇక మద్యం సరే. సారాను నిషేధించారు. కానీ ఏ మాత్రం అమలవుతున్నది? మంచినీరు దొరకని గ్రామాలు ఎన్నో ఉండొచ్చు. కానీ సారా దొరకని గ్రామం లేదు. గుడుంబ, నాటుసారా ఒక కుటీర పరిశ్రమగా రూపుదిద్దుకున్నది. ఈ అక్రమ సారాను నియంత్రించేందుకు పాలకులే చీప్ లిక్కర్‌ను ప్రవేశపెట్టారు. ప్రజారోగ్యానికి అత్యంత హానిచేస్తున్నది ఈ చీప్‌లిక్కరే. ముఖ్యంగా పేదల జీవితాలు ఈ చీప్‌లిక్కర్‌తో చితికిపోతున్నాయి. లక్షలాది కుటుంబాలు వీధినపడుతున్నాయి. మద్య నిషేధం గురించి ఒకసారి గతంలోకి వెళ్లితే మద్యానికి బానిసై అనారోగ్యంపాలై కుటుంబాలకు కుటుంబాలే బజారున పడుతుండడంతో ఆనాడే ఆవేదన చెందిన మహాత్ముడు స్వతంత్ర భారతావని నుంచి మద్యాన్ని తరిమి కొట్టాలని పిలుపునిచ్చారు. మహాత్మాగాంధీ కలలకు అనుగుణంగానే

**ఒక్క మాట**

స్వాతంత్ర్యం సిద్ధించిన తర్వాత 1947 అక్టోబరు ఒకటో తేదీ నుంచి అప్పటి మద్రాసు ప్రభుత్వం మద్యాన్ని నిషేధించింది. అందులోభాగంగానే ఆంధ్ర, రాయలసీమ ప్రాంతాల్లో మద్యనిషేధాన్ని విజయంతంగా అమలుచేశారు. మద్యపానం వల్ల జరిగే కష్టనష్టాలను ప్రజలకు వివరించడంలో, మరొక పక్క అక్రమ మద్యాన్ని తయారుచేసే వారిపై ఉక్కు పాదం మోపడంలో ఆనాటి పాలకులు ఎంతో సమర్థవంతంగా వ్యవహరించారు. 1960 ప్రాంతంలో రాజకీయ జోక్యం పెరగడంతో మద్యనిషేధం అమలు చేయడం కష్టతరంగా మారింది. సారా తయారీదారులు కొందరు రాజకీయ నాయకుల అండదండలతో నిషేధానికి తూట్లు పొడవడం ప్రారంభించారు. మద్యనిషేధంవల్ల రాష్ట్ర ప్రభుత్వం కోట్లాది రూపాయల ఆదాయం కోల్పోతుందనే వాదనను లేవనెత్తి దశలవారీగా మద్యం వ్యాపారాన్ని విస్తరించారు. మధ్యలో ఒకటి, రెండు సందర్భాల్లో సంపూర్ణ మద్యనిషేధానికి శ్రీకారం చుట్టినా అది ఎక్కువ రోజులు నిలవలేదు. మద్యపానాన్ని ఆదాయం దృష్ట్యా నియంత్రించ లేకపోతున్నారనేది అందరికి తెలిసిందే. ధూమపానాన్ని నియంత్రించే విషయంలో కూడా పాలకులు విఫలమవుతున్నారేమోననిపిస్తున్నది. ఊపిరితిత్తుల కేన్సర్, గుండె జబ్బులు, మరెన్నో రోగాలకు ధూమపానం కేంద్ర బిందు వని ఎందరో వైద్యనిపుణుల అధ్యయనంలో వెల్లడైంది. ప్రపంచవ్యాప్తంగా 130కోట్ల మందికిపైగా ధూమపానంలో మునిగితేలుతున్నారు. భారత దేశానికి సంబంధించి ఇరవై కోట్ల మందికిపైగా పొగాకు ఉత్పత్తులకు అలవాటు పడ్డారు. ఇందులో బీడీలు తాగేవారే అధికంగా ఉన్నారు. బీడీలు, సిగరెట్లు తాగడం సరదాగా ఆరంభమై ఆతర్వాత అలవాటుగా మారుతున్నది. కేవలం ధూమపానం వల్లనే దేశ వ్యాప్తంగా కోట్లాదిమంది అనేక రోగాలబారిన పడుతుంటే లక్షలాది మంది అసువులు బాస్తున్నారు. సిగరెట్ పొగలో నాలుగువేల ఎనిమిది వందలకు పైగా ప్రమాదకర విష వాయువులు ఉన్నాయని, ఇవి అనేక రోగాలకు కారణాలవుతున్నాయని వైద్యనిపుణులు చెబుతున్నారు. బీడీ పరిశ్రమ ప్రత్యక్షంగానో, పరోక్షంగానో కోట్లాది మందికి బతుకుతెరువు ఇస్తున్నదనేది కాదనలేని వాస్తవం. అడవుల్లో ఉన్న లక్షలాది మంది గిరిజన కుటుంబాలకు బీడీ ఆకుల సేకరణ ప్రధాన ఆదాయ వనరుల్లో ఒకటి. కొన్ని శతాబ్దాలుగా అదొక కుటీర పరిశ్రమగా వర్ధిల్లుతున్నది. ఈ వాస్తవాలను పట్టించుకోకుండా బీడీ వినియోగాన్ని తగ్గించేందుకు ప్రయత్నం చేయడం వివేకం అనిపించుకోదు. కానీ పాలకపెద్దలు ఈవిషయాన్ని దృష్టిలోఉంచుకోకుండా పొగాకు ఉత్పత్తులను నిషేధించేందుకు ప్రయత్నాలకు దాదాపు మూడు దశాబ్దాలక్రితంనుంచే శ్రీకారంచుట్టారు. దీంతో బీడి కార్మికులు, కాంట్రాక్టర్లు, అందరూ ఏకమై ఎదురుతిరగడం, ఒత్తిడిలు తోడుకావడంతో విరమించుకోవాల్సి వచ్చింది. మళ్లీ బహిరంగ ప్రదేశాల్లో ధూమపానాన్ని నిషేధించారు. పొగాకు పండించే రైతులను ప్రత్యామ్నాయ పంటలవైపు మళ్లించేందుకు రాష్ట్రీయ కృషి వికాస్ యోజన కిందచర్యలు చేపడుతున్నట్లు ప్రకటిస్తున్నారు. మరొకపక్క పొగాకు ఎగుమతులు పెరుగుతున్నట్టు కేంద్రం చెప్పుకుంటున్నది. గతయేడాది దాదాపు పన్నెండు వేల కోట్ల రూపాయలకు పైగా పొగాకు ద్వారా ఆదాయం వచ్చినట్లు చెప్పుకుంటున్నారు. కామన్‌వెల్త్ దేశాలన్నింటిలో నూ భారత్‌లోనే పొగాకు ఉత్పత్తి అధికంగా అవుతున్నది. అలాగే కేన్సర్ వ్యాధికి మూలకారణాల్లో పొగాకు ఒకటి. నోటి, ఊపిరితిత్తులు రకరకాల కేన్సర్లు భారత్‌లో ఆందోళనకర స్థాయిలో విస్తరిస్తున్నట్లు అధ్యయనాలే వెల్లడిస్తున్నాయి. యేటా దాదాపు ఇండియాలో పద్నాలుగున్నర లక్షల మందికిపైగా పొగాకుతో ప్రాణాలు కోల్పోతున్నట్టు అధికారలెక్కలే వెల్లడిస్తున్నాయి. ఈయేడాది అది పదిహేడు లక్షల డెబ్బైవేలకు చేరవచ్చునని అంచనాలు వెలువడుతున్నాయి. పొగాకు పదమూడేళ్ల ప్రాయం నుండే ప్రారంభించి ఇరవైయేళ్లు వచ్చేసరికి దానికి బానిసలుగా మారిపోతున్నారు. చట్టం అయితే చేశారు కానీ దాన్ని అమలు చేసేందుకు అవసరమైన ఏర్పాట్లు, యంత్రాంగాన్ని ఏర్పాటు చేయలేదు. అంతా అయోమయం, గందరగోళం. ఇంకొకపక్క దేశవ్యాప్తంగా లక్షలాది కుటుంబాలు పొగాకు ఉత్పత్తులపై ఆధారపడి జీవనం సాగిస్తున్నాయి. లక్షలాది మంది రైతులు మరెందరో కూలీలు పొగాకు సాగుపైఆధారపడిఉన్నారు. ఈ కుటుంబాలు వీధిపాలుకాకుండా చూడాల్సిన బాధ్యత పాలకులపై ఉంది. ముందుగా వారికి ప్రత్యామ్నాయం చూపించాలి. అవేమీ పట్టించుకోకుండా కాగితాలపై చట్టాలు చేసి చేతులు దులుపుకుంటే ప్రయోజనం ఉండదు. ప్రజారోగ్యాన్ని కాటేస్తున్న ఈ ధూమపానానికి కచ్చితంగా ఫుల్‌స్టాప్ పెట్టించాల్సిందే. అందులో మరో అభిప్రాయానికి తావులేదు. అలాగే జీవనోపాధి కోల్పోతున్నవారికి ప్రత్యామ్నాయం చూపి పొగాకు ఉత్పత్తులను, అమ్మకాలను, వినియోగాన్ని భూటాన్ దేశంలో లాగా పూర్తిగా నిషేధించాలి. అప్పుడే దీనికి ఒకపరిష్కారం లభిస్తుంది. అంతేకానీ ఆచరణసాధ్యం కాని అమలుచేయలేని చట్టాలుచేస్తే పాలకులు నవ్వులపాలౌతారు. ఈ మారణహోమం కొనసాగుతూనే ఉంటుంది. ●

# నిరుద్యోగుల పట్ల ఇంత నిర్లక్ష్యమా?


**ఎం. చిరంజీవి**

ఉద్యోగులకు పదవి విరమణ వయసు పెంచడం పట్ల నిరుద్యోగులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఉద్యోగాలు ఇస్తానని చెప్పి గత ప్రభుత్వం మోసం చేసిందని, ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ చెప్పినటువంటి మాటలు నమ్మి కాంగ్రెస్ పార్టీకి పట్టం కడితే, పెద్ద ప్రభుత్వ ఇచ్చినటువంటి ఉద్యోగాలకు నియామక పత్రాలు ఇచ్చి మేమే ఇచ్చామని చెప్పుకుంటున్నటువంటి విషయాన్ని గమనిస్తున్న నిరుద్యోగులు ప్రభుత్వంపై మండిపడుతున్నారు. ప్రభుత్వం ఏర్పడి సంవత్సరమైనా కూడా ఏ డిపార్ట్మెంట్లో ఎన్ని వేకెన్సీలు ఉన్నాయనే అటువంటి విషయాన్ని కూడా ఇప్పటివరకు బహిరంగపరచలేదనేటువంటి విషయాన్ని ప్రస్తుత ప్రభుత్వం తెలపడం లేదని, ఎటువంటి నోటిఫికేషన్లు వేయడం లేదనేటువంటి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే ఉద్యోగం వస్తే తప్ప మా బతుకులు బాగుపడవని గమనించినటువంటి యువత ఉద్యోగం కోసం కొన్ని ఏళ్లనుండి కళ్లు కాయలు కాసేలా ఎదురుచూస్తున్నారు. కానీ వారి ఆశ నెరవేరడం లేదు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం అత్యధిక నోటిఫికేషన్లు జారీచేసి, ఎక్కువ మంది నిరుద్యోగులకు ప్రభుత్వ ఉద్యోగాలు వచ్చేలా చర్యలు తీసుకోవాలని అనుకుంటున్నారు. అయితే ప్రభుత్వం మాత్రం ఉద్యోగుల పదవీ విరమణ వయస్సును 63 సంవత్సరాలకు పెంచడం రాష్ట్ర ప్రభుత్వానికి శ్రేయస్కరం కాదు. దీనివల్ల ప్రభుత్వానికితీరని నష్టం వాటిల్లే ప్రమాదం వుంది. ఉద్యోగ విరమణ వయసును పెంచడమంటే లక్షల మంది నిరుద్యోగుల నోట్లో మట్టి కొట్టినట్టడమే. ప్రభుత్వానికి ఎంత ఆర్థిక ఇబ్బందులున్నప్పటికీ, ఎన్ని డిమాండ్లు వచ్చినప్పటికీ ఈ ప్రతిపాదనను వెంటనే విరమించుకోవాలని నిరుద్యోగ యువత ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తుంది. గత ప్రభుత్వం చేసిన తప్పును ప్రస్తుత ప్రభుత్వం చేస్తుందని అంటున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడంలో నిరుద్యోగులే కీలకపాత్ర పోషించారు. జాబ్ క్యాలెండర్‌కోసం వారు వేయికళ్లతో ఎదురు చూస్తున్నారు. నిరుద్యోగుల ఆశలపై నీళ్లు చల్లకుండా వెంటనే ఉద్యోగ నోటిఫికేషన్ విడుదల చేయాలని కోరుతున్నారు. నోటిఫికేషన్లు విడుదల కాకపోవడంతో ఇప్పటికే ఎంతో మంది నిరుద్యోగులు ఆత్మహత్యలకు చేసుకుంటున్నారని, ఇప్పటికైనా ఉద్యోగ నోటిఫికేషన్లు వెలువరించకపోతే రాష్ట్రంలోని నిరుద్యోగులు ఏకమై మరొక ఉద్యమానికి సిద్ధపడుతున్నారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల పదవీ విరమణ వయస్సును 5వ వేతన సవరణ సంఘం, 58 ఏళ్ల నుంచి 60 ఏళ్లకు పెంచాలని సిఫార్సుచేసింది. కానీ, గరిష్ట వయస్సు 60ఏళ్లకు మించరాదని, వయస్సుకు మించిన సర్వీసు పొడిగింపులపై పూర్తిగా నిషేధం విధించాలని పేర్కొంది. అంతేకాదు 7వ పీఆర్సీ సైతం కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల పదవీ విరమణ వయస్సును పెంచాలని ఎలాంటి సిఫార్సులు చేయలేదు. అయితే, ఏపీ, తెలంగాణ వంటి కొన్ని రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు పదవీ విరమణ వయసు 62 ఏళ్లకు పెంచిన విషయం తెలిసిందే. దీనివల్ల నిరుద్యోగ యువత ఉద్యోగ అవకాశాలు కోల్పోతున్నారనే విమర్శలు ఉన్నాయి. రిటైర్మెంట్ వయసు పెంచడంతో ఉద్యోగాలసంఖ్యతగ్గిపోయి, కొత్త నోటిఫికేషన్ల రావడం ఆలస్యం అవుతుంది. వాస్తవానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు రిటైర్మెంట్ వయసు 58 ఏళ్లుగా ఉండేది. కానీ, కేంద్రంతోపాటు పలు రాష్ట్రాలు 60 ఏళ్లకు, ఏపీ, తెలంగాణలోనూ 62ఏళ్లకు పెంచారు. దీనిపై తీవ్రవిమర్శలు కూడా వస్తున్నాయి. నిరుద్యోగులకు అన్యాయం చేయడమేమిటని మండిపడుతున్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు డిఏలు, టిఏలు, పిఆర్సి వంటివి ఇవ్వనవసరం లేకుండా వయస్సు పెంచడం ద్వారా వీటన్నింటి ద్వారా లబ్దిపొందవచ్చని ప్రభుత్వం యోచిస్తుంది. ●

# ఆర్థిక అవసరాలే ఆసరాగా అవయవమార్పిడి!

**మహమ్మద్ ఆరిఫ్**

హైదరాబాద్ లోని సరూర్ నగర్‌లో గల ఒక ఆస్పత్రిలో ఇటీవల 'కిడ్నీరాకెట్' వెలుగు చూడడం రాష్ట్రంలో కలకలం రేపింది. ఇంకెన్ని ఆస్పత్రుల్లో ఇలాంటి దందా నడుస్తున్నదనే అనుమానం వ్యక్తమవుతున్నది. అనుమతి లేకుండా కిడ్నీ మార్పిడి శస్త్ర చికిత్సలు నిర్వహించిన ఆస్పత్రిపై కఠినంగానే వ్యవహరిస్తామని ప్రభుత్వం ప్రకటించింది. ఆస్పత్రిని సీజ్ చేసింది. కిడ్నీ మార్పిడి చేసుకున్న ఇద్దరు, కిడ్నీ దానం చేసిన ఇద్దరిని గాంధీకి తరలించి వైద్యం చేయిస్తున్నది. ఆర్థిక ఇబ్బందులతోనే తమిళనాడు, కర్ణాటకకు చెందిన ఇద్దరు వితంతువులు కిడ్నీ ఇచ్చేందుకు ఒప్పుకున్నట్లు అధికారులు గుర్తించారు. ఇంకా ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసి ఈ వ్యవహారంపై ప్రభుత్వం విచారణ జరుపుతున్నది. మరోవైపు అవసరమైతే వైద్యుల లైసెన్సులను శాశ్వతంగా తొలగిస్తామని మెడికల్ కౌన్సిల్ ప్రకటనచేసింది. అనేకసార్లు ఇలా అవయవమార్పిడి ఘటనలు బయటపడుతున్నా.. ఈ దందాకు అడ్డుకట్ట పడడం లేదు. అయితే ఈ దందాలో పేదలే సమిధలు అవుతున్నారు. ఆర్థిక ఇబ్బందులతో డబ్బుల ఆశకు కిడ్నీలు ఇచ్చేందుకు రెడీ అవుతున్నారు. అయితే పేదల ఆర్థిక అవసరాలను ఆసరాగా చేసుకొని ముఠాలు ఈ దందాను కొనసాగిస్తున్నాయి. అంతేకాకుండా కిడ్నీ తీసుకున్నాక.. వారిని మోసం చేస్తున్నాయి. డబ్బులు చెల్లించకపోవడంతోనే పోలీసులకు ఫిర్యాదు చేయడంతోనే అనేక అవయవ మార్పిడి ఘటనలు వెలుగుచూశాయి. ఇంకా వెలుగులోకి రానిఘటనలు వేలల్లోనే ఉంటాయి. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక, ఢిల్లీ ఇలా ప్రతి రాష్ట్రంలో ఇలాంటి శస్త్రచికిత్సలు జరుగుతున్నాయి. అనేకసార్లు ముఠాలు పట్టుబడుతున్నాయి. అంతేకాకుండా కిడ్నీ మార్పిళ్ల కోసం పలువురిని విదేశాలకు పంపిన ఘటనలు సైతం వెలుగుచూశాయి. అవయవాలు అవసరమున్న వారు, దానం చేయాలనుకునే వారు ముందుగా జీవన్ దాన్ వెబ్‌సైట్‌లో రిజిస్ట్రేషన్ చేయించుకోవాల్సి ఉంటుంది. అయితే ఇక్కడ అవసరమైనవారు ఎక్కువ, దాతలు తక్కువగా ఉంటున్నారు. అవయవాలకు డిమాండ్ పెరగడంతో డబ్బుల చూపి అక్రమ మార్గంలో వాటిని పొందేందుకు కొందరు ప్రయత్నాలు చేస్తున్నారు. దీంతో కొందరు ముఠాలుగా ఏర్పడి పేదల ఆర్థిక ఇబ్బందులను ఆసరాగా చేసుకొని వారికి డబ్బుల ఆశచూపి అవయవదానానికి ఒప్పిస్తున్నారు. అయితే కిడ్నీ వ్యాధిగ్రస్తుడు కుటుంబ సభ్యులు, లేదా సమీప బంధువుల నుంచి కిడ్నీని పొందొచ్చు. అయితే



ముఠాలు ఎలాంటి బంధుత్వం లేకున్నా వారిని బంధువులుగా చూపించేలా ఫోర్జరీ డాక్యుమెంట్లు తయారు చేసి కిడ్నీ మార్పిడీ సర్జరీలు చేయిస్తున్నాయి. గతంలో కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్స కోసం నకిలీ పత్రాలు సృష్టించేందుకు ప్రయత్నిస్తుండగా విజయవాడలోని భవానీపురం తహశీల్దార్ గుర్తించి ఆ దరఖాస్తును తిరస్కరించి, పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫేక్ డాక్యుమెంట్స్‌తో ఢిల్లీ, పంజాబ్, హర్యానా, మధ్యప్రదేశ్, గుజరాత్ లో కిడ్నీ మార్పిడి సర్జరీలు చేయిస్తున్న ముఠాను గతంలో ఢిల్లీ క్రైంబ్రాంచ్ పోలీసులు అరెస్ట్ చేశారు. అయితే అవయవ మార్పిడిల్లో కిడ్నీ సర్జరీలే ఎక్కువగా ఉండడం గమనార్హం. సోషల్ మీడియా ద్వారానూ కొన్ని ముఠాలు అక్రమ అవయవ వ్యాపారం చేస్తున్నట్లు తెలుస్తున్నది. మానవ అవయవాలను విక్రయించేందుకు ఓ ప్రముఖ ఆస్పత్రి వెబ్‌సైట్‌ను పోలి ఉన్న ఓ నకిలీ వెబ్‌సైట్‌ను కొందరు రూపొందించినట్లు 2023లో అధికారులు గుర్తించారు. ఈ ఘటనలో ఇద్దరు ఆఫ్రికన్ పౌరులతో సహా ఐదుగురిని చెన్నై పోలీసులు బెంగళూరులో అరెస్టు చేశారు. ఊపిరితిత్తులు, కిడ్నీలు వంటి మానవ అవయవాలను మార్పిడి చేయడానికి ఈ ముఠా రూ.5 కోట్ల వరకు ధర చెబుతున్నట్లు పోలీసులు తెలిపారు. అవయవదానం పేరుతో ఫేస్‌బుక్ అడ్డాగా దందా సాగిస్తున్న గ్యాంగ్‌ను గతంలో రాచకొండ పోలీసులు అరెస్ట్‌చేశారు. అవయవ మార్పిడి కోసం దేశవ్యాప్తంగా లక్షలాది మంది ఎదురుచూస్తున్నారు. ఇందులో కిడ్నీ మార్పిడి కోసం ఎదురుచూస్తున్న వారే సుమారు పది లక్షల వరకు ఉంటారని అంచనా. అయితే ఎవరైనా బ్రెయిన్ డెడ్ అయితే వారి బంధువుల అనుమతితో అవయవదానం చేయవచ్చు. రెండు కిడ్నీలు, రెండు కళ్లు, రెండు ఊపిరితిత్తులు, కాలేయం, గుండె ఇలా ఒక మనిషి అవయవదానం చేస్తే ఎనిమిది మందికి ప్రాణం పోయవచ్చు. దేశంలో వివిధ ప్రమాదాల్లో రెండు లక్షల నుంచి మూడు లక్షల మంది వరకు మరణిస్తున్నారు. అయితే అవయవదానంపై సరైన అవగాహన లేకపోవడంతో ప్రమాదాల్లో మరణించినవారు, బ్రెయిన్‌డెడ్ అయిన వారి కుటుంబ సభ్యులు ముందుకు రావడంలేదు. దీంతో వారి శరీరంలోని అవయవాలు ఎందుకూ పనికిరాకుండా పోతున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా కిడ్నీ ఇచ్చిన వారు, అమర్చుకున్న వారు, సర్జరీ చేసిన వైద్యుడు, అవకాశమిచ్చిన ఆస్పత్రి, మధ్యవర్తులు ఇలా ప్రతి ఒక్కరూ నేరం చేసినట్టేనని వైద్య ఆరోగ్యశాఖ అధికారులు చెబుతున్నారు. అయితే విచారణ, నేర నిరూపణలో అధికారులు, పోలీసులు విఫలమవుతున్నారనే విమర్శలు ఉన్నాయి. అందుకే మధ్యవర్తుల ముఠాలు పెరిగిపోతున్నట్లు తెలుస్తున్నది. ప్రభుత్వాలు పట్టుబడిన ఆస్పత్రులను సీజ్ చేసి తమ పని అయిపోయినట్టుగా భావించకుండా మధ్యవర్తులకు కఠిన శిక్షలు పడేలా చర్యలు తీసుకుంటేనే ఈ దందాకు అడ్డుకట్ట పడే అవకాశముంటుంది. అంతేకాకుండా ఆయా సర్జరీలు చేసిన వైద్యుల లైసెన్సులను శాశ్వతంగా రద్దు చేయడమే కాకుండా నిరంతరంగా ప్రైవేటు ఆస్పత్రుల్లో తనిఖీలు చేపడితే ఇలాంటి సర్జరీలు జరగకుండా నిరోధించవచ్చు. ●

## కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన రెవెన్యూ అసోసియేషన్

**ఒంగోలు, ప్రభాతవార్త**



ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు, ఏపిజెఎసి అమరావతి ఛైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు శుక్రవారం మర్యాద పూర్వకంగా జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, జాయింట్ కలెక్టర్ కలిసి ప్రకాశం జిల్లాలో కొత్తగా ఎన్నికైన జిల్లా అసోసియేషన్ కార్యవర్గ సభ్యులను పరిచయం చేశారు. పలు రెవెన్యూ సమస్యల మీద చర్చించడం జరిగింది. అందుకు జిల్లా కలెక్టర్ సానుకూలముగా స్పందించారు సమస్యల పరిష్కారం చేస్తామని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పిన్నిక. మధుసూదనరావు, కార్యదర్శి ఆర్. వాసుదేవ రావు, కోశాధికారి ఊతకోలు శ్రీనివాసరావు, కార్యవర్గ సభ్యులు వైస్ ప్రెసిడెంట్లు ఎన్‌విబి రాజేష్, ఆర్గనైజింగ్ కార్యదర్శి రామశర్మ, ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబరు వెంకటేశ్వరరెడ్డి, వై. ప్రశాంత్ నాయుడు, కలెక్టరేట్ అధ్యక్షులు సాయి శ్రీనివాసరావు, ఒంగోలు డివిజన్ అధ్యక్షులు ఆంజనేయులు, దర్శి డివిజన్ అధ్యక్షులు శ్రవణ్ గారు పాల్గొనటం జరిగినది.

## గతప్రభుత్వం రివర్స్‌పేరుతో ఉద్యోగులను ఇబ్బందులకు గురిచేసింది

**- ఏపిజెఎసి అమరావతి ఛైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు**

**ఒంగోలు, ప్రభాతవార్త**



గత ప్రభుత్వం రివర్స్ పేరుతో ఉద్యోగులను అనేక రకాలుగా ఇబ్బందులకు గురిచేసిందని ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ అధ్యక్షులు బొప్పరాజు వెంకటేశ్వర్లు అన్నారు. ఒంగోలు విచ్చేసిన ఆయన స్థానిక ఏపీఆర్ఎస్ఏ భవనం నందు శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో పాల్గొని మాట్లాడారు, జీతభత్యాలు చెల్లించకుండా గత ప్రభుత్వం రెవెన్యూ ఉద్యోగులను ఇబ్బంది పెట్టిందని మండిపడ్డారు,కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడం కోసం రెవెన్యూ ఉద్యోగులు పని చేశారని అన్నారు. అధికారంలోకి వచ్చిన అనంతరం ప్రభుత్వం ఇప్పటి వరకు ఉద్యోగ సంఘాలతో చర్చలు జరపలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ మాదిరిగానే నేటి ప్రభుత్వం రెవెన్యూ ఉద్యోగులపై అధిక పని భారం మోపుతో పాటు కనీస సౌకర్యాలు కల్పించడం లేదని ఎద్దేవాచేశారు. పెండింగ్‌లో ఉన్న 25వేలా కోట్ల రూపాయల బకాయిలను చెల్లించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. రెవెన్యూ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ఫిబ్రవరి 4,5 తేదీల్లో రాష్ట్ర స్థాయి కార్యవర్గ సమావేశాలు ఏర్పాటు చేయనున్నట్లు ఆయన వెల్లడించారు. సమావేశాల అనంతరం భవిషత్తు కార్యాచరణ ప్రకటిస్తామని వారు తెలియజేశారు. ఈ సమావేశంలో అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు పిన్నిక మధుసూదన్ రావు, ప్రధాన కార్యదర్శి వాసుదేవరావు, కోశాధికారి ఉతకొలు శ్రీనివాసరావు, అసోసియేషన్ ప్రెసిడెంట్ కిరణ్‌తోపాటు అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి ఉత్తమ ఎంపీడీఓ అవార్డు గ్రహీత సురేష్‌బాబుకు ఘన సత్కారం

**సంతనూతలపాడు, జనవరి 31, ప్రభాతవార్త**



జిల్లా స్థాయి ఉత్మత ఎంపీడీఓ అవార్డు గ్రహీత డి.సురేష్‌బాబును శుక్రవారం సంతనూతలపాడు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ బుడంగుంట విజయ, నాగేశ్వరరావు దంపతులు ఘనంగా సత్కరించారు. జిల్లా ఎస్పీ, కలెక్టర్లచే జిల్లా స్థాయిలో ఉత్తమ ఎంపీడీఓగా అవార్డు అందుకున్న సురేష్‌బాబును ఎంపీపీ విజయ ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల పరషత్ ఏవో ఈదర విజయలక్ష్మీ, మండల పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.

## బడ్జెట్‌లో కేటాయింపులు పెంచాలి

**- విద్యా పరిరక్షణ కమిటీ, విద్యా హక్కువేదిక డిమాండ్**

**ఒంగోలు టౌన్, జనవరి 31, ప్రభాతవార్త**




బడ్జెట్‌లో విద్యారంగానికి కేటాయింపులు పెంచాలని,ప్రభుత్వ విద్యాసంస్థలను బలోపేతం చేయాలని డిమాండ్ చేస్తూ ఎపి విద్యా పరిరక్షణ కమిటీ,అఖిల భారత విద్యా హక్కు వేదిక ఆధ్వర్యంలో ఆర్‌టిసి బస్టాండ్ సెంటర్‌లో ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్,పిడిఎస్‌యు రాష్ట్ర అధ్యక్షులు రాజశేఖర్ మాట్లాడుతూ జాతీయ విద్యా విధానం వల్ల కాషాయికరణ తప్ప ఒరిగేదేమీ లేదని,బడ్జెట్‌లో కేటాయింపులు తగ్గించడం ద్వారా ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేస్తున్నారన్నారు. ఐఫియా కౌన్సిలర్ సుబ్బారావు మాట్లాడుతూ ప్రాథమిక విద్యను దెబ్బతీస్తున్న జీఓ నెం.117 రద్దు చేయాలని,విద్యారంగాన్ని విస్మరిస్తే ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామన్నారు.

## పేస్‌లో డిజిటల్ ఇమేజ్ ప్రాసెసింగ్ అండ్ అప్లికేషన్స్ పై అవగాహన సదస్సు

**ఒంగోలు టౌన్, జనవరి 31, ప్రభాతవార్త**



స్థానిక పేస్ ఇంజనీరింగ్ కళాశాలలో డిపార్ట్మెంట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ విభాగం ఆధ్వర్యంలో డిజిటల్ ఇమేజ్ ప్రాసెసింగ్ అండ్ అప్లికేషన్స్ అనే అంశంపై గెస్ట్ లెక్చర్ నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా బిటెక్ తృతీయ సంవత్సరం విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా 15 సంవత్సరాల అనుభవం కలిగిన లక్కిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కాలేజ్ అసోసియేట్ ప్రొఫెసర్ టి అనిల్ రాజు గారు పాల్గొన్నారు. ఆయన ఇమేజ్ ప్రాసెసింగ్ ప్రాధాన్యతను వివరించారు. ఈ సాంకేతికత అనేక రంగాల్లో ఎలా విస్తృతంగా ఉపయోగపడుతోందో, ముఖ్యంగా మెడికల్ ఇమేజింగ్, రిమోట్ సెన్సింగ్, నిఘా, వినోదం మరియు శాస్త్రీయ పరిశోధన వంటి విభిన్న రంగాలలో దాని ప్రాముఖ్యతను ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ డాక్టర్ మద్దిసెట్టి శ్రీధర్ గారు మాట్లాడుతూ ప్రెసెంట్ హెల్త్‌కేర్, ఆటోమోటివ్ మరియు సెక్యూరిటీ వంటి రంగాలలో ఆటోమేటెడ్ ఇమేజ్ విశ్లేషణకు పెరుగుతున్న డిమాండును తెలియజేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సి పల్ డాక్టర్ జీవికే మూర్తి, డీన్ అకాడమిక్స్ సీవీ సుబ్బారావు,ఈసీఈ విభాగాధిపతి డాక్టర్ ఎం అప్పారావు, కార్యక్రమ సమన్వయకర్త కే లావణ్య ఇతర అధ్యాపకబృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆసుపత్రుల్లో జాతీయ రహదారి భద్రతా మాసోత్సవం

**ఒంగోలు, ప్రభాతవార్త**



జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల్లో భాగంగా శుక్రవారం నుంచి గుడ్‌సమ్మారిటన్ కార్యక్రమం గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్, ఒంగోలు సంఘమిత్ర హాస్పిటల్, కిమ్స్ హాస్పిటల్ నందు జరిగింది. ఈ కార్యక్రమం నందు హాస్పిటల్స్ సంబంధించిన డాక్టర్స్, నర్సులు వారి సిబ్బంది హాస్పిటల్‌కు వచ్చిన రోగులు, వివిధ ప్రజలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కే.రామచంద్రారావు, మోటారు వాహన తనిఖీ అధికారి మాట్లాడుతూ రహదారి ప్రమాదంలో క్షతగాత్రులైన వారిని సమీప హాస్పిటల్‌కు తీసుకెళ్లిన వారిని గుడ్ సమ్మారిటన్ పిలవబడతారని వారికి కేసులు కానీ మరలా విచారణకు పిలవడం కానీ ఉండదని వారికి కేంద్ర ప్రభుత్వం వారిచే రూ.5వేల రూపాయలు బహుమానం కూడా అందజేయబడుతుందని కనుక రోడ్డు ప్రమాదంలో క్షతగాత్రులైన వారిని ఎటువంటి భయం లేకుండా హాస్పిటల్లో క్షతగాత్రులను చేర్చవచ్చునని సూచించారు. తదుపరి హాస్పిటల్ నందు రహదారి మాసోత్సవ ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి, రహదారి భద్రత అవగాహన కరపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మోటారు వాహనం తనిఖీ అధికారులు కే.రామచంద్రరావు, ఏ.కిరణ్ ప్రభాకర్, ఎల్.సురేంద్ర ప్రసాద్, సహాయ వాహన తనిఖీ అధికారులు యు.ధర్మేంద్ర, బి.భాను ప్రకాష్, ఏవో శ్రీనివాసులు, రవాణా శాఖలో పని చేయుచున్న హోంగార్డ్స్ పాల్గొన్నారు.

# ప్రకాశం



తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

## జిల్లా వెనుకబాటుతనాన్ని కేంద్రం దృష్టికి తీసుకెళ్ళాలి

**- జిల్లా కలెక్టర్‌కు సిపిఎం నేతల వినతి**

**ఒంగోలు టౌన్, జనవరి 31, ప్రభాతవార్త**



ప్రకాశం జిల్లాను వెనుకబడిన జిల్లాల జాబితాలో చేర్చడమే కాక జిల్లా అభివృద్ధికి రూ.10వేల కోట్లు కేటాయించాలని కేంద్రాన్ని కోరాల్సిందిగా సిపిఎం జిల్లా కార్యదర్శి ఎస్‌కె మాబు ఆధ్వర్యంలో ప్రతినిధి బృందం జిల్లా కలెక్టర్‌కు లేఖ సమర్పించారు. జిల్లా ఏర్పడి ఐదు దశాబ్దాలు దాటినా వెనుకబాటుతనం పోలేదని,గ్రామీణ ప్రజల ఆవేదన కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్ళాలని విజ్ఞప్తి చేశారు.

## నేటి నుండి మోతమోగే

# రిజిస్ట్రేషన్ ఛార్జీలు అమలు




**ఒంగోలు, ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్‌లో భూముల రిజిస్ట్రేషన్ ఛార్జీల మోత మోగనున్నది. పన్నుల భారం ప్రజలపై ఉండదంటూనే చంద్రబాబు ప్రభుత్వం ఓ రేంజిలో ఛార్జీలు పెంచింది. కొత్త మార్కెట్ విలువలు 2025 ఫిబ్రవరి ఒకటి నేటి నుండే అమల్లోకి రానున్నాయి. రిజిస్ట్రేషన్ విలువల హేతుబద్దికరణ పేరిట పెంచిన ధరలపై సామాన్యులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నా తప్పనిసరి పరిస్థితుల్లో ఛార్జీలు పెంచినట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ఛార్జీల పెంపు కొన్ని గంటల్లో అమల్లోకి రానున్న నేపథ్యంలో రిజిస్టర్ కార్యాలయాల వద్ద భాగా రద్దీ ఏర్పడింది. సర్వర్లు నెమ్మదించడంతో జిల్లాలోని అన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో శుక్రవారం స్థిరాస్తుల రిజిస్ట్రేషన్ ప్రక్రియ మందకోడిగా సాగింది. దీంతో దస్తావీజులో రిజిస్ట్రేషన్ కోసం సబ్ రిజిష్టార్ కార్యాలయానికి వచ్చిన స్థిరాస్థి క్రయవిక్రయ దారులకు పడిగాపులు తప్పడం లేదు. గంటలు తరబడి నిరీక్షించాల్సి రావడంతో కొందరు వెనుతిరిగారు. సవరించిన భూ నిర్మాణాల కొత్త మార్కెట్ విలువలు నేటి నుండి అమల్లోకి రానున్న నేపథ్యంలో శుక్రవారం అన్ని సబ్‌రిజిష్టార్ కార్యాలయాల్లో దస్త్రావీజుల రిజిస్ట్రేషన్ కోసం వచ్చే వారి సంఖ్య పెరిగింది. దీంతో సర్వర్లపై ఒత్తిడి పెరిగి నమ్మదించాయని చెప్తున్నారు. కొన్ని చోట్ల పెంపు భాగా ఎక్కువగా ఉంది. భూములతో పాటు నిర్మాణాల విలువ పెంపుపై కూడా నేటి నుంచి అమల్లోకి రానుంది. ఇందుకు సంబంధించిన వివరాలను రిజిస్ట్రేషన్‌ల శాఖ సబ్ రిజిష్టార్ కార్యాలయాలకు పంపింది. ప్రస్తుతం అమల్లో ఉన్న నిర్మాణ విలువలపై సగటున 6శాతం వరకు పెంపు ఉంది. కొత్త మార్కెట్ విలువల అమలుకు ఏర్పాట్లు చేసుకోవాలని ప్రభుత్వ రిజిస్ట్రేషన్లు, స్టాంపుల శాఖను ఆదేశించింది. రిజిస్ట్రేషన్ విలువల పెంపును దృష్టిలో పెట్టుకుని క్రయ విక్రయ దారులతో సబ్ రిజిష్టార్ కార్యాలయాల వద్ద రద్ది నెల కొంది. రాష్ట్ర మంతటా అదే పరిస్థితి నెలకొన్నప్పటికి విశాఖ, కాకినాడ, విజయవాడ, గుంటూరు,



ఒంగోలు, నెల్లూరు, ఇతర నగరాల్లో భాగా రద్దీ కనిపించింది. రోజు సగటున 40 రిజిస్ట్రేషన్‌లు ఉండే కార్యాలయాల్లో గురు, శుక్రవారం రెండు రోజుల్లో 60 నుంచి 80 చొప్పున వస్తున్నాయి. ఈ సంఖ్య శుక్రవారం నాడు నాడు ఇంకా పెరిగింది. దస్తావీజులు పెరిగిపోవడంతో సర్వర్‌పై ఒత్తిడి పెరిగింది. రిజిస్ట్రేషన్ల నిర్వాహణకు అధిక సమయం పడుతుంది. చలానా చెల్లింపులకు నిరీక్షించాల్సి వస్తుంది. దీంతో క్రయ విక్రయ దారులు అవస్థలు పడుతున్నారు. ఇకపై జనం ఎక్కడా ఇల్లు కట్టుకోవాలన్నా వేలల్లోనే ఫీజులు చెల్లించాల్సి ఉంటుంది. మున్సిపాలిటీలు, మేజర్ పంచాయతీలు, కార్పొరేషన్‌లు, పంచాయతీలోని మినహాయింపు లేకుండా ఈ పెంపు సర్వత్రా ఉంది, నివాస భవనాల విభాగంలో అపార్టుమెంట్ ప్లాట్‌లు అయిఉండి గ్రౌండ్ ప్లాట్ ఫస్ట్, ప్లస్ సెకండ్ ఫ్లోర్‌లు నిర్మించాలనుకుంటే చదరపు అడుగు 1490రూపాయలు, 1270 రూపాయలు, 900లు చొప్పున ఖరారు చేశారు. ఇదే విధంగా మూడో అంతస్తు పైన ఆ పైన వాటికి అదనంగా రూ.30లు, రూ.25లు, రూ.20లు గా నిర్ణయించారు. వాణిజ్య భవనాల విభాగంలో గ్రౌండ్ ఫ్లోర్‌కు రూ.1800లు, రూ.1540, రూ.1060 (చదరపు అడుగునకు) చొప్పున నిర్ణయించారు. మొదటి అంతస్తుకు రూ.1700లు, రూ.1480లు, రూ.1010, రెండో అంతస్తు ఆపైన ప్రతి ఫ్లోర్‌కు రూ.1590, రూ.1380, రూ.950లు చొప్పున చెల్లించాలి. సినిమాహాళ్లు, కర్మాగారాలకు చదరపు అడుగుకు రూ.950, రూ.880, రూ.690 చొప్పున ఖరారు చేశారు. పెంటికుల్లు, రేకుల షెడ్డు, ఇతర వాటికి రూ.740, రూ.580, రూ.420, చవిటి ఎమిద్దెలకు రూ.420, రూ.320, రూ.240 చొప్పున చదరపు అడుగునకు ఖరారు చేశారు. వీటిలో పాటు మరికొన్ని నిర్మాణాల విలువలు కూడా పెరిగాయి. భూముల రిజిస్ట్రేషన్ ఛార్జీలు, నిర్మాణాల ఛార్జీలు ఒకే సారి పెరగడంతో ప్రజలు గగ్గోలు పడుతున్నారు. ధరలు తగ్గించాలని, వామపక్ష పార్టీల నాయకులు, వైఎస్సార్ సీపీ నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

## దర్శిలో విభిన్న ప్రతిభావంతుల, వృద్దులకు ఉపకరణాలు గుర్తింపు శిబిరం

**దర్శి, జనవరి 31, ప్రభాతవార్త**



ఏఎల్ఐఎంసీఓ జిల్లా కలెక్టర్, జిల్లా వికలాంగ సంక్షేమ శాఖ, దర్శి నియోజక వర్గ టీడీపీ ఇన్‌ఛార్జీ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ ఆధ్వర్యంలో గుర్తింపు శిబిరం శుక్రవారం ఏర్పాటు చేశారు. అవసరమైన వారికి కొన్ని రోజులు తరువాత చేతి కర్ర, వీల్ చైర్స్, ట్రైసైకిల్స్, కాలిపర్స్ తదితర పరికరాలు అందజేత శిబిరం జరిగింది. ఈ సందర్భంగా గొట్టిపాటి లక్ష్మీ మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతులు తాము ఎంచుకున్న వివిధ రంగాల్లో విజేతలుగా నిలిచారని అన్నారు. నాటి ఐన్ స్టీన్, న్యూటన్, లూయిస్ బ్రెయిలీ, హెలెన్ కిల్లర్, స్టీఫెన్ హాకింగ్ నుంచి నిక్ ఉయిచిచ్, ఇరా




సింగాల్ వరకు ఇలా విభిన్న ప్రతిభావంతులైన వారంతా విజేతలుగా నిలిచారు. ఎవరి జీవితాన్ని తీసుకున్నా స్ఫూర్తి ఎగసిపడుతుంది. వారంతా పట్టుదలకు మారుపేరు కఠోర శ్రమకు ఆదర్శ జీవితాలకు వన్నెలద్దిన వారు. సభ్యసమాజం నుంచి ఎన్ని ఈసడింపులు ఎదురైనా ఆత్మవిశ్వాసమే ఊపిరిగా అనితర సాధ్యమైన మార్గంలో పయనిస్తూ నూతన శకానికి నాంది పలికిన వారు. వికలాంగులే అయినప్పటికి వారు కొత్త ఊపిరిలూదారు. అసలు వైకల్యం అంటేనే పెద్ద సవాలు. దాన్ని ఎదిరించి మొక్కవోని దీక్షతో నేడు ముందుకు సాగుతున్నారు. లక్ష్యం ఎంతటి కష్టమైనదైనప్పటికి దూసుకెళ్లడానికి సై అంటున్నారు. శ్రమిస్తే అసాధ్యమైనదంటూ ఏదీ లేదని నిరూపిస్తూ విభిన్న ప్రతిభావంతులుగా నిలుస్తున్నారు. పరిపాలనాదక్షత కలిగిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ప్రజల మేలుకు రాజకీయాల్లోకొచ్చిన సమర్ధ నాయకుడు పవన్ కళ్యాణ్ డిప్యూటీ సీఎంగా యువసత్తా నిరూపించి మంత్రిగా ప్రజల మన్ననలు అందుకుంటున్న నారా లోకేష్ నాయకత్వంలో ఇలాంటి మంచి కార్యక్రమాలు జరగడం ప్రతి ఒక్కరూ గమణించాలన్నారు. ప్రభుత్వం నెల వారి పింఛన్‌గా ఒక్కో విభిన్న ప్రతిభావంతునికి రూ.6వేలు, అదే పూర్తి అంగవైకల్యం కలిగిన వారికి రూ.15వేలు చొప్పున పంపిణీ చేయడం మెచ్చుకోదగిన విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించాలి. ఈనెల 27నుండి 31వరకు ఆలింకో సంస్థ, దివ్యాంగుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో జిల్లాలో ప్రత్యేక శిబిరాలు నిర్వహించడం, అందులో భాగంగా దర్శిలో ఈ రోజు కార్యక్రమం ఏర్పాటు చేశామని దర్శి నియోజకవర్గం టీడీపీ ఇన్‌చార్జీ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ అన్నారు. ఇలాంటి శిబిరాలను విభిన్న ప్రతిభావంతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు మాట్లాడుతూ దర్శి నియోజక వర్గంలో టీడీపీ ఇన్‌ఛార్జీ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ కోరిన విధంగా త్వరలో గ్రంధాలయాన్ని ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. విభిన్న ప్రతిభావంతుల అభివృద్ధికి తోటి వ్యక్తికి ఎల్లప్పుడూ మీ వెంట ఉండి కృషి చేస్తానని మన కూటమి ప్రభుత్వం మనందరి అభివృద్ధి కోసం పాటుపడుతుందని ఆయన వివరించారు. అనంతరం వివిధ హోదాల్లో ఉన్న నాయకులు, దర్శి నియోజకవర్గంలోని ఐదు మండలాల నుండి విభిన్న ప్రతిభావంతులు, టీజీ, వయో వృద్దులు అధిక సంఖ్యలో హాజరై వారి అర్హతకు తగిన పరికరాలను నమోదు చేపించుకున్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్, మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు, రాష్ట్ర గ్రంధాలయ సంస్థ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు, దర్శి నగర పంచాయతీ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, జిల్లా విభిన్న ప్రతిభావంతుల అధికారి ఏడీ అర్చన, దర్శి ఎంపీడీఓ, దర్శి మున్సిపల్ కమీషనర్ మహేష్, టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆశా కార్యకర్తల అంకితభావానికి ఎమ్మెల్యే ఉగ్ర ప్రశంస

**కనిగిరి, జనవరి 31, ప్రభాతవార్త**



ప్రజారోగ్య సేవలో ఆశా కార్యకర్తలు తల్లి లాంటి బాధ్యతతో పని చేసి మంచి గుర్తింపు పొందాలని ఎమ్మెల్యేడాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక అమరావతి గ్రౌండ్స్‌లో 6 మండలాల పీహెచ్‌సీ వైద్యాధికారులు, ఆశా కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆశా కార్యకర్తలు గ్రామాల్లో ప్రజలకు వైద్య సేవలను చేరువ చేయడంలో కీలక భూమిక పోషిస్తున్నారు. కనిగిరి ప్రభుత్వాసుపత్రిలో అందుతున్న వైద్య సేవలు, ప్రత్యేకంగా కంగారు మదర్ కేర్ విధానం గురించి అవగాహన కల్పించాలని సూచించారు.



**కనిగిరి ఆసుపత్రిని కార్పొరేట్ స్థాయికి:**

కనిగిరి ప్రభుత్వాసుపత్రి గతంలో వైద్యులు లేక, సౌకర్యాల్లేక కుంటుముడిగిన దశ నుంచి దాతల సహకారంతో కార్పొరేట్ తరహా ఆసుపత్రిగా రూపుదిద్దుకుంది. రాష్ట్రంలోనే తొలి కంగారు మదర్ కేర్ విధానం ఇక్కడ అమలు చేయబడింది.వైద్యులు,మత్తు డాక్టర్లను ఆసుపత్రికి రప్పించేందుకు నాలుగు నెలలుపట్టిందని,ప్రస్తుతం కార్పొరేట్‌స్థాయిలో వైద్యం ఉచితంగా అందుబాటులో ఉందనిఎమ్మెల్యే తెలిపారు.

**ఆశా కార్యకర్తల పాత్ర అత్యంత కీలకం:**

ప్రతి తల్లికి గర్భధారణ కాలం ఎంతో విలువైందని, గ్రామాల్లో ఆశా కార్యకర్తలు కనిగిరి ప్రభుత్వాసుపత్రిలో అందుతున్న వైద్యం గురించి అవగాహన కల్పించాలన్నారు. కాన్పు కోసం మహిళలు పుట్టింటికి వచ్చేటప్పుడు కూడా కంగారు మదర్ కేర్ విధానం గురించి తెలియజేసి, కాన్పు ప్రభుత్వాసుపత్రిలో జరిగేలా చూడాలని సూచించారు.

**జన్మదిన కానుకగా నూతన పథకం:**

ఫిబ్రవరి 8న తన జన్మదిన సందర్భంగా జననీ చారిటబుల్ ట్రస్టు సహకారంతో ప్రత్యేక పథకాన్ని ప్రారంభించనున్నట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. కనిగిరి ప్రభుత్వాసుపత్రిలో కాన్పు జరిగేలా కృషి చేసిన ప్రతి ఆశా కార్యకర్తలకు రూ.1000 ప్రోత్సాహకంగా అందిస్తామని ప్రకటించారు.

**ఆశా కార్యకర్తల సమస్యలపై చర్చ:**

సమావేశంలో ఆశా కార్యకర్తలు తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం అమరావతి గ్రౌండ్స్ నుంచి ప్రభుత్వాసుపత్రికి ప్రదర్శనగా తరలివెళ్లి, ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలు, కంగారు మదర్ కేర్ విధానం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సృజన, డాక్టర్ ప్రియర్శనంద, డాక్టర్ స్వప్న, డాక్టర్ మంజుల, డాక్టర్ హైమావతి, డాక్టర్ జీవీ ఫణి, డాక్టర్ ఎంవీ జయకుమార్, డాక్టర్ సందీప్, డాక్టర్ ఫిరోజ్, డాక్టర్ మహేష్, డాక్టర్ తులసీదాసు, 6 మండలాల ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలు అరికట్టడం అందరి బాధ్యత: కలెక్టర్ అన్సారియా

**ఒంగోలు, ప్రభాతవార్త**



బాల్య వివాహాలు చేయకుండా బాలికలకు పదిలమైన భవిష్యత్ కల్పించాల్సిన బాధ్యత సమాజంలోని మన అందరిపైనా ఉందని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా అన్నారు. ఈ దిశగానే జిల్లాలో బంగారు బాల్యం కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు చెప్పారు. బాలల హక్కుల చట్టాలపై శుక్రవారం ప్రకాశం భవనంలోని గ్రీవెన్స్ హాల్‌లో ఎంపీడీఓలు, ఎంఈఓలు, సీడీపీఓలు, అంగన్‌వాడీ సూపర్‌వైజర్‌లకు నిర్వహించిన డివిజన్ స్థాయి అవగాహన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో బాలల సమగ్ర ఎదుగుదలకు, ముఖ్యంగా బాల్య వివాహాలను నివారించి సాధికారిత దిశగా బాలికలు ఎదిగేలా బంగారు బాల్యం కార్యక్రమానికి రూపకల్పన చేశామన్నరు. బాల్య వివాహాలు, పోషకాహారలోపం స్థాయి నుంచి బాలల బంగారు భవిష్యత్తుకు ప్రథమ స్థానంలో ప్రకాశం జిల్లా ఉండేలా మార్పు తీసుకురావాల్సిన ఆవశ్యకతను ఆమె వివరించారు. స్వచ్ఛంద సంస్థ సహకారంతో ఈ దిశగా అధికార యంత్రాంగం తీసుకుంటున్న చర్యలను కలెక్టర్ ప్రస్తావించారు. బాలికల ఆరోగ్యం, సంతోషం, సురక్షిత, సాధికారిత లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు చెప్పారు. ఇందుకోసం సంబంధిత శాఖల అధికారులతో గ్రామ, మండల, డివిజన్, జిల్లా స్థాయిలో బంగారు బాల్యం కార్యక్రమం పై వారికి అవగాహన కల్పించేలా జిల్లాలోని ప్రతి స్కూల్‌లో ఒక టీచర్‌ను నోడల్ ఆఫీసర్‌గా నియమించేలా ఆదేశాలు జారీ చేశామన్నాఉ. బడి మానేసిన వారిని తిరిగి చేర్పించడం, వారికి అవసరమైన నైపుణ్యాభివృద్ధి కల్పించడం కూడా ఈ కార్యక్రమంలో భాగమన్నారు. బాల్య వివాహాలు - అనర్థాలు, సంబంధిత అంశాలపై చర్చించేలా స్కూల్స్ లో పిల్లలతో బాల పంచాయతీలు నిర్వహిస్తామన్నారు. బాల్య వివాహాలు చేసుకోబోమని విద్యార్థులతో, ముఖ్యంగా బాలికలతో ప్రతిజ్ఞ చేయించడం ఈ కార్యక్రమంలో భాగమని కలెక్టర్ వివరించారు. వివిధ కారణాల వలన బాల్య వివాహాలు జరిగే బాలికలను ముందుగానే గుర్తించి వారి అవసరాలను తెలుసుకుని కుటుంబ సభ్యులకు కౌన్సిలింగ్ ఇస్తామని చెప్పారు. ఆయా అంశాలతో కూడిన బంగారు బాల్యం కార్యక్రమాన్ని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కలెక్టర్ వివరించారు. అర్హతను బట్టి ఆయా కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలయ్యేలా ఎంపీడీ ఓలు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. విజన్ 2047లో భాగంగా ప్రకాశం జిల్లా కూడా సమగ్రంగా అభివృద్ధి చెందేలా రాష్ట్ర ప్రభుత్వం దృష్టి పెట్టిందన్నారు. పారిశ్రామికీకరణంలో భాగంగా జిల్లాలో లభించే ఉపాధి అవకాశాలను సమర్ధంగా అందింపుచ్చుకునే స్థాయికి మానవ వనరులను, బాలికలను కూడా సన్నద్ధం చేయాల్సిన అవసరం ఉందన్నారు. అందుకే వారికి అవసరమైన విద్య, ఆరోగ్యం, స్వేచ్ఛ, సాధికారితపై జిల్లా యంత్రాంగం ప్రత్యేకంగా దృష్టి సారించిందన్నారు. బంగారు బాల్యం కార్యక్రమం స్ఫూర్తితో సంబంధిత శాఖలు మరింత సమర్ధంగా విధులు నిర్వహించాలని కలెక్టర్ దిశానిర్ధేశం చేశారు. ప్రతి మహిళా పోలీసు తన పరిధిలో ఉన్న బాలికల వివరాలతో ప్రత్యేక రిజిస్టరు నిర్వహించాలని ఆమె ఆదేశించారు. సమాజంలో బాల్య వివాహాలు జరగకుండా తమ వంతు బాధ్యత నిర్వహిస్తామని ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారితో కలెక్టర్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ పీడీ హేనా సుజన్, డీసీపీఓ దినేష్ కుమార్, ఆర్డీఓ లక్ష్మీ ప్రసన్న, డీఎల్‌డీఓ మహాలక్ష్మీ, డీఆర్‌డీఏ పీవీ రవి కుమార్, జిల్లా విద్యా శిక్షణా సంస్థ ప్రిన్సిపాల్ సామా సుబ్బారావు, ఎస్ఏఆర్‌డీఎస్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి సునీల్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఉత్తమ సేవలతోనే గుర్తింపు లభిస్తుంది

**- ఎంపిడిఓ వెంకటరామిరెడ్డి**



**రాచర్ల, జనవరి 31 ప్రభాతవార్త**
ఉత్తమ సేవలతో గుర్తింపు లభిస్తుందని మండల ఎంపిడిఓ ఎస్ వెంకటరామిరెడ్డి అన్నారు. జనవరి 26 గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఒంగోలు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ తమీమ్ అన్సారియా, ఎస్పి ఏఆర్ దామోదర్ చేతుల మీదుగా రాచర్ల పోలీస్ స్టేషన్ ఎస్సై పాదార్తి కోటేశ్వరరావు, ఏఎస్సై ఎకేసి ఆదిశేషులు ఉత్తమ అవార్డు, ప్రశంసా పత్రాలు అందుకున్నారు. ఈ సందర్భంగా వారిని శనివారం రాచర్ల పోలీస్ స్టేషన్‌లో మండల ఎంపిపి షేక్ ఖాశింబి, ఎంపిడిఓ కార్యాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, వివిధ శాఖల అధికారులు ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన సేవలు అందించి వారి మన్ననలు పొందితే ఎలాంటి అవార్డులైనా సాధించవచ్చని అన్నారు. ప్రస్తుతం ఎస్సై పాదార్తి కోటేశ్వరరావు, ఏఎస్సై ఎకేసి ఆదిశేషయ్యలు ఇరువురు వృత్తిని దైవంగా భావిస్తూ ప్రజా శ్రేయస్సు ధ్యేయంగా పనిచేస్తూ శాంతి భద్రతల పరిరక్షణకు నిత్యం పాటుపడుతూ ఉద్యోగ ధర్మాన్ని నిర్వర్తిస్తున్నారని వారి సేవలను గుర్తించిన ఉన్నతాధికారులు వారిని ఉత్తమ అవార్డులకు ఎంపిక చేసి అవార్డులను అందించారని ఆయన అన్నారు. ఇంకా మెరుగైన సేవలు అందించి మరిన్ని అవార్డులు అందుకోవాలని ఉన్నత పదవులు అలంకరించాలని ఈ సందర్భంగా ఆయన అన్నారు. తమను సన్మానించిన ప్రతి ఒక్కరికి అవార్డు గ్రహీతలు పేరు పేరునా అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల విస్తరణాధికారి వి అనీల్ కుమార్, గృహనిర్మాణ శాఖ ఏఈ ఎం విజయకుమారి, ఎంపిడిఓ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ ఓబికె శ్రీనివాస్ కుమార్, జూనియర్ అసిస్టెంట్ రాజ్ కుమార్, టైపిస్ట్ మాధవిలత, ఎంపిఒ రాజేష్, పంచాయితీ కార్యదర్శులు కె శివరామకృష్ణ, బి బాలస్వామి, జి ప్రతాపరెడ్డి, ఎం శిరీషా దేవీ, వైఎస్ఆర్ రంగనాయకులు, ఏవి సురేష్, టి గణేష్, కె నారాయణ స్వామి, టి గురునాథ్ రెడ్డి, జి సరస్వతి దేవి తదితరులు పాల్గొన్నారు.

## దాతల సహాయాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోండి

**- ఎంపిడిఓ ఎస్ వెంకటరామిరెడ్డి**



**రాచర్ల, జనవరి 31, ప్రభాతవార్త**
దాతలు అందించే సహాయాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని మండల ఎంపిడిఓ ఎస్ వెంకటరామిరెడ్డి అన్నారు. రాచర్ల మండలానికి చెందిన చిన్ని రూరల్ డెవలప్‌మెంట్ స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధి మాగులూరి శ్రీకాంత్ తమ సంస్థ తరఫున స్టడీ మెటీరియల్ సమకూర్చగా మండలంలోని అనుములపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న 10వ తరగతి విద్యార్థులకు శనివారం ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం విద్యాభివృద్ధికి విద్యార్థుల సంక్షేమానికి కోట్ల రూపాయలు నిధులు ఖర్చు చేస్తుందని అదేవిధంగా దాతలు కూడా వ్యక్తిగతంగా సంస్థల తరఫున సహాయ సహకారాలు అందజేస్తున్నారని వాటిని సద్వినియోగం చేసుకొని బాగా చదువుకొని మంచి ఫలితాలను సాధించాలని ఉత్తమ పౌరులుగా ఎదగాలని ఆయన అన్నారు. పదవ తరగతి పరీక్షలు త్వరలో ప్రారంభం కానున్నాయని విద్యార్థులంతా పరీక్షలకు సిద్ధంగా ఉండాలన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం బాలరాజు మాట్లాడుతూ విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందించడం అభినందనీయమని దాత శ్రీకాంత్‌ను తమపాఠశాల తరఫున అభినందిస్తున్నామని అన్నారు. పేద విద్యార్థుల అభివృద్ధి కొరకు తాము సంపూర్ణ సహకారం అందిస్తామని సేవాసంస్థ ప్రతినిధి శ్రీకాంత్ అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# మండలంలో ఇరువురు ఉద్యోగులు బదిలీ

**రాచర్ల, జనవరి 31 ప్రభాతవార్త**
మండలంలో ఇరువురు ఉద్యోగులు బదిలీ అయినట్లు విశ్వసనీయంగా తెలిసింది. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఏపిఓ పి మోషే పుల్లల చెరువు మండలానికి, రాచర్ల వెలుగు కార్యాలయ సిసి శిరీష గిద్దలూరు మండలానికి బదిలీ అయినట్లు సమాచారమందింది. ఈ మేరకు ఉన్నతాధికారుల నుండి ఉత్తర్వులు కూడా జారీ అయినట్లు తెలుస్తుంది. ప్రస్తుతం బదిలీ అయిన వారి స్థానాల్లో రాచర్ల మండలానికి ఉపాధి హామీ ఏపిఓగా బేస్తవారిపేట మండల ఏపిఓ శ్రీనివాసరెడ్డి ఇన్చార్జిగా బాధ్యతలు చేపట్టనున్నారని రాచర్ల వెలుగు కార్యాలయం నూతన సిసిగా ఇంకా ఎవరినీ నియమించలేదని తెలిసింది. ఇదిలా ఉంటే రాచర్ల వెలుగు కార్యాలయంలో అంతులేని అవినీతి, అక్రమాలు జరిగినట్లు ఇటీవల కాలంలో సోషల్ మీడియాలో వార్త పత్రికల్లో పుంకాను పుంకాలుగా వార్తలు ప్రచురితమయ్యాయి. వీటిపై కొందరు సోషల్ మీడియా సభ్యులు, అధికార పార్టీ ప్రతినిధులు ఈ అవినీతి అక్రమాలపై సమాచారం కావాలని వెలుగు కార్యాలయంలో దరఖాస్తు చేయడం కూడా జరిగింది. స్పందించిన వెలుగు కార్యాలయ ఏపిఎం మరియు సంబంధిత అధికారులు ఆరోపిత కార్యకర్తలు అడిగిన సమాచారం సిద్ధం చేసి ఇవ్వాలని వెలుగు సిసిలకు సూచించడంతోపాటు అవినీతి అక్రమాలపై సోషల్ మీడియా మరియు దినపత్రికల్లో వచ్చిన ఆరోపణలపై విచారణ కూడా చేపట్టారు. ప్రస్తుతం విచారణ కొనసాగుతూనే ఉంది. ఇంతలో పరిస్థితుల్లో ఏం మార్పులు వచ్చాయో తెలియదు కానీ ఆగమేఘాలమీద బదిలీలు జరిగిపోయాయి. ఈ బదిలీల ప్రక్రియలో అటు రాజకీయం ఇటు పెద్ద ఎత్తున చేతులు మారాయని జరిగినట్లు మండల ప్రజలు బహిరంగంగానే నానా రకాలుగా గుసగుసలాడుకుంటున్నారు. దీన్నిబట్టి చూస్తే ఈ బదిలీ వెనుక చాలా పెద్ద తతంగమే జరిగినట్లు అర్థమవుతుంది. ఉన్నతాధికారులు ఎందుకు ఇంత హడావుడిగా ఈ కార్యక్రమం చేపట్టారో కూడా అర్థం కావడం లేదు. అవినీతి, అక్రమాలపై విచారణ పూర్తి కావచ్చి త్వరలో చర్యలు తీసుకోవడం కూడా జరుగుతున్న సమయంలో ఈ బదిలీ జరగడం పలు అనుమానాలు కలిగిస్తుంది. ఈ మాట దానికి ఇంకా ప్రశ్నించడాలు, చర్యలు తీసుకోమనడాలు చేయటంలంటూ ఉపయోగంలేని మాటలు మాట్లాడి సమయం వృధా చేసుకోవడమే తప్పా మరో ప్రయోజనం లేదని మనం తెలుసుకోవాలి. ఇక్కడ మనం వేలెత్తి చూపిస్తే అక్కడ పెద్దలు ఆ వేలిని విరిచేయా ఆమి లేదులే అని అధికారులు మోపడపేవి వారిని వెనుకేసుకొస్తున్నారు. అంతమాత్రానికి ప్రశ్నించడం, పోరాడడం, గొడవలు చేయడం, గొడవలు పెట్టుకోవడం అనవసరంగా వారికి చెడ్డ కావడం అవసరమా అని మనం ప్రశ్నించుకోవాలి ? రాజకీయ పలుకుబడి ఆర్థిక, అంగబలం ఉంటే ఏదైనా సాధ్యమే అని దీన్ని బట్టి అర్థమవుతుంది.


## ఘనంగా వాసవీ కన్యకా పరమేశ్వరీ ఆలయంలో ఆత్మార్పణ దినోత్సవం

**- పూర్ణకుంభంతో ఎమ్మెల్యే ముత్తుములకు ఘన స్వాగతం**



**కంభం రూరల్, జనవరి 31 ప్రభాతవార్త**
కంభం పట్టణంలోని శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరీ దేవస్థానంలో రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్న అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి పాల్గొని అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. ముందుగా ఎమ్మెల్యే అశోక్ రెడ్డికి ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరీ దేవీ అమ్మవారి తీర్థ ప్రసాదాలను ఆయనకు అందజేశారు. అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా ఆర్యవైశ్య మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరీ దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో కంభం మండలంలోని ఆర్యవైశ్య సోదరులు, తెలుగుదేశంపార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు గిద్దలూరు నియోజకవర్గంలో మంత్రి స్వామి పర్యటన



**గిద్దలూరు రూరల్, జనవరి 31 ప్రభాతవార్త**
రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డితో కలిసి నేడు శనివారం గిద్దలూరు నియోజకవర్గంలో పర్యటించనున్నట్లు ఎమ్మెల్యే కార్యాలయ వర్గాలు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపాయి. ముందుగా వారు ఉదయం 8గంటలకు బేస్తవారిపేట మండలం ఒటినేనిపల్లి గ్రామంలో నిర్వహించే ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. అనంతరం ఉదయం 10.30గంటలకు రాచర్ల మండలంలోని ఎడవల్లిలో లెదర్ పార్క్ భవన భూమిపూజ కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమాలకు తెలుగుదేశం, జనసేన, బిజేపి నాయకులు, కార్యకర్తలు పాల్గొని పర్యటనను విజయవంతం చేయాలని వారు కోరారు.

## జర్నలిస్టు కిషోర్ మరణం పత్రికా రంగానికి తీరని లోటు



**వెలిగండ్ల, జనవరి 31, ప్రభాతవార్త**
అకాల మరణం చెందిన జర్నలిస్టు కిషోర్ మృతదేహాన్ని శుక్రవారం వెలిగండ్ల వారి గృహం నందు నియోజకవర్గ వైఎస్సీపీ ఇంచార్జ్ దద్దాల నారాయణ యాదవ్, వైఎస్సీపీ నాయకులు, నియోజకవర్గంలోని పలువురు ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం కనిగిరి యూనిట్ అధ్యక్షులు, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరక్టర్ మందు రమేష్‌బాబు సందర్శించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొన్ని ఏండ్ల పాటు పాత్రికేయ వృత్తికి నిబద్ధతతో సేవలందించిన కిశోర్ మరణం పత్రిక రంగానికి తీరని లోటని పేర్కొన్నారు. బాలల హక్కుల పత్రికలలో వార్తలు ప్రచురించి బాలల సంక్షేమానికి తోడ్పడ్డారని అన్నారు. మంచి మిత్రుడును కోల్పోయామని అన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు వారు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

# గౌతవరంలో పోలేరమ్మ తల్లి వార్షికోత్సవ మహోత్సవాలు



**రాచర్ల, జనవరి 31 ప్రభాతవార్త**
మండలంలోని గౌతవరం గ్రామంలో ఈనెల (ఫిబ్రవరి) 3,4వ తేదీల్లో శ్రీ పోలేరమ్మ తల్లి 3వ వార్షికోత్సవ మహోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని కార్యనిర్వాహకులు, గ్రామ పెద్దలు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 3వ తేదీ సోమవారం ఉదయం 8.30గంటలకు పూజా కార్యక్రమాలు, మధ్యాహ్నం అమ్మవారికి అలంకరణ, అభిషేకాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా 3వ తేదీ ఉదయం 7గంటల నుండి రాష్ట్రస్థాయి ఎడ్లబండలాగుడు పోటీలు (ఆరుపండ్లవిభాగం) నిర్వహించి గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతి రూ.40వేలు, రెండవ బహుమతి రూ.30వేలు, మూడవ బహుమతి రూ.20వేలు, నాల్గవ బహుమతి రూ.10వేలు, ఐదవ బహుమతి రూ.5వేలు అందించడం జరుగుతుందని తెలిపారు. దాతలు సూర్నేని వంశీయుల సహకారంతో అందించడం జరుగుతుందన్నారు. పోటీల్లో పాల్గొనదలచిన వారు రూ.500లు ప్రవేశరుసుము చెల్లించి పోటీల్లో పాల్గొనాలని వివరములకు 9845118409, 9916804870 నెంబర్లను సంప్రదించాలన్నారు. 3వ తేదీ ఉదయం మార్తోట కుటుంబీకుల సహకారంతో అల్పాహారం, మధ్యాహ్నం మరియు రాత్రి తెలగాని రంగస్వామి (రిటైర్డ్ ఆర్మీ) సహకారంతో అన్నదాన కార్యక్రమం ఉంటుందని తెలిపారు. అదేవిధంగా 3వ తేదీ మధ్యాహ్నం 3గంటలకు మండ్ల శ్రీను బృందంతో కోలాట ప్రదర్శన కార్యక్రమం, రాత్రి 9గంటలకు తెనాలి వారిచే బ్రహ్మంగారి నాటక ప్రదర్శన ఫీల్డ్ అసిస్టెంట్ వీరేంద్ర సహకారంతో జరుగుతుందన్నారు. 4వ తేదీ ఉదయం 7గంటల నుండి అమ్మవారికి బోనాల సమర్పణ భజన పంతులు వెంకట సుబ్బయ్య బృందం వారిచే జరిపిస్తారని రాత్రి 9గంటలకు పాటకచేరి నంద్యాలకు చెందిన సానె ప్రభాకర్ బృందం చేపడతారన్నారు. కాబట్టి గ్రామ ప్రజలు పరిసర గ్రామాల ప్రజలు, మండల ప్రజలు, ఈ కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి కృపకుపాత్రులుకావాలని కార్యక్రమాల విజయవంతానికి ప్రతిఒక్కరూసహకరించాలని కార్యనిర్వాహకులు సూర్నేనిరామకోటయ్య,చట్టి పుల్లయ్య,మార్తోట మురళీమోహన్, తెలగాని నాగయ్యలు కోరారు.

## పోలేరమ్మ తిరునాళ్ళకు ఎమ్మెల్యే అశోక్ రెడ్డిని ఆహ్వానించిన గ్రామ పెద్దలు



**రాచర్ల, జనవరి 31 ప్రభాతవార్త**
ఈనెల 3వ తేదీన గౌతవరం గ్రామంలో జరిగే శ్రీ పోలేరమ్మ తల్లి 3వ వార్షికోత్సవ మహోత్సవ తిరుణాళ్లకు గిద్దలూరు శాసన సభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డిని గౌతవరం గ్రామ పెద్దలు శుక్రవారం ప్రత్యేకంగా ఆహానించారు. గిద్దలూరులోని ఎమ్మెల్యే స్వగృహానికి చేరుకొని పోలేరమ్మ తల్లి వార్షికోత్సవ మరియు బండలాగుడు పందాలు నిర్వహించడం జరుగుతుందని వాటిలో మీరు ముఖ్య అతిధిగా పాల్గొని పూజలు, అభిషేకాలతోపాటు బండలాగుడు పోటీలు ప్రారంభించాలని ఆయనను కోరారు. తప్పకుండా కార్యక్రమానికి వస్తానని ఎమ్మెల్యే అశోక్ రెడ్డి వారికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు కటికె యోగానంద్, గ్రామ పెద్దలు పాపిశెట్టి శ్రీనివాసులు, సూర్నేని చిన్నరామకోటయ్య, జక్కా సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# గుండ్లకమ్మ జలాశయంలో చేప పిల్లలు విడుదల

**మద్దిపాడు, జనవరి 31, ప్రభాతవార్త**
మండల పరిధిలోని గుండ్లకమ్మ జలాశయం నందు మత్స్యశాఖ ఆధ్వర్యంలో చేప పిల్లలు విడుదల కార్యక్రమం ఆదివారం నాడు నిర్వహించనున్నట్లు జిల్లా మత్స్యశాఖ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, సంతనూతలపాడు శాసనసభ్యులు బీఎన్ విజయ్‌కుమార్ హాజరవుతారని ప్రకటనలో తెలిపారు.

# నేడు మండల సర్వసభ్య సమావేశం

**మద్దిపాడు, జనవరి 31, ప్రభాతవార్త**
స్థానిక మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం శనివారం ఉదయం 10.30గంటలకు మండల పరిషత్ సమావేశ మందిరం నందు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ వి.జ్యోతి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమెమండల స్థాయిఅధికారులు, సర్పంచ్‌లు,ఎంపీటీసీలు హాజరు కావాలని తెలియజేశారు.

# పొగాకు కంపెనీల ప్రతినిధులకు అవగాహన



**జరుగుమల్లి, జనవరి 31, ప్రభాతవార్త**
మండల పరిధిలోని జరుగుమల్లి చింతలపాలెం దావగూడూరు, చెరుకురుపాడు, కమ్మవారిపాలెం పలు గ్రామాల్లో ఒంగోలు టంగుటూరు పొగాకు బోర్డు వేలం కేంద్రం వారి ఆధ్వర్యంలో పొగాకు కంపెనీల ప్రతినిధులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముందుగా గ్రామాల్లో పర్యటించి పొగాకు రైతులతో మాట్లాడి వారి యొక్క సమస్యలను తెలుసుకుని తగు సలహాలు, సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ముందుగా బోర్డు అధికారులు, కంపెనీ ప్రతినిధులు పొగాకు తోటలను, పొగాకు క్యూరింగ్‌లను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులందరూ రెండు వరుసల్లో అంతర సేద్యం చేసుకోవాలన్నారు. అలాగే పొగాకు లద్దె పురుగు ఉధృతి ఎక్కువగా ఉన్నట్లయితే ఇమామ్ బెంజోయేట్ ఐదు గ్రాములు మందును 10 లీటర్ల కలిపి పిచికారి చేయాలన్నారు. గ్రేడింగ్ చేయు విధానం పొగాకుల ఇతర అన్యపదార్థాలు తెలవకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. రైతులందరూ తమ బోర్డు పాస్ పుస్తకం ఖచ్చితంగా తీసుకుని వచ్చి బేళ్ల పట్టలను తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టంగుటూరు వేలం నిర్వహణ అధికారి అట్లూరి శ్రీనివాసరావు, సీనియర్ గ్రేడింగ్ ఆఫీసర్ జై తులసి, క్షేత్రాధికారి జి.ఉపేంద్ర, జి.వెంకటరావు, ఐటీసీ ప్రతినిధి, పీఎస్ఎస్ అసిస్టెంట్ మేనేజర్ ఐ.వికాస్, పొగాకు బోర్డు క్షేత్ర సిబ్బంది, వావిలేటిపాడు, జరుగుమల్లి, చింతలపాలెం, దావగూడూరు, చిరుకూరపాడు పొగాకు రైతులు పాల్గొన్నారు.

## పదో తరగతి విద్యార్థులకు మోడల్ టెస్టు పేపర్స్ పంపిణీ



**సంతనూతలపాడు, జనవరి 31, ప్రభాతవార్త**
సంతనూతలపాడు మండలం రుద్రవరం, మద్దులూరు, ఎనికపాడు హైస్కూల్‌కు చెందిన 58 మంది విద్యార్థులకు మోడల్ టెస్టు పేపర్స్‌ను అట్లూరి కోటిలింగమ్మ, నాగయ్య చారిటబుల్ ట్రస్టు ఎండ్లూరు వారి ఆధ్వర్యంలో ట్రస్టు ప్రతినిధి అట్లూరి రామారావు పంపిణీ చేశారు. మొదట మద్దులూరు హైస్కూల్‌లో సరస్వతి దేవి విగ్రహానికి పూలమాలలు వేసి తదుపరి 23 మంది పదో తరగతి విద్యార్థులకు యూటీఎఫ్ సంకల్పం చేసిన మోడల్ టెస్టు పేపర్స్‌ను పంపిణీ చేశారు. ఎనికపాడు హైస్కూల్లో 12 మంది పదో తరగతి విద్యార్థులకు, రుద్రవరం హైస్కూల్లో 23మంది పదో తరగతి విద్యార్థులకు ఈ మోడల్ టెస్టు పేపర్స్‌ను ట్రస్టు ప్రతినిధి రామారావు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎంలు శ్రీనివాసరావు, భాష, రామకోటిరెడ్డి, ఎంఈఎఫ్ స్టేట్ కమిటీ స్టీరింగ్ సభ్యులు టీ ఆల్ఫ్రెడ్, అరుంధతి సేవా సమితి సంతనూతలపాడు కన్వీనర్ గుంటూరి కోటేశ్వరరావు, సంఘ నాయకులు అట్లూరి ఆదిశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## యంపిడివో కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ గుండెపోటుతో మృతి



**యర్రగొండపాలెం,జనవరి31,ప్రభాతవార్త**
యర్రగొండపాలెం మండలపరిషత్ కార్యాలయంలో విదులు నిర్వహిస్తున్న సీనియర్ అసిస్టెంట్ ఊట్ల వెంకట నారాయణ గురువారం రాత్రి గుండెపోటుతో మృతి చెందినాడు.అతని భౌతికకాయాన్ని నరసరావుపేటలోని ఆయన నివాసనికి తీసుకోని వెల్లినారు.సమాచారం తెలుసుకున్న యర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ ఇన్ చార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు,యంపిడివో శ్రీనివాసులు,యంపిడివో కార్యాలయం సిబ్బంది తెలుగుదేశంపార్టీ నాయకులు నరసరావుపేట లోని ఆయన నివాసంలో ఉన్న భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.కుటుంబ సభ్యులనుఓదార్చారు.

# 1660 గొర్రెలు, మేకలు, పశువులకు చికిత్సలు



**సంతనూతలపాడు, జనవరి 31, ప్రభాతవార్త**
సంతనూతలపాడు మండలం గుడిపాడు గ్రామంలో శుక్రవారం జరిగిన మెగా పశు వైద్య శిబిరంలో 1660 గొర్రెలు, మేకలు, గేదెలు, దూడలు, పశువులకు, పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో వైద్యులు పి.చిరంజీవి, పశు వైద్య సిబ్బంది చికిత్సలు చేశారు. ఆయా పోషకులకు ఈ సందర్భంగా మందులను, మినరల్ మిక్చర్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. పాల ఉత్పత్తి పెంపుదలకు పాడి పోషకులకు తగు సూచనలు ఇచ్చి మందులను పంపిణీ చేశారు. గొర్రెలు, మేకలు, దూడలు, గేదెలకు పేడ పరీక్షలు, రక్త పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు పసుపులేటి మోహన్, కాజా పరుశురామిరెడ్డి, పశు వైద్య సిబ్బంది వంశీకృష్ణ, తిరుపాలు, శైలజ, రెహానా, శరణ్‌కుమార్, మల్లేశ్వరి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రేపు వెలిగండ్లలో నియోజకవర్గస్థాయి టాలెంట్ టెస్టు




**వెలిగండ్ల, జనవరి 31, ప్రభాతవార్త**
ప్రముఖ పారిశ్రామిక వేత్త, నియోజకవర్గ స్థాయి నాయకులు, శ్యామల వెంకటరెడ్డి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు శ్యామల కాశిరెడ్డి ఆధ్వర్యంలో ఫిబ్రవరి 2వ తేదీ స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నియోజకవర్గ స్థాయి టాలెంట్ టెస్టు నిర్వహిస్తున్నట్లు శ్యామల కాశిరెడ్డి ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల్లో 2014-15 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులు టాలెంట్ టెస్టులో పాల్గొనవచ్చని వారు తెలిపారు. టాలెంట్ టెస్టులో మొదటి ర్యాంకు సాధించిన విద్యార్థికి రూ.20వేలు నగదు, రెండో ర్యాంకు సాధించిన విద్యార్థికి రూ.15వేలు, మూడో ర్యాంకు సాధించిన విద్యార్థికి రూ.10వేలు, నాల్గో ర్యాంకు సాధించిన విద్యార్థికి రూ.7వేలు నగదును, ఐదో ర్యాంకు సాధించిన విద్యార్థికి రూ.5వేలు నగదును అందజేస్తున్నట్లు వారు తెలిపారు.

# నేడు మండలంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ

**సంతనూతలపాడు, జనవరి 31, ప్రభాతవార్త**
నేడు మండలంలో ఫిబ్రవరి 1వ తేదీ శనివారం ఉదయం నుండి ఎన్టీఆర్ భరోసా పెన్షన్‌ను పంపిణీ చేయనున్నట్లు ఎంపీడీఓ డి.సురేష్‌బాబు తెలిపారు. సంతనూతలపాడు మండలంలో వివిధ వర్గాలకు సంబంధించి 6729 మంది లబ్దిదారులకు రెండు కోట్ల 87లక్షల 22,500 రూపాయలను ఈ మేరకు సచివాలయం సిబ్బంది లబ్దిదారులు గృహాల వద్ద శనివారం ఉదయం 6గంటల నుండి ఈ పెన్షన్లు పంపిణీ చేయనున్నట్లు ఎంపీడీఓ సురేష్‌బాబు వెల్లడించారు. ఇందు నిమిత్తం శుక్రవారం బ్యాంకుల నుండి ముందస్తుగా ఈ పెన్షన్లకు సంబంధించి నగదును డ్రా చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఆయా లబ్దిదారులు వారి ఇంటి వద్ద ఉండి ఈ పెన్షన్లను తీసుకోవాల్సిందిగా ఎంపీడీఓ సురేష్‌బాబు కోరారు.

# 4 న మండలపరిషత్ సర్వసభ్య సమావేశం



**సంతనూతలపాడు ,జనవరి 31, ప్రభాతవార్త**
సంతనూతలపాడు మండల పరిషత్ కార్యాలయంలో ఫిబ్రవరి 4వ తేదీన మంగళవారం ఉదయం 10.30 గంటలకు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం జరగనున్నట్లు ఎంపీడీఓ డి.సురేష్‌బాబు తెలిపారు. ఈ సమావేశానికి సంతనూతలపాడు ఎంపీపీ బుడంగుంట విజయ అధ్యక్షత వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ మావేశంలో పలు రంగాల అభ్యున్నతిపై సమీక్షించనున్నట్లు ఎంపీడీఓ సురేష్ బాబు వెల్లడించారు. ఈ సమావేశానికి ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు, అధికారులు, కార్యదర్శులు తప్పగా హాజరు కావాల్సిందిగా కోరారు. మండల పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని పురస్కరించుకుని అధికారులు, కార్యదర్శులు సిబ్బందికి ఎటువంటి సెలవులు మంజూరు చేయడం కుదరదని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశానికి అధికారులందరూ తప్పక హాజరు కావాల్సిందిగా ఎంపీడీఓ సురేష్‌బాబు వెల్లడించారు. మండల పరిషత్ సర్వసభ్య సమావేశానికి హాజరు గాని అధికారులపైవారి శాఖ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయనున్నట్లు ఎంపీడీఓ సురేష్‌బాబు పేర్కొన్నారు. కావున తప్పక ఈ సమావేశానికి అందరూ హాజరు కావాల్సిందిగా ఎంపీడీఓ సురేష్‌బాబు కోరారు.

## ఉత్తమ తహశీల్దార్ రవిబాబుకు టీడీపి నేతల అభినందనలు

**సంతమాగులూరు /అద్దంకి రూరల్ ,జనవరి 31, ప్రబాతవార్త**
బాపట్ల జిల్లాలో ఉత్తమ తాహసీల్దార్‌గా గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ వెంకట మురళి చేతులమీదుగా ప్రసంశా పత్రం అందుకున్న సంతమాగులూరు తాహసీల్దార్ రవిబాబుకు టీడీపీ నేతలు శుక్రవారం తాహసీల్దార కార్యాయలంలో రవిబాబును దుశ్శాలువాలతో సత్కరించి ఘనంగా అబినందనలు తెలిపారు. అబినందనలు తెలిపినవారిలో మండల నాయకులు లేలప్రోలు రమేష్, చేవూరి వాసురెడ్డి, మండల పరిషత్ అద్యక్షులు యనుబర్ల యల్లమంద తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ రవిబాబు నిరంతర ప్రజా సేవకునిగా భవిష్యత్‌లో మరిన్ని ఉన్నత పదవులు పురస్కారాలు పొందాలని ఆకాంక్షించారు.

## ఉత్తమ తహశీల్దార్ రవిబాబుకు రేషన్ డీలర్ల సంఘం అభినందనలు

**సంతమాగులూరు /అద్దంకి రూరల్ ,జనవరి 31, ప్రభాతవార్త**
బాపట్ల జిల్లాలో ఉత్తమ తాహసీల్దార్‌గా గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ వెంకట మురళి చేతులమీదుగా ప్రసంశా పత్రం అందుకున్న సంతమాగులూరు తాహసీల్దార్ రవిబాబుకు మండల రేషన్ డీరలర్ల సంఘం శుక్రవారం తాహసీల్దార కార్యాయలంలో రవిబాబును దుశ్శాలువాలతో సత్కరించి ఘనంగా అబినందనలు తెలిపారు. అబినందనలు తెలిపినవారిలోడీలర్ల సంగనాయకులు జూటూరి ఆదినారాయణ, శ్యాంబాబు, చింతా గోవిందు తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ రవిబాబు నిరంతర ప్రజా సేవకునిగా భవిష్యత్‌లో మరిన్ని ఉన్నత పదవులు పురస్కారాలు పొందాలని ఆకాంక్షించారు.

# సమాజంలో కుల వివక్షను రూపుమాపాలి



**చిన్నగంజాం, జనవరి 31, ప్రభాతవార్త**
కులమతాలకు అతీతంగా కలిసి ఉంటేనే పౌరహక్కులను సమానంగా అందరూ అనుభవిస్తారని తహశీల్దార్ ప్రభాకరరావు అన్నారు. చిన్నగంజాం పంచాయతీ మహాలక్ష్మి కాలనీ నందు గ్రామ సర్పంచ్ రాయని ఆత్మరావు ఆధ్వర్యంలో పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి తహశీల్దార్ జే.ప్రభాకరరావు హాజరై మాట్లాడుతూ సమాజంలో కుల వివక్షను రూపుమాపేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. దళితులు రాజకీయంగా, ఆర్థికంగా ఎదిగేందుకు తోటి వారు సహకరించాలన్నారు. కుల వివక్ష, అంటరానితనాన్ని నిర్మూలించాలని, అన్ని కులాలు, వర్గాల వారు సోదరభావంతో మెలగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాయని ఆత్మరావు, తహశీల్దార్ జే.ప్రభాకరరావు, ఈవోపీఆర్డీ సుబ్బారావు, డిప్యూటీ తహశీల్దార్ కే.సుజాత, కార్యదర్శి అంజయ్య, వీఆర్వో ఆమంచి సత్యం, వీఆర్ఏ షాలేమ్ పాల్గొన్నారు.

## మంత్రి గొట్టిపాటి చొరవతో 96 లక్షల నిధులు మంజూరు

**బల్లికురవ , జనవరి 31 , ప్రభాతవార్త**
విద్యుత్‌శాఖామంత్రి గొట్టిపాటి రవికుమార్ ప్రత్యేక చొరవతో మండలంలోని ఉప్పమాగులూరులో గల వేణుగోపాలస్వామి ఆలయానికి 96 లక్షల నిధులు మంజూరు అయ్యాయి. ఈ నిధులు దేవాదాయశాఖ సిజిఎఫ్ పండునుండి మంజూరు చేస్తూ ఆ శాఖ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఆ మేరకు గ్రామస్థులు మంత్రి గొట్టిపాటి రవికుమార్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## రేషన్ డీలర్ల సంఘం నూతన కమిటీ ఎన్నిక ఏకగ్రీవం




**సంతమాగులూరు, జనవరి 31, ప్రభాతవార్త**
సంతమాగులూరు మండలం రేషన్ డీలర్ల సంఘం నూతన కమిటీ ఎన్నిక మండల పరిషత్ కార్యాలయం లో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడిగా ఏల్చూరు గ్రామానికి చెందిన జూటూరి ఆదినారాయణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షుడు శ్యామ్‌బాబు(సజ్జాపురం), కార్యదర్శి చింతా గోవిందరావు(వెల్లలచెరువు), కమిటీ సభ్యులుగా షేక్ మాబులా(కొమ్మాలపాడు), గంగినేని వెంకటరమణ(కామేపల్లి),బొల్లినేని వేణు(మిన్నెకల్లు), షేక్‌సుభాని(సాగ్రామాట్, కొప్పరం)లనుఎన్నుకున్నారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ప్రజాప్రతినిధులు, అధికారులు అభినందించారు. ఈ సందర్భంగా నూతన సంఘం అధ్యఓఉలు ఆదినారాయణ ఆధ్వర్యంలో బాపట్ల జిల్లా స్థాయి ఉత్తమ తహశీల్దార్‌గా సేవా పురష్కారం అందుకున్న కే.రవిబాబుకు శాలువా కప్పి పూలమాలలు వేసి జ్ఞాపికతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఎనుబర్ల యలమంద, డీటీ రాఘవరావు, ఆర్ఐ రామారావు, మండల టీడీపీ నేతలు లేలప్రోలు రమేష్, చేవూరి వాసురెడ్డి, పసుపులేటి కోటేశ్వరరావు పాల్గొన్నారు.

## ఈ క్రాప్ రికార్డులను పరిశీలించిన ఏవో మహమ్మద్



**అర్ధవీడు, జనవరి 31, ప్రభాతవార్త**
అర్ధవీడు మండలంలోని పాపినేనిపల్లె గ్రామంలో ఈ క్రాప్ చేసిన పొలాలను, రికార్డులను మండల వ్యవసాయాధికారి ఎస్‌కే మహమ్మద్ తనిఖీ చేశారు. గ్రామ వ్యవసాయ సిబ్బంది పంట నమోదు ప్రక్రియను సరిగ్గా చేశారా లేదా అనేది రాండగా తనిఖీ చేయడం జరిగింది. వ్యవసాయ సహాయకులకు పలు సూచనలు తెలిపారు. ఈ విధంగా అన్ని గ్రామాల్లో తనిఖీ చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది మౌనిక తదితరులు పాల్గొన్నారు.

# భూ రీ సర్వేను పరిశీలించిన ఆర్డీఓ



**చిన్నగంజాం, జనవరి 31, ప్రభాతవార్త**
భూ సర్వేలో గ్రామాలలో ఎలాంటి భూ వివాదాలు లేకుండా అధికారులు తగు జాగ్రత్తలు పాటించాలని చీరాల ఆర్డీఓ చంద్రశేఖర్ నాయుడు రెవెన్యూ అధికారులను కోరారు. శుక్రవారం మండలం లోని మోటుపల్లి రెవెన్యూ పరిధిలో జరుగుతున్న రీ సర్వేను ఆర్డీఓ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ సర్వే చేస్తున్న రెవెన్యూ సర్వే టీమ్‌లతో మాట్లాడుతూ రైతులు అందరూ సర్వేకి హాజయ్యేటట్లు తప్పనిసరిగా నోటీసులు జారీ చేసి తప్పులు లేకుండా సర్వే సక్రమంగా చేయాలని ఆదేశించారు. అనంతరం మోటుపల్లి సచివాలయ సమావేశం మందిరం నందు రెవెన్యూ, సర్వే టీమ్‌లతో సమావేశమై రెవెన్యూ పరిధిలోని వాన్ ఫిక్, ఫారెస్ట్, ఎండోమెంట్ శాఖలను సమన్వయం చేసుకుంటూ నిర్ణీత సమయంలో సర్వే పూర్తి చేయాలన్నారు. అలాగే రెగ్యులర్ సర్వీసులు, పీజీఆర్ఎస్ అర్జీలు, రెవెన్యూ సదస్సుల అర్జీలు క్వాలిటీగా పరిష్కారం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల తహశీల్దార్ జే.ప్రభాకరరావు, సర్వే ఇన్‌స్పెక్టర్ జీవీ ముసలయ్య, రీ సర్వే డిప్యూటీ తహశీల్దార్ కే.సుజాత, గ్రామ సర్వేయర్లు, గ్రామ రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

# పలు ప్రారంభోత్సవాలు

## - శంకుస్థాపనల్లో పాల్గొన్న మంత్రి గొట్టిపాటి





**కొరిశపాడు , జనవరి 31 , ప్రభాతవార్త**

రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ మండలంలోని మేదరమెట్ల గ్రామంలో శుక్రవారం పలు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలో పాల్గొన్నారు. ఉదయం 10 గంటలకు గ్రామానికి వచ్చిన మంత్రి ముందుగా రావినూతల రోడ్డులో 40లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన అంతర్గత రోడ్డు, సైడు కాలువల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం పాత గుంటూరు రోడ్డు మైనార్టీ కాలనీ సమీపంలో 40లక్షల వ్యయంతో నిర్మించబోయే డ్రైనేజీ కాలువల శంకుస్థాపనలో పాల్గొన్నారు. అనంతరం గ్రామంలోని సింథైట్ ఫ్యాక్టరీ తమ సిఎస్ఎఫ్ నిధులతో గ్రామ ఎస్టీకాలనీలో నిర్మించి తలపెట్టిన కమ్యూనిటీ హాలుకు శంకుస్థాపన చేసి, వారిచే గ్రామంలో నేర నిరోధక చర్యలకై 5లక్షల రూపాయల వ్యయంతో ఏర్పాటు చేయ దలచిన ఎస్టీ కాలనీలో నేర నిరోధక చర్యలకై 5 లక్షల రూపాయలు వ్యయంతో ఏర్పాటు చేయనున్న సిసి కెమోరాలను కూడా ప్రారంభించారు. అనంతరం మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుంచి గత ప్రభుత్వ విధ్వాంసాన్ని సరిచేస్తూ రాష్ట్ర అభివృద్ధి పథంలో పరుగులు తీయడానికి సర్వశక్తుల కృషి చేస్తుందన్నారు. ఈ ఏడు నెలల కాలంలోనే మేదరమెట్ల గ్రామానికి 80లక్షల ఎన్.ఆర్ఇజిఎస్ నిధులను కేటాయించి పలు అంతర్గత సిమెంటు రోడ్లు, సైడు కాలవలను నిర్మాణం చేయుటం గర్వకారణం అన్నారు. అంతేకాక మరొక 80లక్షల రూపాయలు కూడ గ్రామంలో సిసి రోడ్లకు డ్రైనేజి కాలువలకు మంజూరు చేస్తామని పేర్కొన్నారు. ఈ గ్రామం గత ఎన్నికలలో తనకు ఎన్నడూ రానంత మెజార్టీని చేకూర్చిందని, తన వంతు కృషిగా గ్రామం అన్ని విధాల అభివృద్ధి చెందడానికి సహకరిస్తానని మంత్రి తెలిపారు. ఈ కాలనీవాసులు రెండు దశబ్దాలకు పైగా ఇక్కడ నివాసం వుంటూ తమ నివాసాలకు ఎటువంటి ధృవీకరణ పత్రాలు పొందకపోవడాన్ని గమనించాను అని అన్నారు. కనుక శుక్రవారం 374మంది లబ్దిదారులకు మండల తహాశీల్దార్‌చే పొజిషిన్ సర్టిఫీకేట్లు మంజూరు చేయించామన్నారు. తాను గత ఎన్నికల ప్రచారంలో ఈ కాలనీకి వచ్చినప్పుడు కరెంటు స్తంభాలు విరిగి విద్యుత్ శక్తి సరఫరాకు నిరంతరం అటంకాలు కలుగుతున్నాయని, తన దృష్టికి తెచ్చారన్నారు. వారి సమస్య తీర్చడానికి విరిగిన 140 స్తంభాలలో కొత్తవి ఏర్పాటు చేశామని అదనంగా మరొకరు 40 నూతన స్తంభాలు ఏర్పాటు చేసి ఇంతవరకు విద్యుత్ అందిన గృహాలకు కూడ కరెంటు కన్‌క్షన్ ఏర్పాటులో చేసామన్నారు. గత ప్రభుత్వం ఇసుకను దోచుకోవడానికి గుండ్లకమ్మ ప్రాజెక్టు గేట్లను విరుగు కొట్టి అక్రమంగా ఇసుకసురులచే ఇసుకను దోచుకునేలా సహకరించిందన్నారు. అంతేకాక గత 5 సంవత్సరాల నుంచి గుండ్లకమ్మ ప్రాజెక్టులో చేపల పెంపకంపై ఆధారపడిన అనేక నిరుపేద కుటుంబాలకు జీవనాధారం లేకుండా అనాథలను చేసిందన్నారు. తమ ప్రభుత్వం ఆ గేట్లను పట్టిష్టంగా ఉండేలా ఏర్పాటు చేయడమే కాకుండా ప్రాజెక్టులు నీరును పుష్కలంగా నింపి అయిదారు లక్షల పైగా చేప పిల్లలను త్వరలోనే ప్రాజెక్టులోకి వదిలి మత్స్యకార కుటుంబాలకు అధారంగా చూపుతామన్నారు. ఇంకా తమ ప్రభుత్వం ఈ ఏడు నెలల్లో చేపట్టిన పనులపై ప్రజలందరూ సంతోషంగా సంతృప్తిగా వున్నారని, ఇంకా ప్రజా సంక్షేమం కోసం తాను నిరంతరం నియోజకవర్గ అభివృద్ధికోసం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన కళ్యాణ్ సహకారంతో కృషి చేస్తానని మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా వికలాంగులకు మూడు చక్రాల సైకిళ్ళను మంత్రి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సాధినేని ప్రసన్నకుమారి, ఎంపిడిఒ రాజ్యలక్ష్మి, తహాశీల్దార్ జివి సుబ్బారెడ్డి, ఎ.ఈ ప్రసాద్, టిడిపి నాయకులు మన్నె రామారావు, మన్నె ప్రసాద్, మాజీ సర్పంచ్‌లు, కర్నాటి పూర్ణచంద్రరరావు, బొల్లేపల్లి సుబ్బారావు, సాధినేని మస్తాన్‌రావు, మేదరమెట్ల శ్రీనివాసరావు, సింగమనేని శ్రీనివాసరావు, బ్రహ్మయ్యతోపాటు పలు గ్రామాల సర్పంచ్‌లు, టిడిపి నేతలు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## గుంజి వెంకటరావు మృతదేహం రిమ్స్ వైద్యశాలకు అప్పగింత



**అద్దంకి , జనవరి 31 , ప్రభాతవార్త**

అద్దంకి పట్టణంలోని 16వ వార్డుకు చెందిన టెలికాం శాఖ రిటైర్డు ఉద్యోగి గుంజి వెంకటరావు శుక్రవారం మృతిచెందారు. ఆయన కుటుంబసభ్యులు అంగీకారంతో వెంకటరావు పార్థివదేహాన్ని వైద్య విద్యార్థుల కొరకు ఒంగోలు రిమ్స్ వైద్యశాలకు అప్పగించారు. వారి కుమారులు తండ్రి ఆశయాల నెరవేర్చుకొరకు వైద్యశాలకు మృతదేహాన్ని అప్పగించారు.

## నేడు మంత్రి గొట్టిపాటి పర్యటన వివరాలు



**అద్దంకి , జనవరి 31 , ప్రభాతవార్త**

రాష్ట్ర విద్యుత్‌శాఖామంత్రి గొట్టిపాటి రవికుమార్ శనివారం నియోజకవర్గంలోని జె.పంగులూరు మండలం ముప్పవరంలో ఉదయం 9 గంటలకు సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారని, 10గంటలకు ఒంగోలులోని రైస్ మిల్లర్స్ అసోసియేషన్ భవన ప్రారంభ కార్యక్రమానికి హాజరు అవుతారని, ఉదయం 11గంటల నుండి మధ్యాహ్నం 3గంటల వరకు ముప్పవరంలోని పార్టీ కార్యాలయంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలకు మంత్రి అందుబాటులో వుంటారు. సాయంత్రం 3.30గంటలకు గుండ్లకమ్మ జలాశయం వద్ద మినోత్సవ కార్యక్రమంలో మంత్రి పాల్గొంటారని ఆయన క్యాంపు కార్యాలయం ప్రతినిధి ఒక ప్రకటనలో తెలిపారు.

## పోలవరం నిర్వాసితుల గోడు వినిపించుకోని ప్రభుత్వాలు



**అద్దంకి , జనవరి 31 , ప్రభాతవార్త :**

ప్రభుత్వాలు మారుతున్నా పోలవరం ప్రాజెక్టు అంచనాలు మారుతున్నా పోలవరం నదిగర్భంలో మునిగిపోయే నిర్వాసితుల గోడు ప్రభుత్వాలు పట్టించుకోలేదని, గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు రామారావు ఆవేదన వ్యక్తంచేశారు. సిపిఎం 27వ రాష్ట్ర మహాసభలు ఫిబ్రవరి 1 నుండి 3వ తేదీ వరకు నెల్లూరులో జరుగుతున్న నేపథ్యంలో ఈనెల 29న పోలవరం వద్ద ప్రారంభమైన ప్రచార జాత శుక్రవారం మధ్యాహ్నం అద్దంకి పట్టణానికి చేరుకుంది. అద్దంకి సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో భవాని సెంటర్‌లో ఈ జాతకు ఘనస్వాగతం పలికారు. అక్కడ నుంచి బస్టాండ్ సెంటర్ వరకు మోటార్ బైకులు, ఆటోలతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం జరిగిన సభలో రామారావు మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు పరిధిలోని నిర్వాసితుల సమస్యలపై 19 సంవత్సరాలుగా పోలవరం గురించి, పాలకవర్గ పార్టీల నాయకులు ప్రభుత్వ పెద్దలు, నిర్వాసితుల సమస్యలు పట్టించుకోలేదని ఆయన ఆవేదన చెందారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ మజుందార్, తంగిరాల వెంకటేశ్వర్లు, ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు, ఫుట్స్ వెండర్ నాయకులు, మున్సిపల్ వర్కర్స్, సిపిఎం నాయకులు కె.రఘుచంద్, పి. అదాం, రావులపల్లి కోటేశ్వరరావు, గంగాధర్, దశరథ, కెవి శ్రీను, తోట వెంకటేశ్వర్లు, విజయ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## కస్తూరిబా గురుకుల విద్యాలయాన్ని తనిఖీ చేసిన జీసీడీఓ



**బల్లికురవ, జనవరి 31, ప్రభాతవార్త**

స్థానిక కస్తూరిబా గాంధీ బాలికల గురుకుల విద్యాలయాన్ని శుక్రవారం జీసీడీఓ వారులత తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థినులతో ఆమె ప్రత్యేకంగా సమావేశమయ్యారు. పలు పాఠ్యాంశాల నుండి విద్యార్థులను ప్రశ్నించి వారి నుండి జవాబు రాబట్టారు. స్థానిక విద్యాలయంలో విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలను ప్రత్యేకంగా ఆరా తీశారు. అదే విధంగా భోజనం మెనూను అడిగి తెలుసుకున్నారు. త్వరలో 10వ తరగతి పరీక్షలు సమీపించనున్నందున విద్యార్థులు మరింత శ్రద్ధతో చదివి అత్యుత్తమ ఫలితాలను సాధించాలని వారికి సూచించారు. అనంతరం నిర్మాణ దశలో ఉన్న కళాశాల నూతన భవనాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సరళకుమారి విద్యార్థులకు అందజేస్తున్న సౌకర్యాలు మెనూను ఆమెకు వివరించారు. నూతన భవనాలు నిర్మాణం జరుగుతున్న తీరును ప్రత్యేకంగా అడిగి తెలుసుకున్నారు.

## వాసవి మాతకు పట్టుబట్టలు సమర్పించిన గొట్టిపాటి దంపతులు



**కురిచేడు, జనవరి 31, ప్రభాతవార్త**

మండల కేంద్రమైన కురిచేడులో వేంచేసి ఉన్న శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి దర్శి టీడీపీ ఇన్‌ఛార్జీ గొట్టిపాటి లక్ష్మీ ఆమె భర్త లలిత్ సాగర్‌లు పట్టుబట్టలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శుక్రవారం నాడు వాసవి మాత ఆత్మర్పణ దినోత్సవ కార్యక్రమంలో భాగంగా ఆలయ కమిటీ వారు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారికి సర్వాంగ సుందరంగా అలంకరించారు. ఈ కార్యక్రమానికి గొట్టిపాటి లక్ష్మీ ముఖ్య అతిధిగా పాల్గొని వాసవి మాత భారతీయ స్త్రీలందరికి ఆదర్శనీయులని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆమెతో పాటు కురిచేడు ఆర్యవైశ్య సంఘ సభ్యులు, టీడీపీ మండల పార్టీ మాజీ అధ్యక్షుడు కాట్రాజు నాగరాజు, నాయకులు గడ్డం బాలయ్య, కొత్తమాసు సుబ్రహ్మణ్యం, గాడం నాగేశ్వరరావు, అయ్యప్పశెట్టి తదితరులు పాల్గొన్నారు.

## గోకుల్ మిషన్ ఆధ్వర్యంలో గర్భకోశ వ్యాధుల శిబిరం



**బల్లికురవ, జనవరి 31, ప్రభాతవార్త**

మండలంలోని ఉప్పుమాగులూరు గ్రామంలో శుక్రవారం రాష్ట్రీయ గోకుల్ మిషన్- ఆధ్వర్యంలో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం, పశుగణాభివృద్ధి సంస్థ నిర్వహించడం జరిగింది. ఈ శిబిరంలో 52 గేదెలకు గర్భకోశ వ్యాధులకు చికిత్స, 46 దూడలకు, 61 గేదెలకు నట్టల నివారణ మందులు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప్పుమాగులూరు గ్రామస్తులతో పాటు డాక్టర్ పి.మహేశ్వరరావు, డాక్టర్ ఆర్.పావని కుమారి, పశు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## బాతుల వ్యాపారులకు తహాశీల్దార్ హెచ్చరిక



**బల్లికురవ, జనవరి 31, ప్రభాతవార్త**

బాతుల వ్యాపారులను తహాశీల్దార్ రవి నాయక్ హెచ్చరించారు. 14 సంవత్సరాల లోపు పిల్లలను బాతులు కాసేందుకు వినియోగిస్తున్నారు అంటూ స్వచ్ఛంద సంస్థలు ప్రతినిధులు ఫిర్యాదు చేయడంతో శుక్రవారం సాయంత్రం తహాశీల్దార్ రవి నాయక్ రెవెన్యూ బృందంతో కలిసి బాతుల కాపలాదారుల నివాస ప్రదేశానికి వెళ్లారు. ఈ సమయంలో అక్కడ పిల్లలు ఎవరు లేకపోవడం, తల్లిదండ్రులు ఉండటంతో పిల్లలు ఎక్కడికి వెళ్లారు అంటూ ప్రశ్నించారు. పిల్లలు ఎవరు లేరు అంటూ వారు బదులిచ్చారు. పిల్లలతో బాతులు కాయించే పని చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, ఆ విధంగా వ్యవహారిస్తే పెద్ద వారంతా పోలీసు స్టేషన్‌కు వెళ్లాల్సి వస్తుందని హెచ్చరించారు. తాము నివాసం ఉన్న ప్రాంతాల్లోనే పిల్లలను బడులకు పంపాలని, అలా కాకుండా పనులకు పంపితే కఠిన చర్యలు తప్పవని అన్నారు. ఆయన వెంట డిప్యూటీ తహాశీల్దార్ ప్రహర్ష, వీఆర్వోలు సిబ్బంది ఉన్నారు.

## ఫీజు పోరు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి

### - మాజీ మంత్రి మేరుగ నాగార్జున



**మద్దిపాడు, జనవరి 31, ప్రభాతవార్త**

ప్రస్తుత తెలుగుదేశం కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని అటకెక్కించిందని గత వైసీపీ ప్రభుత్వం సంక్షేమానికి దేశంలోనే ఆదర్శంగా నిలిచిందని మాజీ మంత్రి, సంతనూతలపాడు నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త మేరుగ నాగార్జున అన్నారు. శుక్రవారం మద్దిపాడు ఘడియపూడి కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన సంతనూతలపాడు నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ కార్యాలయం నందు పత్రికా విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం నందు మాజీ మంత్రి సంతనూతలపాడు నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త మేరుగ నాగార్జున మాట్లాడుతూ విద్యార్థుల పక్షాన వారికి అండగా నిలుస్తూ చంద్రబాబు సర్కారుపై నిరసన గళం వినిపిస్తూ వైఎస్సార్‌సీపీ ఫీజు పోరు కార్యక్రమాన్ని ఫిబ్రవరి 5వ తేదీన జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రస్తుతం తెలుగుదేశం కూటమి ప్రభుత్వంలో విద్యావ్యవస్థ, ఆరోగ్య వ్యవస్థ, గిట్టుబాటు ధరలు లేక రైతాంగం అల్లాడిపోతుందని, ప్రస్తుత కూటమి ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. గత వైసీపీ ప్రభుత్వం అమ్మఒడి, విద్యా దీవెన, వసతి దీవెన, విదేశి విద్య అమలు పరిచి విద్యా ప్రమాణాలను ప్రపంచానికే ఆదర్శంగా నిలుస్తూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధనకు కషి చేసిందని ఆయన అన్నారు. నాలుగు త్రైమాసికాలుగా బకాయిలు పెట్టిన ఫీజు రీయింబర్స్, వసతి దీవెన కింద ఇవ్వవలసిన రూ.3900 కోట్లు తక్షణమే విడుదల చేయాలని, ఫీజు రియింబర్స్‌మెంట్ నిధులు విడుదల చేయకపోవడంతో యాజమాన్యాలు విద్యార్థులకు సర్టిఫికేట్లు ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నాయి. కాలేజీ నుంచి పంపించి వేస్తున్నాయి. తక్షణమే ఈ పరిస్థితిని నివారించాలి, పెండింగ్ బకాయిలు చెల్లించకపోవడంతో విద్యార్థులు చదువు మధ్యలోనే ఆపేసి పనులకు వెళ్లే దుస్థితి వచ్చిందని ప్రభుత్వం తక్షణమే తన వైఖరి మార్చుకొని విద్యార్థులను ఆదుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కార్యదర్శి వాకా కోటిరెడ్డి, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు మండవ బాలచంద్ర మౌళి, గుడ్డపాతల రవి, జిల్లా సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు, దొడ్డవరప్పాడు సర్పంచ్ బెజవాడ శ్రీరామ్మూర్తి(రాము), ఎంపీటీసీ సభ్యులు పైనం ప్రభాకర్, బొమ్మల దేవదాసు, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు నారా వెంకట సుబ్బారెడ్డి, సర్పంచ్ బొమ్మల రామాంజనేయులు, వైఎస్సార్‌సీపీ నాయకులు అన్వేష్, నాదెండ్ల మహేష్, సురేష్, రావూరిఅశోక్‌రెడ్డి, సంధ్య, రజని, మస్తానమ్మ, జయమ్మ, నాయకులు పాల్గొన్నారు.

## సి.ఐ.టి.యు. నాయకులు గుంజి మృతి

### - పలువురు నేతలు నివాళి



**అద్దంకి , జనవరి 31 , ప్రభాతవార్త**

సి.ఐ.టి.యు. నాయకులు గుంజి వెంకటరావు శుక్రవారం మృతిచెందారు. అద్దంకి సిపిఎం పార్టీ విభాగంతోపాటు, బాపట్ల జిల్లా సిపిఎం కార్యదర్శి, సి.ఐ.టి.యు. నాయకులు పాల్గొన్ని వెంకటరావు మృతదేహంపై సిపిఎం పార్టీ జెండాను కప్పి నివాళులర్పించారు. ఆయనకు నివాళులర్పించిన వారిలో బాపట్ల జిల్లా సిపిఎం నాయకులు సిహెచ్ గంగయ్య, కార్యవర్గ సభ్యులు మజుందార్, మోండ్రు ఆంజనేయులు, తంగిరాల వెంకటేశ్వర్లు, బి. విజయ్‌కుమార్ తదితరులు వున్నారు.


## గంగపాలెంలో గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం



**మర్రిపూడి, జనవరి 31, ప్రభాతవార్త**

మర్రిపూడి మండలంలోని గంగపాలెం గ్రామంలో రాష్ట్రీయ గోకుల్ మిషన్ కార్యక్రమంలో భాగంగా గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం శుక్రవారం జరిగిది. ఈ శిబిరంలో మండల పశువైద్యులు డాక్టర్ ఐ.బ్రహ్మయ్య పశువులకు చికిత్సలు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా డీఎల్‌డీఏ ఎగ్జిక్యూటీవ్ ఆఫీసర్ డాక్టర్ చంద్రశేఖరరావు, మాజీ ఏఎంసీ చైర్మన్ ఎర్రమోతుల శ్రీనివాసులు పాల్గొని మాట్లాడారు. ఈ శిబిరంలో చూడి పరీక్షలు, కృత్రిమ గర్భధారణ, చూడి గేదెలను పరీక్షించి తగిన మందులు ఇవ్వడం జరిగింది. గేదెలకు, దూడలకు నట్టల నివారణ మందులు తాగించారు. 12 చూడి పరీక్షలు, 36 ఎండోమెట్రైటిస్ కేసులు, 2 గేదెలకు కృత్రిమ గర్భధారణ పరీక్షలు నివారించారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది గోవిందయ్య, జూనియర్ వెటర్నరి ఆఫీసర్ షేక్ ఖాజారంతుల్లా, పశుగణ సహాయకులు మండలంలోని పశుసంవర్ధకశాఖ సహాయకులు పాల్గొన్నారు.

## పలువురికి మంత్రి గొట్టిపాటి రవికుమార్ పరామర్శ



**బల్లికురవ, జనవరి 31, ప్రభాతవార్త**

రాష్ట్రవిద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటిరవికుమార్ శుక్రవారం మండలంలో పలు కుటుంబాలను పరామర్శించారు. కొమ్మినేనివారిపాలెం గ్రామంలో జడ్పీటీసీ సభ్యుడు చింతల అంజలి శ్రీనివాస్ తండ్రి సుబ్బయ్య మరణించడంతో శ్రీనివాసరావును పరామర్శించారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేశారు. అదే విధంగా నక్కబొక్కలపాడు గ్రామంలో జనరాజుపల్లి పిచ్చయ్య ఇటీవల మరణించగా ఆయన కుమారుడు రమేష్‌ను పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. అదే గ్రామంలో జనరాజుపల్లి కోటమ్మ మరణించగా ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించారు. జనరాజుపల్లి ఎర్ర పిచ్చయ్య అనారోగ్యంతో బాధపడుతుండగా ఆయనను పరామర్శించి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఆయన వెంట టీడీపీ క్లస్టర్ ఇన్‌ఛార్జీ మల్లీనిడి గోవిందరావు, సర్పంచ్ దూళిపాళ్ల బుల్లి రామయ్య, తెలుగు యువత అధ్యక్షులు దూళిపాళ్ల హనుమంతరావు, నీటి సంఘం అధ్యక్షులు దర్శి రామస్వామి, ఎంపీటీసీ శ్రావణి పున్నారావు, వెల్లలచెరువు సత్యం, వంకాయలపాటి ఆంజనేయులు తదితరులు ఉన్నారు.

## ఘనంగా కన్యకాపరమేశ్వరి అమ్మవారి అగ్ని ప్రవేశ దినోత్సవం





**అద్దంకి , జనవరి 31 , ప్రభాతవార్త**

శ్రీచక్ర సహిత శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవస్ధానం నందు అమ్మవారి అగ్ని ప్రవేశ దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ సందర్భంగా 102మంది పుణ్యదంపతులు ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు. ఉదయం 4.30గంటలకు సుప్రభాత సేవ, 6గంటలకు వేదపారాయణంతో ప్రారంభమైన పూజలు అత్యంత వైభవంగా జరిగాయి. మధ్యాహ్నం మహా పూర్ణావతి, మహానివేదిన, మహా మంగళహారతి, మంత్ర పుష్పం, తీర్థ ప్రసాదాలను భక్తులకు అందజేశారు. సాయంత్రం 6గంటలకు జ్యోతి ప్రజ్వలన, దీపాలంకరణ, సామూహిక కుంకుమర్చాన నిర్వహించారు. ఈ కార్యక్రమాలు పాలకమండలి ఆధ్వర్యంలో నిర్వహించారు.

## అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే ముత్తుముల



**గిద్దలూరు, జనవరి 31 ప్రభాతవార్త**

గిద్దలూరు పట్టణంలోని శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరీ దేవస్థానంలో ప్రభుత్వం అధికారికంగాప్రకటించిన అమ్మవారి ఆత్మార్పణఉత్సవాలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరీ దేవీ అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. ఆలయఅర్చకులు ఎమ్మెల్యే అశోక్ రెడ్డికి పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. అమ్మవారిశాల ఆలయంలో స్థానిక శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారి తీర్థ ప్రసాదాలను ఆయనకు అందజేశారు. అనంతరం దేవస్థానం కమిటీ సభ్యులు ఎమ్మెల్యే అశోక్ రెడ్డిని శాలువా, పూలమాలతో సత్కరించారు. అమ్మవారి ఆత్మార్పణ ఉత్సవాల సందర్భంగా పట్టణంలోని ఆర్యవైశ్య మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య ప్రముఖులు, పలువురు తెలుగుదేశంపార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలుఅధికసంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి ప్రత్యేక పూజలు



**మద్దిపాడు, జనవరి 31, ప్రభాతవార్త**

మద్దిపాడు మండల పరిధిలోని మల్లవరం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి ప్రత్యేక పూజలు వాసవి అన్నదాన సత్రం నందు శుక్రవారం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ప్రత్యేక పూజలు నందు ముందుగా గణపతి పూజ, అమ్మవారికి పంచామృత అభిషేకాలు నిర్వహించారు. సామూహిక కుంకుమార్చన కార్యక్రమం నందు 50 మంది మహిళలు పాల్గొన్నారు. అనంతరం 250 మంది ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు కోట హనుమంతరావు, జిల్లా ఆర్యవైశ్య సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ ముప్పల శ్రీనివాసు, జాయింట్ సెక్రటరీ ఆకుతోట శ్రీనివాసరావు, ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు చిన్ని అమర్నాథ్, కార్యదర్శి గుగ్గిలం సోమశేఖర్ గుప్తా, ఆర్యవైశ్య సంఘం పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## గృహ నిర్మాణం చేపట్టేందుకు లబ్దిదారులు ముందుకు రావడం లేదు

### - లబ్దిదారుల వినతులను కలెక్టర్‌కు నివేదిస్తా

### - జిల్లా గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్టు డైరక్టర్ శ్రీనివాస ప్రసాద్



**పెద్దదోర్నాల, జనవరి 31, ప్రభాతవార్త**

పెద్దదోర్నాల మండలం హసనాబాద్ వద్ద ప్రభుత్వం ఏర్పాటు చేసిన జగనన్న కాలనీ లేఅవుట్లలో గృహాలు నిర్మించుకునేందుకు లబ్దిదారులు ముందుకు రావడం లేదని, నివాసయోగ్యంగా వసతి లేని స్థలాలను ఇచ్చారని, దీంతో జగనన్న లేఅవుట్లలో ఇల్లు నిర్మించుకోమని, లబ్దిదారులు ఎవరు ముందుకు రావడం లేదని దీంతో లబ్దిదారుల వినతులన్నింటిని జిల్లా కలెక్టర్‌కు నివేదిస్తామని గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్టు డైరక్టర్ శ్రీనివాస ప్రసాద్ వెల్లడించారు. శుక్రవారం పెద్దదోర్నాల మండలాన్ని పర్యటించి హసనాబాద్ వద్ద ఉన్న జగనన్న లేఅవుట్‌ను సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా హౌసింగ్ ప్రాజెక్టు డైరక్టర్ శ్రీనివాస ప్రసాద్ మాట్లాడుతూ జగనన్న కాలనీ లేఅవుట్ ఇచ్చిన ఇళ్ల స్థలాలు నివాస యోగ్యతగా లేవని, ఇల్లు నిర్మించుకోబమని లబ్దిదారులు తెగేసి చెప్పారు. దోర్నాలకు ఏడు కిలోమీటర్ల దూరంలో కొండలు, గుంతల్లో ఉన్నాయని, దీంతో లబ్దిదారులు ఇల్లు కట్టుకోవడానికి వెనుకడుగేస్తున్నారని తెలిపారు. ఏడు గ్రామాలకు కలిపి ఇక్కడ 396 మందికి ప్లాట్లు ఇవ్వగా కేవలం 132 మంది బేస్మెంట్‌లు కట్టుకున్నారని, మిగతా ఇల్లు నిర్మించలేదని ఆయన తెలిపారు. ఇక్కడి పరిస్థితులను కలెక్టర్‌కు తెలియపరిచి తదుపరి చర్యలు తీసుకుంటామని ప్రాజెక్టు డైరక్టర్ శ్రీనివాస్ ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఈఈ పవన్ కుమార్, డీఈఈ సురేష్ కుమార్, ఏఈ శివశంకర్, ఇంజనీరింగ్ అసిస్టెట్లు, హసనాబాద్ ఎస్సీ పాలెం గ్రామస్తులు పాల్గొన్నారు.

## వచ్చే బడ్జెట్‌లో వెలిగొండ ప్రాజెక్టు కోసం రూ.2000 కోట్లు కేటాయించాలి

### - నిర్వాసితులను ఆదుకోవాలి - అఖిలపక్ష రౌండ్‌టేబుల్ సమావేశం డిమాండ్



**మార్కాపురం, జనవరి 31, ప్రభాతవార్త**

నిరంతరం కరువు కాటకాలతో సతమతమవుతున్న పశ్చిమ ప్రకాశానికి జీవనాధరమైన వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణానికి వచ్చే బడ్జెట్లో రూ.2వేల కోట్లను కేటాయించాలని అలాగే ప్రాజెక్టు నిర్మాణం కోసం సర్వం తాగ్యం చేసిన ముంపు గ్రామాల బాధితులకు ఆర్ఆర్ ప్యాకేజీ మంజూరు చేయాలని అఖిల పక్ష కమిటీ రౌండ్ టేబుల్ సమావేశం రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టు నిర్మాణ పనుల కోసం వచ్చే శాసనసభ బడ్జెట్లో రూ.2వేల కోట్లు కేటాయించాలని కోరుతూ సీపీఐ, సీపీఎం కాంగ్రెస్, ఎంపీజే, ఏఐటీయుసీ, సీఐటీయు తదితర పార్టీలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక పూల సుబ్బయ్య శాంతి భవన్లో కమిటీ కోఆర్డినేటర్ డీకేఎం రఫీ అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి అందే నారసయ్య మాట్లాడుతూ ఆర్థికంగా, రాజకీయంగా సామాజికంగా అన్ని రంగాల్లో పూర్తిగా వెనుకబడిన పశ్చిమ ప్రకాశం గత ఏడు దశాబ్దాలుగా పాలకుల నిర్లక్ష్యానికి నిరాధారణకు గురవుతూనే ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. వర్షాధారం తప్ప మరో నీటి ప్రత్యామ్నాయం లేని పశ్చిమ ప్రకాశానికి కృష్ణా జలాలే శరణ్యమని సీపీఐ పెద్ద ఎత్తున పోరాటాలు చేసిన ఫలితంగానే నాడు పాలకవర్గం వెలిగొండ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణం కోసం శంకుస్థాపన జరిగిన 28 సంవత్సరాలుదాటినప్పటికి నేటికి పూర్తి కాకపోవడం దారుణమని అన్నారు. ఎన్నికల్లో లబ్ది పొందేందుకు మాత్రమే వెలిగొండ ప్రాజెక్టును ఉపయోగించుకోవడం మినహా చిత్తశుద్ధి లేదని ఆయన టీడీపీ, వైసీపీ పార్టీల వైఖరిని తీవ్రంగా విమర్శించారు. సీపీఎం కార్యదర్శి డి.సోమయ్య మాట్లాడుతూ నిర్మాణం కోసం సర్వం త్యాగం చేసిన ముంపు గ్రామాల బాధితులకు నేటికి ఆర్ ఆర్ ప్యాకేజీ ఇవ్వకపోవడం దుర్మార్గమైన చర్య అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఏఐటీయుసీ కార్యదర్శి ఎస్‌కే కాశీం, సీపీఐ కార్యదర్శి చిత్తారి పెద్దన్న, ఏపీ రైతు సంఘం నాయకులు కొండయ్య, కోటేశ్వరరావు, కాశయ్య, సీపీఎం నాయకుడు తిరుపతిరెడ్డి, జి.రాజశేఖర్‌రెడ్డి, నాగరాజు, నన్నేసా తదితరులు పాల్గొన్నారు.

## చట్టాలపట్ల అవగాహన కలిగి ఉండాలి

### - జూనియర్ సివిల్ జడ్జి ఏ ఓంకార్



**గిద్దలూరు రూరల్, జనవరి 31, ప్రభాతవార్త**

ప్రతిఒక్కరు చట్టాలపట్ల అవగాహన కలిగి ఉండాలని గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఏ ఓంకార్ అన్నారు. గిద్దలూరు మండల న్యాయ సేవాధికారి సంస్థ వారి ఆధ్వర్యంలో పట్టణంలోని సాయి(దీప్తి) ఒకేషనల్ మరియు రాజు పారామెడికల్ ఇనిస్టిట్యూట్ నందు వీధిబాలల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన చట్టాలపై అవగాహన సదస్సు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జూనియర్ సివిల్ జడ్జి ఏ ఓంకార్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే బాలలు చట్టాలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సాయి (దీప్తి) ఒకేషనల్ కళాశాల సిబ్బంది మరియు రాజు పారామెడికల్ ఇనిస్టిట్యూట్ సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## స్వయం ఉపాధి పథకాలకు ధరఖాస్తుల ఆహ్వానం

**దొనకొండ,జనవరి 31,ప్రభాతవార్త**

దొనకొండ మండల పరిధిలోని అన్ని గ్రామాల వారు బిసి ఈడబ్ల్యూఎస్ కాపు వర్గం కోసం రాష్ట్రం ఉపాధి పథకాలు అమలు ప్రక్రియను ప్రారంభించింది. రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల కోసం ప్రవేశపెట్టిన స్వయం ఉపాధిని సద్వినియోగం చేసుకోవాలని లబ్దిదారుల ఎంపిక కోసం ఈ నెల 30 నుండి ఫిబ్రవరి 7 వరకు దరఖాస్తులను ఆయా గ్రామ సచివాలయాలలో ఆన్‌లైన్ నమోదు చేసుకోవాలని తదుపరి మండల స్థాయిలో బ్యాంకుల సహకారంతో అర్హత పరిశీలన ఫీల్డ్ వెరిఫికేషన్ అనంతరం ఎంపికైన లబ్దిదారులకు మార్చి 10 నుండి 20 వరకు రుణమేళ ద్వారా యూనిట్లును ప్రారభింస్తున్నారని ఆసక్తి అభ్యర్థులు ఓబిఎంఎంఎస్ ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని అర్హులైన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఓ ప్రకటనలో తెలిపారు.

## కన్యకా పరమేశ్వరి అమ్మవారికి పట్టు వస్త్రాలు అందజేసిన దేవకి

**కనిగిరి, జనవరి 31, ప్రభాతవార్త**



శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మర్పణ దినోత్సవం సందర్భంగా శుక్రవారం గుంతకల్లు శాసనసభ్యులు గుమ్మనూరి జయరాంతో కలిసి వాసవి సత్ర సముదాయాల అధ్యక్షులు దేవకి వెంకటేశ్వర్లు గుంతకల్లులోని శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జయరాం మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆర్యవైశ్యులకు ఇచ్చిన మాట ప్రకారం అమ్మవారి ఆత్మర్పణ దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహిస్తున్నారని, అమ్మవారి ఆశీస్సులు అందరికి ఉండాలని ఆయన ఆకాంక్షించారు. వాసవి సత్ర సముదాయాల అధ్యక్షులు దేవకి



వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ ంఆర్యవైశ్యులకు ఇచ్చిన హామీ ప్రకారం అమ్మవారి ఆత్మర్పణ దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించడం ఆర్యవైశ్యులకు ఎంతో ఆనందమని అన్నారు. అదే విధంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పెనుగొండ శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించడం శుభపరిణామం అని అన్నారు. తిరుమల, శ్రీశైలం, విజయవాడలో అమ్మవారికి ప్రభుత్వం తరుపున పట్టు వస్త్రాలు సమర్పించడం అదే కోవలోకి పెనుగొండ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయం రావడం ఆర్యవైశ్యులకు గర్వకారణం అని అన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి దేవకి వెంకటేశ్వర్లు ధన్యవాదాలు తెలిపారు. అంతకముందు 102 దంపతులచే హోమం నిర్వహించారు. బంగారు వాసవి మాతాకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ గోపు జగదీష్, పువ్వాడి చంద్రశేఖర్, నవనీత్, ఆలయ కమిటీ సభ్యులు, చైర్‌పర్సన్ భవాని, ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.

## కనిగిరిలో కొత్తగా ఆర్‌ఎస్‌ఆర్ సూపర్ మార్కెట్ ప్రారంభం

**కనిగిరి, జనవరి 31, ప్రభాతవార్త**

కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని 3వ వార్డులో ఫైర్ స్టేషన్ ఎదురుగా కొత్తగా ప్రారంభమైన ఆర్‌ఎస్‌ఆర్ సూపర్ మార్కెట్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కనిగిరి మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ హాజరై ప్రారంభించారు. ఈ వేడుకలో డాక్టర్ పెరుగు మురళీకృష్ణ, కౌన్సిలర్లు రామనబోయిన ప్రశాంతి శ్రీనివాసులు, దేవరాజు, దాసరి మురళీకృష్ణ, షేక్ కాశింసా, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు చింతం శ్రీనివాసులు, బొట్టు శ్రీనివాసులు, దేవకి సుబ్రహ్మణ్యం, షేక్ లతీఫ్ తదితర ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ కనిగిరి పట్టణ అభివృద్ధిలో ఇటువంటి సౌకర్యాలు ఎంతో అవసరం, ప్రజలకు నిత్యవసర వస్తువులు అందుబాటులోకి రావడం ఎంతో మేలు చేస్తుందని పేర్కొన్నారు. స్థానిక ప్రజలు ఈ సూపర్ మార్కెట్ ప్రారంభాన్ని స్వాగతించి, సరసమైన ధరలకు నాణ్యమైన ఉత్పత్తులు లభ్యమవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

## నేడు వైఎస్సార్‌సీపీ ఫీజు పోరు పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం

**కనిగిరి, జనవరి 31, ప్రభాతవార్త**



కనిగిరిలోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో ఇన్‌ఛార్జీ దద్దాల నారాయణయాదవ్ యాదవ్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 5వ తేదీన జరిగే వైఎస్సార్‌సీపీ ఫీజు పోరు కార్యక్రమానికి సంబంధించి పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం శనివావారం జరగనుంది. ఈ కార్యక్రమానికి ఎంపీపీలు, జడ్పీటీసీలు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, మండల పార్టీ అధ్యక్షులు, వివిధ విభాగాల అధ్యక్షులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హాజరై విజయవంతం చేయాలని మండల కన్వీనర్ యక్కంటి శ్రీనివాస్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు.

## చదువుకు పేదరికం అడ్డు కాదు - మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్

**కనిగిరి, జనవరి 31, ప్రభాతవార్త**



కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని మాచవరం వద్ద గల వెనుకబడిన తరగతుల బాలికల గురుకుల పాఠశాలను మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తరగతి గదులు, వసతి గృహం, వంటగది, డైనింగ్ హాల్‌ను ఆయన పరిశీలించారు. బాలికలతో కలిసి భోజనం చేసి అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో పేదరికం విద్యకు అడ్డుగా ఉండేది, కానీ ఇప్పుడు ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల వల్ల చదువుకు పేదరికం అడ్డుకాదని స్పష్టం చేశారు. వెనుకబడిన తరగతుల బాలికల కోసం ప్రభుత్వ గిరిజన, బీసీ గురుకుల పాఠశాలలు వరంగా మారాయని ఆయన అన్నారు. కనిగిరిలోని ఈ గురుకుల పాఠశాలలో ఐదో తరగతి నుంచి పదో తరగతి వరకు విద్యాబోధన ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు.

## విభజన హామీలు అమలు చేయాలి

**- విశాఖ ఉక్కును పరిరక్షించాలి - పోలవరం నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలి**

**ఒంగోలు టౌన్, జనవరి 31, ప్రభాతవార్త**



రాష్ట్ర పునర్విభజన చట్టం హామీలు అమలు చేయాలని, విశాఖ ఉక్కును పరిరక్షించాలని, పోలవరం నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సిపిఎం రాష్ట్ర మహాసభల ప్రచార జాతాలు నగరంలోకి ప్రవేశించగా పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికాయి. నెల్లూరుబస్టాండ్ వద్ద విశాఖ ఉక్కు ఉద్యమంపై రామస్వామి, సాగర్‌లాడ్జి సెంటర్‌లో పోలవరం నిర్వాసితుల అవస్థలపై రామారావు ప్రసంగించగా రాష్ట్రానికి ప్రత్యేక హోదా, విభజన చట్టం హామీలపై జాతా నాయకులు నేతాజీ, సిపిఎం జిల్లా కార్యదర్శి ఎస్‌కె మాబు కేంద్రాన్ని నిలదీశారు.

## ఫెయిల్ అయింది చంద్రబాబు కాదు జగన్‌మోహన్‌రెడ్డి


**దర్శి, జనవరి 31, ప్రభాతవార్త**



దర్శి నియోజకవర్గ శాసనసభ్యులు బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గురించి ఫెయిల్యూర్ సీఎం అని అన్నారు. ఈ మాటలను ఖండిస్తూ శుక్రవారం దర్శి టీడీపీ కార్యాలయంలో ప్రెస్ మీట్‌లో టీడీపీ నాయకులు మాట్లాడుతూ మా సీఎం చంద్రబాబునాయుడు గురించి ఆ విధంగా మాట్లాడటం సరికాదని, మీ పార్టీ అధినేత జగన్‌మోహన్‌రెడ్డి ఫెయిల్యూర్ ముఖ్యమంత్రి కాబట్టే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలు మిమ్మల్ని రాష్ట్రం వదిలి పారిపోయేలా ప్రభుత్వం రానివ్వకుండా చేశారన్నారు. ప్రపంచ దేశాలు సైతం చంద్రబాబుని అభినందిస్తుంటే మీరు విమర్శించడం సరికాదన్నారు. మా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఢిల్లీ వెళ్లి ఇతర దేశాలు వెళ్లినా ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కొరకు వెళ్లే వారు, కాపుల గురించి కాపు కార్పొరేషన్ పెట్టింది, మేము కాపులకు ప్రత్యేక లోన్స్ ఇచ్చింది. దర్శి నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ గొట్టిపాటి లక్ష్మి ఆధ్వర్యంలో గ్రామాల్లో సుమారు రూ.20కోట్లతో సిమెంట్ రోడ్లు వేయడం జరిగిందన్నారు. ప్రతి గ్రామంలో 90శాతం సబ్సిడీతో గోకులం షెడ్స్ నిర్మించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు పార్లమెంటు ఉపాధ్యక్షులు మారెళ్ళ వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు వీసీరెడ్డి, దత్తాత్రేయ, టీడీపీ నాయకులు దారం సుబ్బారావు, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు పుల్లలచెరువు సత్యనారాయణ(చిన్న), నియోజకవర్గ ఐటీడీపీ అధ్యక్షులు ఎస్‌వి రామయ్య, టీడీపీ నాయకులు తెలుగు యువత గుర్రం బాలకృష్ణ, సానే సుబ్బయ్య, కర్నా శ్రీను, ఊరిబిండి మధు బ్రదర్స్ పాల్గొన్నారు.

## ఘనంగా వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మర్పణ దినోత్సవ వేడుకలు

**సంతనూతలపాడు, జనవరి 31, ప్రభాతవార్త**



సంతనూతలపాడులోని ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో శుక్రవారం నాడు ఘనంగా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవ వేడుకలు జరిగాయి. ఆలయ అర్చకులు గూడా శివరామకృష్ణ ఆధ్వర్యంలో కన్యకా పరమేశ్వరి అమ్మవారికి కుంకుమ పూజలు నిర్వహించారు. ఆర్యవైశ్య కళ్యాణ మండపం కమిటీ ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించారు. అధిక సంఖ్యలో మహిళలు కుంకుమ పూజలలో పాల్గొన్నారు. శుక్రవారం రాత్రి ఆర్యవైశ్య మహిళలచే వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి గ్రామోత్సవం ఘనంగా నిర్వహించారు. గ్రామోత్సవంలో పాల్గొన్న మహిళలకు లక్కీ డీప్ ద్వారా చీరలను పంపిణీ చేశారు. అనంతరం అన్నప్రసాదాలను పంపిణీ చేశారు. ఆర్యవైశ్య కళ్యాణ మండపం అధ్యక్షులు వేమా మల్లేశ్వరరావు, సెక్రటరీ పబ్బిశెట్టి ఆంజనేయులు, ఉపాధ్యక్షులు ఎస్.సత్యనారాయణ, కోశాధికారి వేమా చిన్న వెంకట కృష్ణారావు, కమిటీ సభ్యులు పి.సతీష్, ఎస్‌ఫణి, సీహెచ్ బ్రహ్మయ్య ఈ వేడుకలను పర్యవేక్షించారు.



## వాడివేడీగా చీరాల మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

*- ఎమ్మెల్యే రాకతో సభ వాయిదా వేసిన మున్సిపల్ చైర్‌పర్సన్ జంజనం శ్రీనివాసరావు*

*- 31వ వార్డు కౌన్సిలర్ సల్లూరి సత్యానందను మూడు నెలలు సస్పెండ్ చేసిన చైర్మన్*

*- ఆదిపత్య పోరులో అభివృద్ధి, ప్రజా సమస్యలు పక్కన పెట్టిన వైనం*

**చీరాల టౌన్, జనవరి 31, ప్రభాతవార్త**





చీరాల మున్సిపల్ సాధారణ సమావేశం స్థానిక చీరాల మున్సిపల్ కౌన్సిల్ హాల్లో నిర్వహించడం జరిగింది. ఈ సభ ప్రారంభం నుండే వాడివేడీగా సాగింది. ఈ క్రమంలో చీరాల 31వ వార్డుకు చెందిన కౌన్సిలర్ సత్యానందను గౌరవ చైర్‌పర్సన్ మూడు నెలలు సస్పెండ్ చేస్తున్నట్లు నిర్ణయించడంతో విషయాన్ని సభలోని వైసీపీ కౌన్సిలర్ వ్యతిరేకించారు. ఈ క్రమంలో అక్కడికి చీరాల ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య కౌన్సిల్ సమావేశంలోకి రావడంతో మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు 30 నిమిషాలు సభని వాయిదా వేశారు. అనంతరం చీరాల ఎమ్మెల్యే సభలో మాట్లాడేందుకు గౌరవ చైర్‌పర్సన్ ని అవకాశం ఇవ్వమనగా తక్షణమే ఆయన సభని వాయిదా వేసి ఎమ్మెల్యే అడుగుతున్న కూడా సమాధానం చెప్పకుండా సభ నుంచి వెళ్లిపోయిన చైర్‌పర్సన్ శ్రీనివాసరావు, వైసీపీ కౌన్సిలర్లు.

### సభాపతికి ఇది మంచి పద్ధతి కాదు: ఎమ్మెల్యే కొండయ్య

చీరాల మున్సిపల్ సాధారణ సమావేశంలో గౌరవ చైర్‌పర్సన్ జంజనం శ్రీనివాసరావు వ్యవహరించిన తీరు సరైన పద్ధతి కాదని ఒక ప్రజాప్రతినిధిగా ఉంటూ ప్రజా సమస్యలపై చర్చించకుండా సభని వాయిదా వేయడం ఎటువంటి కారణం లేకుండా కౌన్సిల్ సభ్యులను సస్పెండ్ చేయడం కౌన్సిల్ సమావేశాన్ని అవమానించినట్లే అని నియోజకవర్గ ఎమ్మెల్యే వచ్చినప్పటికి ఇలా వాయిదా వేసి వెళ్ళగానే తీవ్రంగా ఖండిస్తున్నామని దీనిపై సభ్యులత మాట్లాడుతానని ఆయన మీడియాకు తెలియజేశారు.

## స్కిల్ డవలప్‌మెంట్, ఉన్నతి ఆధ్వర్యంలో ముగిసిన శిక్షణ తరగతి

**చీరాల, జనవరి 31, ప్రభాతవార్త**



చైతన్యభారతి డిగ్రీ కాలేజీలో గత నెల రోజులుగా ఏపీ ఎస్‌ఎస్ డీసీ, బెంగుళూరుకి చెందిన ఉన్నతి ఆధ్వర్యంలో యునెక్ట్స్ శిక్షణ కార్యక్రమం శుక్రవారం ముగిసింది. ఆంగ్ల భాషపై పట్టు జీవన నైపుణ్యాలు నైతిక విలువలు, ఇంటర్వ్యూలు, డిబేట్, పబ్లిక్ స్పీకింగ్, పర్సనాలిటీ డవలప్‌మెంట్, జనరల్ సైకాలజీ గురించి ఈ కార్యక్రమంలో ట్రైనర్, చేంజ్ మేకర్ కే.రామకృష్ణారెడ్డి చక్కగా వివరించారు. కళాశాల ప్రిన్సిపాల్ సోమేశ్వరరావు, ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ రాంబాబు, నాన్ టెక్నికల్ ఆఫీసర్ నాగ వెంకట్ ఈ కార్యక్రమం విద్యార్థులకు ఎంతో ఉపయోగకరం అని, ప్రతి విద్యార్థిపైన పేర్కొన్న స్కిల్ నేర్చుకుని జీవితంలో ఎంతో ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. కమ్యూనికేషన్ స్కిల్స్, లైఫ్ స్కిల్స్, అండ్ వాల్యూస్, పర్సనాలిటీ డవలప్‌మెంట్, జనరల్ సైకాలజీ ప్రతి విద్యార్థికి ఎంతో అవసరమని పి.ప్రణయ్, డిస్టిక్ స్కిల్ డవలప్‌మెంట్ ఆఫీసర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ద్వారా విద్యార్థులు ఎంతో విలువైన సమాచారం నేర్చుకున్నామని కళాశాల డైరక్టర్ సురేష్ ఉస్మాన్ తెలియజేశారు. విద్యార్థులతో మాట్లాడించారు. కార్యక్రమంలో పి.ప్రణయ్, డిస్టిక్ స్కిల్ డవలప్‌మెంట్ ఆఫీసర్(ఏపీఎస్‌ఎస్‌డీసీ), కాలేజీ ప్రిన్సిపాలన సోమేశ్వర రావు, ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ రాంబాబు, నాన్ టెక్నికల్ ఆఫీసర్ నాగ వెంకట్, ట్రైనర్ రామకృష్ణ, కళాశాల డైరక్టర్ సురేష్, ఉస్మాన్, కాలేజీ సిబ్బంది పాల్గొన్నారు.

## సర్వోదయ కాలనీలో పౌరహక్కుల దినోత్సవ కార్యక్రమం

**వేటపాలెం, జనవరి 31, ప్రభాతవార్త**



మండల రిధిలోని సర్వోదయ కాలనీలో పౌర హక్కుల దినోత్సవ కార్యక్రమాన్ని శుక్రవారం తహశీల్దార్ పి.పార్వతి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా త హశీల్దార్ మాట్లాడుతూ సమాజంలో పౌరులందరికి రాజ్యాంగం సమాన హక్కు కల్పించిందని , ప్రతి ఒక్కరూ దానిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. సరోవదయ కాలనీలో ఎస్టీ వర్గానికి చెందిన యానాదులతో ప్రత్యక్షంగా కలిసి మాట్లాడటం జరిగింది. ఈ సందర్భంగా వారికి ఉన్న సమస్యలను తెలియజేయాలని లేనిపక్షంలో అర్జీ రూపంలో కార్యాలయంలోనైనా సమర్పించాలని కోరారు. కొన్ని రోజులు క్రితం యానాదులలో ఆధార్ కార్డులు లేని వారికి బర్త్ సర్టిఫికేట్లు అందించడం జరిగిందని, వారు ఆధార్ కార్డులు తీసుకున్నారా అని విచారించడం జరిగింది. వీరిలో కొందరు నీటి సమస్యలపై ప్రశ్నించగా దాని పరిష్కారానికి చర్యలు చేపడతామన్నారు. పిల్లలను చదువుకోవడానికి స్కూల్‌కి పంపాలని విద్యతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## జంజనంకి డీసెంట్ అందజేసిన మున్సిపల్ కౌన్సిలర్లు

**చీరాల టౌన్, జనవరి 31, ప్రభాతవార్త**



కౌన్సిలర్ సల్లూరి సత్యానందం ని సస్పెండ్ చేసి, సభని వాయిదా వేయ్యటాన్ని వ్యతిరేకిస్తూ చీరాల మున్సిపల్ కౌన్సిలర్లు మున్సిపల్ చైర్‌పర్సన్ జంజనం శ్రీనివాసరావుకి డీసెంట్ అందజేశారు. ఈ సందర్భంగా చీరాల మున్సిపల్ కౌన్సిలర్లు మాట్లాడుతూ ఈ రోజు జరిగిన సమావేశంలో గౌరవ మున్సిపాలిటీ 31వ కౌన్సిలర్ సల్లూరి సత్యానందంని ఎటువంటి కారణం చెప్పకుండా అతనిపై సస్పెండ్ వేయడం, సభలో ప్రభుత్వ పథకాలకు సంబంధించిన నిర్ణయాలు తీసుకోవాల్సిన అంశాలను చర్చ జరపకుండా కౌన్సిల్ సమావేశాన్ని వాయిదా వేయడానికి తన ఏకపక్ష నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ కౌన్సిలర్ డీసెంట్ అందజేసినట్లు వారు తెలిపారు. అందజేసిన వారిలో కౌన్సిలర్లు పొత్తూరి సుబ్బయ్య, సురగాని లక్ష్మీ, సల్లూరి సత్యానందం, మించాల సాంబశివరావు, లలిత రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## కాలువలో గుర్తు తెలియని మృతదేహం

**వేటపాలెం,జనవరి 31, ప్రభాతవార్త**



మండల పరిధిలోని 216 జాతీయ రహదారిలో జంగిల్ కేఫ్ దగ్గర రోడ్డు పక్కన కాలువలో గుర్తు తెలియని మృతదేహం స్థానికులు చూసి సమాచారం ఇవ్వగా వేటపాలెం ఎస్సై వెంకటేశ్వర్లు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## సైబర్ క్రైమ్‌కు గురైన వేటపాలెం వాసి

**వేటపాలెం, జనవరి 31, ప్రభాతవార్త**



మండల వాసి అయిన హుమాయిన్ భాష ఫోన్ పే అకౌంట్ నుండి యూపీఐ ట్రాన్సాక్షన్స్ తో గురువారం రూ.97096 నగదును సైబర్ నేరగాళ్లు తన అకౌంట్ నుండి తస్కరించడం జరిగింది. ఈ సందర్భంగా భాషాపై విషయాన్ని సైబరన క్రైమ్‌లో ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. వాట్సప్ మాధ్యమాల ద్వారా తనకు వచ్చిన యాప్‌ను టచ్ చేయడంతో ఫోన్ హ్యాకర్ చేతిలోకి వెళ్లి నగదు పోగొట్టుకోవడం జరిగిందన్నారు. వాట్సప్ మాధ్యమాల ద్వారా వచ్చిన యాప్‌లను ఎవరు ఇన్‌స్టాల్ చేసుకోవద్దని, ఇలా చేయడం వల్ల ఫోన్ హ్యాకర్ చేతిలోకి వెళ్తుందని తద్వారా మనకు తెలియకుండానే భారీ స్థాయిలో నష్టం జరిగే అవకాశం ఉందని, అందరూ జాగ్రత్త వహించాలని తెలిపారు. దీనిపై 1930 కు ఫిర్యాదు చేయడం జరిగిందని, దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారన్నారు.

## నాదెండ్ల ఆధ్వర్యంలో టీడీపీలో 400 కుటుంబాలు చేరిక

**- కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య**

**చీరాల, ప్రభాతవార్త**



చీరాల మండలం మాజీ ఎంపీపీ నాదెండ్ల కోటేశ్వరరావు ఆధ్వర్యంలో తోటవారిపాలెం గ్రామస్తులు 400 కుటుంబాలు ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య సమక్షంలో శుక్రవారం చేరారు. స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య వారికి పార్టీ కండువా కప్పి సాదరణంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తూ మరో వైపు లబ్దిదారులందరికి సంక్షేమ పథకాలు అందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు సిద్ది బుచ్చియ్య, పలువురు నాయకులు పాల్గొన్నారు.

### జాతీయ నాస్తిక మేళాకు తరలిరావాలి - ఓపిడిఆర్ సుధాకర్ పిలుపు

**ఒంగోలు టౌన్, జనవరి 31, ప్రభాతవార్త**

జాతీయ నాస్తిక మేళా కరపత్రాలను మంచి పుస్తకం వద్ద ఓపిడిఆర్ రాష్ట్ర అధ్యక్షులు చావలి సుధాకర్ ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రత్యామ్నాయం చూపితేనే వ్యవస్థ పరిణతి చెందుతుందన్న లక్ష్యంతో గుంటూరు జిల్లా నిడమర్రులో ఫిబ్రవరి 8,9 తేదీలలో నాస్తిక మేళా జరుగుతున్నదని, ప్రజాస్వామిక వాదులు, సామాజిక కార్యకర్తలు తరలివచ్చి జయప్రదం చేయాలన్నారు.

## మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం

**దర్శి, జనవరి 31, ప్రభాతవార్త**



దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య ఆధ్వర్యంలో సాధారణ కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మున్సిపాలిటీలోని పలు అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. ప్రధానంగా పట్టణంలోని ఎన్టీఆర్ పల్లెవనం పార్కును అభివృద్ధి చేసే విధంగా ప్రణాళిక రూపొందించామని ఫారెస్ట్ ఆదీనంలో ఉన్న పార్కును మున్సిపాలిటీకి అప్పగించే విధంగా ప్రతిపాదన పంపి ఉన్నామని ప్రతిపాదన వచ్చిన అనంతరం పార్కును అభివృద్ధి చేసే విధంగా ప్రణాళికను రూపొందించామని అలానే పలు వార్డులలో సీసీ రోడ్లు సైడ్‌కాలువలు మంచినీటి కుళాయిలను ఏర్పాటు చేసేందుకు కౌన్సిల్ ఆమోదించినట్లు మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య అన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమీషనర్ ఉమామహేశ్వరరావు, మున్సిపల్ ఏఈ శ్రీనివాస్, కౌన్సిలర్లు కోఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

## వాహనదారులు హెల్మెట్ ధరించాలి - దర్శి ఎంవీఐ రవికుమార్

**దర్శి, జనవరి 31, ప్రభాతవార్త**




వాహనాలు నడిపే వాహనదారులు ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని దర్శి ఎంవీఐ రవికుమార్ అన్నారు. ఈ సందర్భంగా రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా బ్రేకింగ్ ఇన్‌స్పెక్టర్ , వాహనదారులతో టూ వీలర్ బైక్ నడుపుతూ హెల్మెట్ ధరించి నడపాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా టూ వీలర్స్ ర్యాలీ ఆఫీస్ నుండి గడియార స్తంబం వరకు పెట్టడం జరిగింది. రహదారి భద్రతపై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలి టూ వీలర్ డ్రైవింగ్ చేసేవాళ్లు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి అతి వేగం ప్రమాదకరం. హెల్మెట్ ధారణ ప్రాణానికి రక్షణ. సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయకూడదన్నారు. అలాగే మద్యం సేవించి వాహనం నడపకూడదన్నారు. వాహనం నడుపు వారికి డ్రైవింగ్ లైసెన్స్ ఉండవలెనన్నారు. ట్రాఫిక్ నిబంధనలు ప్రతి ఒక్కరూ పాటించాన్నారు. కార్యక్రమంలో వాహనదారులు, రవాణా సిబ్బంది పాల్గొన్నారు.

## మెగా డీఎస్సీ వెంటనే ప్రకటించాలి

**దర్శి, జనవరి 31, ప్రభాతవార్త**




రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను వెంటనే భర్తీ చేసే విధంగా మెగా డీఎస్సీని ప్రకటించాలని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆర్.కరుణానిధి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏఐవైఎఫ్ రాష్ట్రన మహాసభల గోడపత్రికలను శుక్రవారం స్థానిక గుజ్జుల సరళాదేవి భవన్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు కరుణానిధి మాట్లాడుతూ రాష్ట్రంలో నిరుద్యోగం విలయతాండవం చేస్తుందన్నారు. ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని ఆయన కోరారు. ఫిబ్రవరి 6నుంచి 9వ తేదీ వరకు శ్రీకాకుళంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర మహాసభలు జరుగుతున్నాయని ఈ మహాసభలలో రాష్ట్ర వ్యాప్తంగా నిరుద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు, వాటి పరిష్కారాల పైన ఆలోచన చేసి ఉద్యమ కార్యచరణ రూపొందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు సన్నెబోయిన రామాంజి యాదవ్, శ్రీను, అభిషేక్, వీరయ్య చౌదరి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## 80 పశువులకు వైద్య పరీక్షలు

**దర్శి, జనవరి 31, ప్రభాతవార్త**



మండలంలోని వెంకటాచలపుణ్యక్షేత్రమైన శ్రీ లక్ష్మీ పద్మావతి సమేత వెంకటేశ్వర దేవాలయ ప్రాంగణంలోని గోశాలలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఎగ్జిక్యూటీవ్ మెంబర్, మానవత స్వచ్ఛంద సేవా సంస్థ కన్వీనర్ కపురం శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో పశువైద్యశిబిరాన్ని శుక్రవారం జరిగింది. వైద్యశిబిరాన్ని మానవత స్వచ్ఛంద సేవా సంస్థ కన్వీనర్ కపురం శ్రీనివాసరెడ్డి ఈ శిబిరాన్ని ప్రారంభించారు. ఈ శిబిరానికి బొట్లపాలెం పశువైద్యాధికారి డాక్టర్ ఎం.బసవయ్య పాల్గొని 80 ఆవులకు, దూడలకు పరీక్షలు నిర్వహించారు. నట్టల నివారణకు, గర్భకోశ వ్యాధులకు మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎం.బసవయ్య, పశువైద్య శాల సిబ్బంది పాల్గొన్నారు.

## కాకి స్వర్ణలతకు పౌరసన్మానం

**నాగులుప్పలపాడు, జనవరి 31, ప్రభాతవార్త**



మండలంలోని ఈదుమూడి గ్రామ జడ్పీహెచ్‌ఎస్‌లో దక్షిణ భారతదేశంలోని 6 రాష్ట్రాల నుండి ప్రాతినిధ్యం వహించిన సైన్స్ ఫెయిర్-2025 లో మన రాష్ట్రం నుండి కాకి స్వర్ణలత ఎస్‌ఏపీఎస్ నేషనల్ లెవల్‌లో స్పెషల్ ప్రైజ్ పొందిన సందర్భంగా గ్రామ పెద్దలు, స్కూల్ దాతలు కలిసి పౌరసన్మానం నిర్వహించారు. ఆమె పాఠశాలలో 8సంవత్సరాలు పని చేసి గ్రామాన్ని, స్కూల్ అభివృద్ధికి, ఎంతో దోహదం చేశారని మెచ్చుకున్నారు. ఈసందర్భంగా కూనం పూర్ణయ్య, కూనం చిన్న వీరయ్య, ఆళ్ళ ప్రేమ్‌చంద్, కూనం వెంకటరావు, ప్రధానోపాధ్యాయులు పోతూరి శంకరరావు, ఇతర ఉపాధ్యాయులు సిబ్బంది మాట్లాడారు.

## బైక్ దొంగలు హల్‌చల్

**నాగులుప్పలపాడు, జనవరి 31, ప్రభాతవార్త**

మండల కేంద్రమైన నాగులుప్పలపాడు గ్రామంలో ఇంటిముందు ఉంచిని బైకులు గుర్తుతెలియని వ్యక్తులు అప్పగించినట్లు మున్నంగి శ్రీనివాసరావు శుక్రవారం నాడు నాగులుప్పలపాడు ఎస్సై బి.శ్రీకాంత్‌కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు అందించారు. దీంతో పోలీసులు విచారణ సాగిస్తున్నట్లు తెలిపారు.

## నీటి వనరులపై అధికారులతో సమీక్షించిన మంత్రి డోలా

**టంగుటూరు, జనవరి 31, ప్రభాతవార్త**



జిల్లాలో ఉన్న నీటి వనరులను సమర్థంగా వినియోగించుకోవడంపై దృష్టి సారించాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి చెప్పారు. ఈ వియంపై సంబంధిత అధికారులతో శుక్రవారం నాయుడుపాలెంలోని తన నివాసంలో మంత్రి చర్చించారు. సంగమేశ్వరం ప్రాజెక్టు నిర్మాణ పనుల పురోగతి, ఆ ప్రాజెక్టును పూర్తి చేయడానికి అవసమైన బడ్జెట్‌పై అధికారులతో మాట్లాడారు. ముసి, పాలేరు నదిలో నీళ్లు వృద్దాగా సముద్రం పాలు కాకుండా అవసరమైన చోట చెక్ డ్యాములు నిర్మించే విషయాన్ని కూడా పరిశీలించాలని అధికారులకు ఆయన చెప్పారు. అదే విధంగా ఒంగోలు బ్రాంచ్ కెనాల్ 14వ మైలు వద్ద ఎస్కేప్ షట్టర్ మరమ్మత్తు పనులపైన మంత్రి ఆరా తీశారు. తక్షణమే చేపట్టాల్సిన పనులు, దీర్ఘకాలిక అవసరాలను దృష్టలో పెట్టుకుని బడ్జెట్ అంచనాలపై అధికారులతో చర్చించారు. ఇరిగేషన్ ఎస్ఈ వరలక్ష్మీ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ముగిసిన రోడ్డు భద్రత వారోత్సవాలు

**- మత్తు మందుకు బానిసలు కాకండి - డీఎస్పీ**

**టంగుటూరు, జనవరి 31, ప్రభాతవార్త**



మండల కేంద్రమైన టంగుటూరులోని టోల్ ప్లాజా వద్ద 36వ జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాయపాటి శ్రీనివాసరావు విచ్చేసి రోడ్డు భద్రత విషయాల విషయంలో అప్రమత్తంగా ఉండాలి, హెల్మెట్ ధరించినట్లయితే ప్రమాదాలు జరిగినప్పుడు కొంత వరకు తలసేఫ్టిగా ఉండి ప్రాణాలతో బయటపడవచ్చని అన్నారు. గంజాయి మత్తు మందులకు పిల్లలు అలవాటు పడకుండా చూడాల్సిన బాధ్యత తల్లిదండ్రులు వారి కదలికలు గమనించాలన్నారు. టంగుటూరు బస్టాండ్ సెంట్ నుండి టోల్‌ప్లాజా వరకు బైక్ ర్యాలీ నిర్వహించి డీఎస్పీ ప్రారంభించి ప్రజల్లోకి ఎక్కువగా హెల్మెట్ ధరించుకునే విధంగా వాహనదారులకు తెలియజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు డైరక్టర్ శివకుమార్, నేషనల్ జాతీయ రహదారి 16 నెంబర్ ప్రాజెక్టు డైరక్టం విద్యాసాగర్, సింగరాయకొండ సీఐ హజరత్తయ్య, టంగుటూరు ఎస్సై నాగమల్లేశ్వరరావు పాల్గొన్నారు.

# ఒకరోజు వాహనసేవలకు సిద్ధం !



**తిరుమల,జనవరి 31ప్రభాతవార్తప్రతినిధి:** రానున్న మంగళవారం రధసప్తమి పర్వదినం సందర్భంగా ఒకేరోజు ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఉత్సవమూర్తి మలయప్పస్వామి ఏడువాహనాలపై ఊరేగనున్నారు. ఉదయం 5.30గంటల నుండి రాత్రి 8గంటల వరకు జరిగే ఈ వేడుకలకు 2లక్షలమందికిపైగా భక్తులు తరలివస్తారని అంచనావేసి తదనుగుణంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పటిష్ట ఏర్పాట్లపై శుక్రవారం ఉదయం తిరుమల అన్నమయ్యభవనంలో టిటిడి పాలకమండలి ఛైర్మన్ బిఆర్‌నాయుడు అధ్యక్షతన అత్యవసర సమావేశం జరిగింది. టిటిడి బోర్డుసభ్యులు, టిటిడి ఇఒ జె.శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, జెఇఒ వీరబ్రహ్మం, ఇన్‌ఛార్జి సివిఎస్‌ఒ మణికంఠచందోలు,టిటిడి సిపిఆర్‌ఒ డాక్టర్ తలారిరవి తదితర అధికారులతో గంటన్నరకుగాపై సమీక్షించారు. అనంతరం ఛైర్మన్ నాయుడు వివరాలను మీడియాప్రతినిధులకు వెల్లడించారు. ఫిబ్రవరి 4వతేదీ రానున్న మంగళవారం సూర్యజయంతి పర్వదినం పురస్కరించుకుని మలయప్పస్వామి ఉత్సవమూర్తి ఉదయం 5.30గంటలకు తోలివాహనసేవగా సూర్యప్రభపై ఆలయమాఢవీధుల్లో ఊరేగనున్నారు. ఆ రోజు ఉదయం 6.44గంటలకు సూర్యోదయం కానున్నందున సూర్యకిరణాలు స్వామివారిపై ప్రసరిస్తాయన్నారు. అనంతరం ఉదయం 9గంటలకు చిన్నశేషవాహనం ఇలా రాత్రి 8గంటలకు చంద్రప్రభవాహన సేవలు ఉంటాయన్నారు. గత అనుభవాల దృష్ట్యా భక్తులకు ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేపడుతున్నట్లు తెలిపారు. మాఢవీధుల్లోని గ్యాలరీల్లో పోలీసులు, శ్రీవారిసేవకులు, ఎస్‌పిఎఫ్, ఆక్టోపస్, విజిలెన్స్ బలగాలు భద్రతాపరంగా, సేవలకు సిద్దంగా ఉంటారన్నారు. దాదాపు 3లక్షలమంది లోపు భక్తులు రావచ్చని అంచనాతో అన్ని ఏర్పాట్లు తీసుకున్నామన్నారు. ఆలయం ముందు, మాఢవీధుల్లో గ్యాలరీలు, జర్మన్‌షెడ్లను ఏర్పాటుచేశారు. ఉదయం నుండి రాత్రి వరకు నిరంతరాయంగా భక్తులకు అన్నప్రసాదాలు, తాగునీరు. టీ,కాఫీ,పాలు అందించేలా శ్రీవారిసేవకులు, టిటిడి ఉద్యోగులనునియవిస్తున్నా మన్నారు. తిరుమలలో ట్రాఫిక్‌కు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నారని, అదనపు పార్కింగ్ ప్రదేశాలకు సూచిక బోర్డులు ఏర్పాటుచేస్తున్నారు. భక్తులకు ఉదయం నుండిరాత్రి వరకు చలికి, ఎండకు ఇబ్బందులు కలగకుండా మాఢవీధుల్లో అవసరమైన చర్యలు తీసుకున్నారు. 8లక్షల లడ్డూలు అదనంగా నిల్వఉంచడం జరుగుతుందన్నారు.

**- సీనియర్ అధికారులతో మాడవీధుల్లో పర్యవేక్షణ**
**- సమన్వయంతో మెరుగైన భద్రతా ఏర్పాట్లు**
**- అత్యవసర సమావేశంలో టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు**

**- 4న అన్ని దర్శనాలు రద్దు:** 4వతేదీ మంగళవారం అన్ని ఆర్జితసేవలు, ఇతర ప్రత్యేక దర్శనాలు, సిఫార్సు దర్శనాలు, బ్రేక్ దర్శనాలు పూర్తిగా రద్దుచేశామని ఛైర్మన్ బిఆర్‌నాయుడు తెలిపారు. ఆ రోజు ఉదయం ప్రోటోకాల్ పరిధిలోని ప్రముఖులకు మాత్రమే బ్రేక్ దర్శనం ఉంటుంది. వృద్ధులు, దివ్యాంగులు, చంటిపిల్లల తల్లిదండ్రులకు ప్రత్యేక దర్శనాలు రద్దుచేశారు. తిరుమలకు అశేష సంఖ్యలో విచ్చేసే భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఫిబ్రవరి 3వతేదీ నుండి 5వరకు తిరుపతిలోని కౌంటర్లలో ఆఫ్‌లైన్‌లో సర్వదర్శనం టైమ్‌స్లాట్ టోకెన్ల జారీని నిలుపుదలచేశారు. తిరుమలలో ఎల్ఇడి స్క్రీన్లు ఏర్పాటుచేసి వాహనసేవలను ప్రత్యక్షప్రసారం చేస్తామన్నారు. ఎప్పటికప్పుడు భక్తులకు సమాచారం అందించేందుకు పబ్లిక్ అడ్రసింగ్ విధానం కూడా అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు.

**- ఉదయం నుండి రాత్రి వరకు వాహనసేవలు:** 4వతేదీ ఉదయం 5.30గంటలకు తొలివాహనంగా సూర్యప్రభవాహనం మొదలై ఉదయం 8గంటల వరకు మాఢవీధుల్లో ఊరేగనుంది. ఉదయం 9గంటల నుండి 10గంటల వరకు చిన్నశేషవాహనం, ఉదయం 11గంటల నుండి మధ్యాహ్నం 12గంటల వరకు గరుడవాహనం, మధ్యాహ్నం 1నుండి 2గంటల వరకు హనుమంతవాహనం, మధ్యాహ్నం 2గంటల నుండి 3గంటల వరకు చక్రస్నానమహోత్సవం, సాయంత్రం 4గంటల నుండి 5గంటల వరకు కల్పవృక్షవాహనం, సాయంత్రం 6గంటల నుండి 7గంటల వరకు సర్వభూపాల వాహనం, రాత్రి 8గంటల నుండి 9గంటల వరకు చంద్రప్రభవాహనసేవ చివరగా ముగుస్తుంది.

**- పుష్కరిణిలో పటిష్ట భద్రత:** ఏడువాహనసేవల్లో భాగంగా 4వతేదీ మధ్యాహ్నం చక్రస్నానం జరుగుతుంది. పుష్కరిణిలో భక్తులు పెద్దసంఖ్యలో పవిత్ర స్నానాలాచరించే అవకాశం ఉడంటంతో ఎన్‌డిఆర్ఎఫ్, గజ ఈత గాళ్ళను సిద్దంగా ఉంచడం జరుగుతుందని ఇఒ శ్యామలరావు తెలిపారు.



## డా.ప్రభావతికి సుప్రీంలో ఊరట

### డి.స్పీకర్ రఘురామకృష్ణరాజు కస్టోడియల్ టార్చర్ కేసు

**విజయవాడ,జనవరి31,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ శాసనసభ ప్రస్తుత డిప్యూటీ స్పీకర్, ఎంపీగా ఉన్న సమయంలో రఘురామకృష్ణరాజు కస్టోడియల్ టార్చర్ కేసులో డాక్టర్ ప్రభావతికి సుప్రీంకోర్టులో ఊరట లభించింది. హైకోర్టు తీర్పుపై సుప్రీం ధర్మాసనం స్టే విధించింది. అయితే విచారణకు సహకరించాలని ప్రభావతిని ఆదేశించింది. ఈ కేసులో నిందితురాలిగా ఉన్న ప్రభావతికి ముందస్తు బెయిల్ ఇచ్చేందుకు ఏపీ హైకోర్టు నిరాకరించింది. కేసు విచాణ దశలో ఉన్నందున ఆమె దాఖలు చేసిన యాంటిసిపేటరీ బెయిల్‌ను మంజూరు చేయడానికి హైకోర్టు తిరస్కరించింది. అంతకు ముందు గుంటూరు జిల్లా కోర్టుకు ఆమె ముందుస్తు బెయిల్ పిటిషన్ తోసిపుచ్చింది. ఈ నేపథ్యంలో హైకోర్టు తీర్పును సుప్రీంకోర్టులో ఆమె సవాల్ చేశారు. ప్రభావతి పిటిషన్ ను జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతా ధర్మాసనం విచారించింది. రఘురామ ఈ కేసులో కెవియట్ పిటిషన్ దాఖలు చేసారు. ఈ కేసులో తన వాదనలు వినాలను ఆయన తన న్యాయవాది ద్వారా కోర్టును అభ్యర్ధించారు. వీటిని పరిశీలించిన ధర్మాసనం ప్రతివాదులకు నోటీసులు జారీ చేసింది. రెండు వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించింది. ఆ తర్వాత 2 వారాల్లో రిజాయిండర్ దాఖలు చేయాలని పిటిషనర్‌ను ఆదేశించింది. విచారణకు డాక్టర్ ప్రభావతి హాజరుకావాలని సుప్రీంకోర్టు స్పష్టమైన ఆదేశాలిచ్చింది. తదుపరి ఉత్తర్వుల వరకు హైకోర్టు ఆదేశాలపై స్టే ఇచ్చిన ధర్మాసనం, 4 వారాలకు విచారణను వాయిదా వేసింది. రఘురామకృష్ణరాజు కస్టోడియల్ టార్చర్ కేసులో ఏ5గా ప్రభావతి ఉన్నారు.

# తిరుమల సమాచారం

## ఎస్వీఅన్నప్రసాదం ట్రస్ట్‌కు భారీ విరాళం



**తిరుమల,జనవరి 31ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామిపై భక్తివిశ్వాసాలతో దాత లు పలు పథకాలు, ట్రస్ట్‌లకు భారీమొత్తంలో విరాళాలను అందిస్తున్నారు. శుక్రవారం ఉదయం తమిళనాడు చెన్నైకి చెందిన క్యాపిటల్ కంపెనీ ఎండి,సిఇఒ వెంకటేశ్ కన్నప్పన్ టిటిడి ఎస్వీ అన్నప్రసాదం ట్రస్ట్‌కు ఒకకోటి రూపాయలు విరాళాల డిడిని టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరికి అందజేశారు.

## తొక్కిసలాట ఘటనలో గాయపడిన బాధితురాలికి పరిహారం అందజేత



**తిరుమల,జనవరి 31ప్రభాతవార్త ప్రతినిధి:** పదిరోజుల వైకుంఠ ద్వార దర్శనానికి వచ్చి తిరుపతిలో 8వతేదీ జరిగిన తొక్కిసలాటలో గాయపడి కోలుకున్న బాధితురాలికి టిటిడి ఆర్థిక పరిహారాన్ని అందజేసింది. కడపజిల్లా వీరనాయనపల్లి మండలం సర్వరాజుపేటకాలనీకి చెందిన జి.శైలజ 8వతేదీ జరిగిన తొక్కిసలాటలో గాయపడింది. వైద్యచికిత్సలనంతరం కోలుకుంది. ఆమెకు శుక్రవారం తిరుమలలో జరిగిన పాలకమండలి సమావేశానికి ముందు క్యాంపు కార్యాలయంలో టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు ,బోర్డుసభ్యులు జ్యోతులనెహ్రూ, శాంతారాం 2లక్షల రూపాయలు డిడిని ఆమెకు అందజేశారు.

## అసౌకర్యం లేకుండా సాఫీగా ప్రవేశనిష్క్రమణ మార్గాలు

### - భక్తులకు సౌకర్యవంతంగా ఏర్పాట్లు



**తిరుమల,జనవరి 31ప్రభాత వార్తప్రతి నిధి:** సూర్య జయంతి పర్వదినం ఫిబ్రవరి 4వతేదీ రానున్న మంగళ వారం రథసప్తమిన ఏడువాహనాలపై ఏడుకొండలస్వామి భక్తులకు కటాక్షించనున్నారు. ఈ నేపథ్యంలో మంగళవారం ఉదయం నుండి రాత్రి వరకు ఆలయ మాఢవీధుల్లో ఏడువాహనాల వీక్షణకు 3లక్షల మంది భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున గ్యాలరీల్లోకి సాఫీగా ప్రవేశించేలా ,తిరిగి వెలుపలకు వెళ్ళేలా ప్రవేశ,నిష్క్రమణ మార్గాలు ఏర్పాటుచేయడం జరిగింది. మాఢవీధుల్లో అత్యాధునిక సౌకర్యాలతో జర్మన్‌షెడ్లు నిర్మించారు. అందులో అత్యవసర మరుగుదొడ్లు సదుపాయం, అగ్నిమాపక నివారణ పరికరాలు, పోలీసు,విజిలెన్స్, ఆక్టోపస్, ఎస్‌పిఎఫ్ బలగాలతో భద్రతను పర్యవేక్షిస్తారు. మాఢవీధుల్లోని గ్యాలరీల్లో 1.25లక్షలమంది భక్తులు వేచివుండే అవకాశం ఉంది.

వీరందరినీ మంగళవారం వేకువజాము నుండే మాఢవీధుల్లోని గ్యాలరీల్లోకి అనుమతించడం, నిష్క్రమణ ద్వారాలు ,అత్యవసరగేట్లను శుక్రవారం మధ్యాహ్నం టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, బోర్డు సభ్యులు భానుప్రకాశ్‌రెడ్డి, నర్సిరెడ్డి,పనబాకలక్ష్మి, జ్యోతులనెహ్రూ, ఆనంద్‌సాయి. ఎంఎస్‌రాజు, శాంతారామ్, నరేశ్, టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ వెంకయ్యచౌదరి, సివిఎస్‌ఒ మణికంఠచందోలు, సిపిఆర్‌ఒ డాక్టర్ తలారి రవి, సిఎస్‌ఒలు ఎస్టీవిరామ్‌కుమార్, సురేంద్రతో కలసి తనిఖీ చేశారు. గత అనుభవాలను, అపశృతులు,విషాదఘటనలను దృష్టిలో ఉంచుకుని రథసప్తమికి పటిష్టంగా ఏర్పాట్లు చేయడంతోబాటు భక్తుల నియంత్రణపై సమన్వయంతో వ్యవహరించాలని ఆదేశించారు. భక్తులు గ్యాలరీల్లోకి చేరుకున్న తరువాత నిరంతరాయంగా అన్నప్రసాదాలు, తాగునీరు, టీ,కాఫీ పంపిణీ, మరుగుదోడ్లు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. గ్యాలరీల్లో నిరంతరం పర్యవేక్షణ ఉండాలని ఛైర్మన్ నాయుడు అధికారులను ఆదేశించారు.

# 'న భూతో నభవిష్యత్' అన్నట్లుగా శివరాత్రి ఉత్సవాలు

## ముగ్గురు మంత్రులతో సమీక్ష - దక్షిణ భారత్ సిఎంలకు ఆహ్వానం: ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి



**శ్రీకాళహస్తి,జనవరి 31 ప్రభాతవార్త** శ్రీకాళ హస్తీశ్వరుని శివరాత్రి బ్రహ్మోత్సవాలు - న భూతో నభ విష్యత్తు' అన్నట్లుగా నిర్వహించ నున్నామని ఎంఎల్ఏ వెల్లడించారు. ఇక్కడి పంచాయతీరాజ్ అతిధి గృహంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఐదేళ్ళ పాటు రహస్యంగా కొట్లు వెచ్చించి నిర్వహించిన శివరాత్రి బ్రహ్మోత్సవాల్లో అవకతవకలు,అవినీతి చోటు చేసుకుందన్నారు. కానీ ఈ ఏడాది ఓ వైపు అభివృద్ధి మరో వైపు శివరాత్రిని జవాబుదారితనం పారదర్శకతతో నిర్వహించుటకు అధికారులను పరుగులు తీయిస్తున్నామన్నారు. శనివారం జిల్లా ఇన్‌చార్జి, రెవెన్యూశాఖమంత్రి సత్యకుమార్, దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డిలు విచ్చేస్తున్నారని అంతే కాకుండా శివరాత్రిపై సమీక్ష నిర్వహిస్తామన్నారు. నలుగురు సిఎంలు అయిన నారాచంద్రబాబు నాయుడు, తెలంగాణా సిఎం రేవంత్‌రెడ్డి, తమిళనాడు సిఎం స్టాలిన్, మహారాష్ట్ర సిఎంలను ప్రత్యేకంగా కలవడంతో పాటు కేంద్రంలో ప్రధాని మోడీ, అమిత్‌షా, ఇతర మంత్రులను ప్రత్యేకంగా కలసి శివరాత్రులకు ఆహ్వానించడంతో పాటు సినీనటుడు అమితా బచ్చన్, చిరంజీవి, నాగార్జున, వెంకటేష్‌లను ఆహ్వానిస్తామన్నారు. శివరాత్రికి రూ.500 టిక్కెట్టులను రూ.200లకు స్థానికులకు ఇస్తామన్నారు. రెండు రోజులు స్థానికులకు ఆధార్‌కార్డుతో ఉచిత దర్శనం కల్పించనున్నా మన్నారు. నారాలోకేష్ ఇచ్చిన మాట ప్రకారం వాట్సాప్ ఈగవర్నెస్ అందుబాటులోకి తెచ్చి ఇందులో 161 సేవలు అందుబాటులో ఉంటాయన్నారు. శివరాత్రికి ఇప్పటికే ముంబాయి, డిల్లీనుంచి లైటింగ్‌లు తెప్పిం చామని హైదరాబాదు నుంచి పూలడెకరేషన్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. 1వ గేటు నుంచి రూ.200 టిక్కెట్లు పొందిన భక్తులు, 3వ గేటు నుంచి రూ.500 టిక్కెట్లు తీసుకున్న భక్తులు, 4వ గేటు నుంచి విఐపిలకు ప్రత్యేకంగా క్యూలైన్లు ఏర్పాటు చేశామన్నారు. విఐపిలతో పాటు నలుగురికి మాత్రమే అనుమతి ఉంటుందన్నారు. వృద్దులు, చిన్నారుల తల్లిదండ్రులు రూ.200 టిక్కెట్లు తీసుకున్నా వారిని రూ.500లుతో పంపిస్తామన్నారు.

**వ్యవసాయానికి ప్రాధాన్యత:ప్రాజెక్టుల పూర్తికి చర్యలు:** శ్రీకాళహస్తి నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేసే ఎస్ఎస్‌కెనాల్‌పూర్తి, మల్లెమడుగు, స్కిట్‌లు మూడు సంవత్సరాల్లో అందుబాటులోకి వస్తాయన్నారు. బెల్ ప్రాజెక్టులు అమలు చేయడమే లక్ష్యం అన్నారు. గ్రామాల్లో స్మశానాలకు దారులు ఏర్పాటు చేసి అక్కడ బోరు, ప్రహరీగోడ అందబాటులోకి తెస్తామన్నారు. రూ.22లక్షలతో కళ్ళిపూడి వద్ద ఉన్న తెలుగుగంగ కాలువపై బ్రిడ్జి ఏర్పాటు చేస్తామన్నారు. మరో రెండు మూడు రోజుల్లో ఇందుకు టెండర్లు పిలుస్తామన్నారు. శివం టు శివం రోడ్డుకు త్వరలోనే టెంకాయకొడుతామన్నారు. చకచకా శివరాత్రి పనులు చేస్తున్నామన్నారు.

## మంత్రి నాదెండ్ల మనోహర్‌ను కలిసిన సివిల్ సప్లై కమిషనర్ సౌరభ్ గౌర్ ఐఎఎస్

**విజయవాడ జనవరి 31 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సివిల్ సప్లై కమిషనర్‌గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన సౌరభ్ గౌర్ ఆహార పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్‌ను కలిశారు. ఈ సమావేశంలో సచివాలయంలోని రెండో బ్లాక్‌లో ఉన్న మంత్రి కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్రంలోని పౌరసరఫరాల వ్యవస్థను మరింత సమర్ధవంతంగా నిర్వహించడం నాణ్యమైన సేవలను ప్రజలకు చేరువ చేయడం వంటి అంశాలపై చర్చించారు. మంత్రి నాదెండ్ల మనోహర్, ప్రజలకు నాణ్యమైన మరియు పారదర్శక సేవలు అందించేందుకు పాలనలో సమర్ధతను పెంచాలని సూచించారు. కమిషనర్ సౌరబ్ గౌర్ ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తామని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## సీమలో రైల్వే జిఎం విస్తృత తనిఖీలు



సీమలో విస్తృత తనిఖీలు నిర్వహిస్తున్న రైల్వే జీఎం జైన్

**గుంతకల్లు రైల్వే,జనవరి 31,ప్రభాత వార్త** దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్ గుంతకల్లు రైల్వే డివిజన్‌లో రాయలసీమ జిల్లాలలో విస్తృత తనిఖీలు నిర్వహించారు. వార్షిక తనిఖీలలో భాగంగా ముందుగా నిర్ణయించిన కార్యక్రమం ప్రకారం గుంతకల్లు డిఆర్ఎం చంద్రశేఖర్ గుప్తాతో పాటు జోన్,డివిజన్‌కు చెందిన సంబంధిత ఉన్నతాధికారులతో కలిసి ఆయన తిరుపతి,తిరుచానూరు,రాజంపేట,కడప రైల్వే స్టేషన్లను తనిఖీ చేశారు. తిరుచానూరులో రైల్వే సిబ్బంది సౌకర్యార్థం నిర్మిస్తున్న రైల్వే కళ్యాణ్ మండపాన్ని ఆయన శంకుస్థాపన చేశారు. పలుచోట్ల రైలు మార్గాన్ని పరిశీలించారు. అనంతరం గుంతకల్లు చేరుకొని సంబంధిత ఉన్నతాధికారులతో అభివృద్ధి పనులపై సమీక్షించి ఆర్థిక సంవత్సరం ముగింపుకు మరో రెండు మాసాలే ఉన్నందున నిర్ధేశిత లక్ష్యసాధనకు కృషి చేయాలన్నారు. అదనపు డిఆర్ఎం సుధాకర్,ఆయా విభాగాలకు చెందిన సంబంధిత ఉన్నతాధికారులు శ్రీనివాస్, మనోజ్, శ్రావణ్‌కుమార్, మురళీకృష్ణ,రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## క్షతగాత్రులకు సాయం అందించేవారికి.. నగదు బహుమతులు

### - మంత్రి సత్యకుమార్ యాదవ్

**తిరుపతి హెల్త్, జనవరి 31 ప్రభాతవార్త :** క్షతగాత్రులకు సాయం అందించే వారికి నగదు బహుమతులు అందజేయనున్నట్లు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. రహదారి భద్రతా మాసోత్సవాల్లో భాగంగా శుక్రవారం స్విమ్స్ సర్కిల్‌లో జిల్లా రవాణాశాఖాధికారి కొర్రపాటి మురళీ మోహన్ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బాలకృష్ణ నాయక్, మోటార్ వాహనాల తనిఖీ అధికారి అతికానాజ్, రహదారి భద్రతా విభాగ వైద్యురాలు డాక్టర్ పూజవాణి ఉపాధ్యాయ గుడ్ సమారిటన్ ప్రచార కార్యక్రమం నిర్వహించారు. రహదారి ప్రమాదాలు జరిగినపుడు క్షతగాత్రులని తక్షణమే వైద్యశాలకు తరలించే ప్రక్రియలో సహాయ పడే ఒక మంచి సమారిటన్‌ను గుర్తించి వారికి ప్రోత్సాహకంగా బహుమతి రూపంలో రూ. 5వేలు నగదులో పాటు ప్రశంసా పత్రాన్ని ఇవ్వడం జరుగుతుందని, ఈ సందర్భంగా జిల్లా వైద్య శాఖ అధికారి తెలియజేశారు. అంతే కాకుండా వారికి పోలీస్, న్యాయం సాయం అందిస్తామని మోటార్ వాహనాల తనిఖీ అధికారి అతికా నాజ్ అన్నారు. వైద్యురాలు పూజా వాణి జయరాం మాట్లాడుతూ రోడ్డు ప్రమాదం జరిగిన మొదట గంట అంటే గోల్డ్ అవర్‌లోపు బాధితులకి సరైన వైద్య చికిత్స అందితే ప్రాణాలు కాపాడవచ్చునన్నారు. ఈ సందర్భంగా పాత మెటర్నటీ ఆస్పత్రి నుంచి స్విమ్స్ ఆస్పత్రి వరకు జిల్లా ప్రధాన వైద్య ఆరోగ్యశాఖాధికారి కార్యాలయ సిబ్బందితో ప్రచార ర్యాలీని నిర్వహించారు.

## అప్పులపై ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలి:

### వైఎస్సార్‌సి అధికార ప్రతినిధి కాకుమాను రాజశేఖర్



**విజయవాడ జనవరి 31 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏడు నెలల్లో చేసిన రూ.1.19 కోట్ల అప్పులపై వెంటనే శ్వేతపత్రం విడుదల చేసి, ఆ అప్పు ఎలా ఖర్చు చేశారో చెప్పాలని వైఎస్సార్‌సీపీ అధికార ప్రతినిధి కాకుమాను రాజశేఖర్ డిమాండ్ చేశారు. ఆ బాధ్యత కచ్చితంగా సీఎం చంద్రబాబు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌పై ఉందని ఆయన తేల్చి చెప్పారు. రాజకీయాల్లో తనంత అనుభవజ్ఞుడు లేడని చెప్పే చంద్రబాబు ఎన్నికల ముందు గొప్పగా ప్రచారం చేసిన సూపర్‌సిక్స్ హామీలు అమలు చేయకుండా సాకులు చెప్పడం సరికాదని స్పష్టం చేశారు. కరోనా సంక్షోభంలో ఎలాగైతే వైఎస్ జగన్ సంక్షేమ పథకాలను కొనసాగించారో అదే స్ఫూర్తితో సీఎం చంద్రబాబు పని చేయాలని సూచించారు. పథకాలు అమలు చేయబోమని చంద్రబాబు చెబుతున్నా పవన్‌కల్యాన్ తేలు కుట్టినా దొంగలా సైలెంట్‌గా ఉండటానికి కారణమేంటని పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన కాకుమాను రాజశేఖర్ ప్రశ్నించారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయడంలో చంద్రబాబు తన చేతగాని తనాన్ని కప్పి పూచ్చుకోవడానికి అభూత కల్పనలతో అబద్దాలు ప్రచారం చేస్తున్నారన్నారు. కేవలం ఏడు నెలల కాలంలో ప్రజలు చంద్రబాబు చేతిలో మరో సారి మోసపోయామనే ఆవేదనతో ఉన్నారన్నారు. ఇప్పటి ప్రభుత్వం అప్పులు భారీగా ఎందుకు చేస్తుందో కచ్చితంగా ప్రజలకు తెలియాల్సి ఉందన్నారు.

## విత్తు ఒక్కటే.. మొక్కలు మూడు!



**అంబాజీపేట,జనవరి 31, ప్రభాతవార్త:** భూమిలో పాతిన విత్తు ఒక్కటే.. కాని ఆ విత్తు నిండి మొలిచిన మొక్కలు మూడు.. సాధారణంగా ఒక కొబ్బరి కాయ నుండి ఒక మొక్క మాత్రమే మొలుస్తుంది. కొన్ని సందర్భాలలో రెండు మొక్కలు కూడా మొలుస్తుంటాయి. అదే కొబ్బరికాయకు మూడు మొక్కలు మొలిచి మరింత ఆశ్చర్యపర్చింది. అలాంటి ఆశ్చర్యానికి వేదికయ్యింది స్థానిక పశువుల సంత సమీపంలోని హడ్కో కాలనీ శివారులో ఉన్న సూదాబత్తుల శ్రీనివాసరావు వ్యవసాయ క్షేత్రం. శ్రీనివాసరావు తన కొబ్బరి తోటలో చెట్ల నుండి రాలి పడిన కొన్ని కొబ్బరికాయలను పాతిపెట్టారు. పాతిన మూడు నెలలకు చూడగా ఒక కొబ్బరికాయ నుండి మూడు మొక్కలు మొలిచినట్లు గుర్తించారు. స్థానికులు సమాచారంతో కొబ్బరి మొక్కలను ఆసక్తిగా తిలకించేందుకు రైతులు, స్థానికులు వస్తున్నారు. ఈ విషయంపై స్థానిక కొబ్బరి పరిశోధనా కేంద్ర అధిపతి డాక్టర్ ఎన్. బి.వి.చలపతిరావును వివరణ కోరగా జన్యుపర లోపం వల్ల మూడు మొక్కలు మొలుస్తాయన్నారు. మానవులలో ఒక్కక్క సారి ఇద్దరు కవల పిల్లలు, (ట్విన్స్ )మరికొన్ని సందర్భాల్లో ముగ్గురు(ట్రిప్లేట్స్ )జన్మిస్తుం టారని, అలాగే మొక్కలలో కూడా జరుగుతుందన్నారు. ఏది ఏమైనప్పటికీ ఒక కొబ్బరి కాయ నుండి మూడు మొక్కలు మొలవటం వింతైన విషయమని డాక్టర్ చలపతిరావు పేర్కొన్నారు.

## చుండూరు వెంకటరెడ్డి సేవలు చిరస్మరణీయం



విద్యార్థులకు స్కాలర్‌షిప్పులు పంపిణీ చేస్తున్న దృశ్యం



**ఇంద్రకీలాద్రి, జనవరి 31, ప్రభాతవార్త :** దుర్గమ్మవారి ఆలయంకు ఉపసంస్థ అయిన సివిరెడ్డి చారిటీస్ సంస్థ కు చెందిన ధార్మిక రత్న చుండూరు వేంకటరెడ్డి సేవలు చిరస్మరణీయమని శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం డిప్యూటి ఇఓ ఎం రత్నరాజు అన్నారు. శుక్రవారం సివి రెడ్డి చారిటీస్ ప్రాంగణంలో ధార్మిక రత్న చుండూరు వేంకటరెడ్డి 44వ సంస్మరణ సభను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తదుపరి పేదవిద్యార్థులకు స్కాలర్‌షిప్పులు, పేదలకు బట్టలు పంపిణీ చేశారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయాధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

**- దుర్గమ్మ ఆలయంలో ఇద్దరి పదవీవిరమణ:** దుర్గమ్మ ఆల యంలో డిప్యూ టి ఇంజ నీర్ వేంకటేశ్వరరావు, పర్యవేక్షకుడు అమృతరావు సుమారు ముప్పై సంవత్సరాల సేవలందించి శుక్రవారం పదవీవిరమణ చేస్తున్న సందర్భంగా ఇఓ కె రామచంద్రమోహన్ ఫోన్ ద్వారా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రిటైరైన ఉద్యోగులకు ఘనంగా డిప్యూటిఇఓ ఎం రత్నరాజు, ఇతర అధికారులు, సిబ్బంది సత్కరించారు. రిటైరైన వారు దుర్గ మ్మవారి పంచ హారతుల సేవలో పాల్గొన్న అనంతరం వారికి దుర్గమ్మ వారి ప్రసాదం, శేషవస్త్రం, మెమెంటోలను డిప్యూటి ఇఓ అందించారు.

## 7వమైలు వద్ద ఇఒ ఆకస్మికతనిఖీలు

**తిరుమల,జనవరి 31ప్రభాతవార్తప్రతినిధి:** రథసప్తమికి ముందే తిరుమల మొదటిఘాట్‌లో నడకదారిలో 7వమైలు సమీపంలో టిటిడి ఇఒ జె.శ్యామలరావు సాధారణభక్తుడిలా ఆకస్మిక తనిఖీలు చేశారు. శుక్రవారం రాత్రి ఆయన తిరుపతికి దిగే సమయంలో గాలిగోపురం, 7వమైలు ప్రాంతాల్లోని దుకాణాలను, వాటి లైసెన్స్‌లను, పారిశుధ్యం వాటిపై ఆకస్మికంగా తనిఖీ చేయడంతో దుకాణాదారులు ఒకింత ఆశ్చర్యచకితులయ్యారు. వెంట ఎవరినీ తీసు కెళ్ళకుండా ఈ తనిఖీలు చేయడం విశేషం.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
అటవీ శాఖ
ప్రకటన
Rc.No. 45/2025/A3 తేదీ: 30.01.2025
A.P. ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ ద్వారా అమలు చేయబడిన వనవిహారి దిగువమెట్ట పర్యావరణ టూరిజం సైట్, ప్రాజెక్ట్ టైగర్ డివిజన్, గిద్దలూరులోని దిగువమెట్ట గ్రామం వద్ద 3.75 హెక్టార్ల విస్తీర్ణంలో నాలుగు కాటేజీలు, చిల్డ్రన్స్ పార్క్ మొదలైన వాటికి. ఆసక్తిగల సంస్థలు 5 సంవత్సరాలకు DPR తయారీ కోసం తమ దరఖాస్తును 15.02.2025న లేదా అలోగా సమర్పించాలి. తదుపరి వివరాలను దిగువ సంతకందారు నుంచి పొందవచ్చును. ఫోన్: 9849822254.
సం/-. డిప్యూటీ డైరెక్టర్, ప్రాజెక్ట్ టైగర్, గిద్దలూరు.
DIPR.NO. 15291/CL/ADVT/1/1/2022-23 తేదీ: 31.01.2025

# కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్, టైంస్కేల్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని వినతి



ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

**విజయవాడ, జనవరి 31, ప్రభాతవార్త :** రాష్ట్రంలో అనేక సంవత్సరాలుగా ప్రభుత్వోద్యుగులతో సమానంగా పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్, టైంస్కేల్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని రిజర్వేషన్ల పరిరక్షణ సమితి వ్యవస్థాపకుడు డా పోతుల నాగరాజు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కి వినతిపత్రం శుక్రవారం అందించారు. వారికి ఎటువంటి ఉద్యోగ భద్రత లేకపోవడంతో భవిష్యత్తుపై బెంగతో మానసిక రుగ్మతల భారిన పడుతున్నారని, అనేకమంది ప్రాణాలు కూడా కోల్పోయారని, ఈ తరుణంలో ఆయా ఉద్యోగులపై ఆధారపడ్డ కుటుంబాలు రోడ్డున పడి పలు ఇబ్బందులు పడుతున్నారని వారి బాధలను అర్థం చేసుకుని వెంటనే వారిని రెగ్యులర్ చేయాలని కోరారు.



# వెంటాడుతున్న గత పొరబాట్లు

## 4న తిరుమలలో అంతా సవ్యంగా జరగాలన్న ప్రయత్నాలు

**తిరుమల,జనవరి 31ప్రభాతవార్తప్రతినిధి:** పదిరోజుల వైకుంఠద్వార దర్శనాలకు ముందే తిరుపతిలో జరిగిన పెద్ద పొరబాట్లు, నిర్లక్ష్యం వెరసి ఆరుగురు భక్తుల ప్రాణాలు తీయడం, 51మందికిపైగా క్షతగాత్రులైన ఘటన టిటిడి చరిత్రలోనే తొలిసారిగా నమోదైంది.ఈ విషాద ఘటన టిటిడిలో ప్రతి ఒక్కరి బాధ్యతను, భద్రతను కొన్ని ఉత్సవాలు గుర్తుచేసేలా మారాయి. ఆఫ్‌లైన్‌లో వైకుంఠద్వారదర్శనాలకు టైమ్‌స్లాట్ టోకెన్లు అందుకునేందుకు జనవరి 8న తిరుపతికి వచ్చిన పెద్దసంఖ్యలో వేలాదిమంది భక్తులను నియంత్రించడంలో పోలీసు, టిటిడి అధికారులు విఫలమయ్యారనే అపవాదు మూటగట్టుకున్నారు. ఇప్పటికీ ఈ ఘటనపై న్యాయవిచారణ జరగనున్న తరుణంలో మాఘమాసంలో రానున్న 4వతేదీ మంగళవారం ఒకేరోజు మినీబ్రహ్మోత్సవం ఏడువాహనాలపై మలయప్ప ఊరేగనున్నారు. ఈ వేడుకలకు తమిళనాడు, కర్నాటక,తెలుగురాష్ట్రాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో తరలిరావడం పరిపాటి. ఈ నేపథ్యంలో టిటిడి పాలకమండలి పెద్దలు, టిటిడి ఉన్నతాధికారులు మళ్ళీ పొరబాట్లు, తప్పిదాలు జరగకుండా ఎవరికివారే అప్రమత్తమవుతున్నారు. ఇందులో ఒకభాగంగా శుక్రవారం టిటిడి బోర్డు కూడా అత్యవసరంగా సమావేశమై 4వతేదీ భక్తుల భద్రత, ఏర్పాట్లు, సేవలందించడం,అధికారులతో సమన్వయంగా వ్యవహరించడం వంటివాటిపై సమీక్షించడం ప్రాధాన్యతగా మారింది. ఏకంగా ఛైర్మన్ బిఆర్‌నాయుడు, టిటిడి ఇఒ శ్యామలరావు,బోర్డు సభ్యులు గతంలో జరిగిన పొరబాట్లు, తప్పులు మళ్ళీ జరగకుండా చూడాలనేది వారిలో ప్రస్ఫుటంగా కనిపించిన విషయం. ఉన్నపళంగా బోర్డు సభ్యులు ,అధికారులు బాధ్యతతో ఆలయ మాఢవీధుల్లో గ్యాలరీలు, జర్మన్‌షెడ్లు, అక్కడ సౌకర్యాలు, భద్రత పరంగా తీసుకోవాల్సిన మరింత జాగ్రత్తలు తదితర వాటిపై నిశితంగా పరిశీలించారు. భక్తులు ప్రశాంతంగా,సాఫీగా గ్యాలరీల్లోకి చేరుకునేలా,తిరిగి బయటకు వెళ్ళేలా చూడటంలో పోలీసులు, టిటిడి విజిలెన్స్, ఆక్టోపస్, ఎస్‌పిఎఫ్ బలగాలు అనుక్షణం అప్రమత్తంగా గేట్ల వద్ద కాపలా ఉండాలని ఆదేశించారు. 2లక్షలమంది భక్తులు వచ్చినా మాఢవీధుల్లోని గ్యాలరీల్లో 1.25లక్షలమంది భక్తులు మాత్రమే ఉండే అవకాశంఉంది. అదనంగా భక్తులు తిరుమలలో వేచివుండేలా,వాళ్ళూ వాహనసేవలు వీక్షించేలా పెద్దఎల్ఇడి స్క్రీన్లను ఏర్పాటుచేస్తున్నారు. అక్కడా కూడా భక్తులకు నిరంతరాయంగా అన్నప్రసాదాలు, కాఫీ,టీ,పాలు అందించేలా అదనపు సిబ్బందిని సిద్ధంచేస్తున్నారు. ఎక్కడా కూడా భక్తులు తోపులాటకు తావులేకుండా చూడాలని బోర్డు సభ్యులు సేవకుల్లా సేవలందించేందుకు కొందరు ముందుకురావడం కొసమెరుపు. సాధారణంగా తిరుమలలో ఏడాదిలో తొమ్మిదిరోజులు ఏడుకొండలస్వామికి బ్రహ్మోత్సవాలు జరిగితే ఉదయం,రాత్రి రెండు వాహనాలు ఊరేగుతాయి.

అలాంటిది 4వతేదీ ఒకేరోజు ఏడువాహనసేవలు జరగనుండటం, భక్తులు చక్రస్నాన సమయంలో పవిత్రస్నానాలకు పుష్కరిణిలోకి ప్రవేశించే అవకాశం ఉన్నందున క్యూలైన్లు పటిష్టత, అనుమతించే విషయాలపై మరోసారి కీలకంగా పరిశీలించడం బాధ్యతను గుర్తుచేసినట్లవుతోంది. రథసప్తమిని ప్రశాంతంగా, విజయవంతంగా నిర్వహించాలనే విషయంపై పాలకమండలి, అధికారులు తలమునకలయ్యారు.

# సెక్రటేరియట్‌లో విజిటర్లపై ఇక నిరంతర నిఘా

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 31:** తెలంగాణ సెక్రటేరియట్‌లో భద్రతను అధికారులు కట్టుదిట్టం చేశారు. స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ (ఎస్‌పిఎఫ్) ఆధ్వర్యంలో సెక్రటేరియట్ భద్రత మరింత పెంచనున్నారు. భద్రత 24 గంటల పర్యవేక్షణ కోసం ప్రత్యేక కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేశారు. 300 సిసి కెమెరాలతో సెక్రటేరియట్ బయట లోపల నిరంతర నిఘా ఉంచనున్నారు. విజిటర్లు సెక్రటేరియట్‌లోకి ఎంట్రీ అయినప్పటి నుంచి ఎగ్జిట్ అయ్యే వరకు వారి కదలికలను పోలీసులు రికార్డు చేయనున్నారు. ఇటీవలే సెక్రటేయట్‌లో నకిలీ ఐడీ కార్డుతో అధికారిగా చెలామణి అయిన వ్యక్తిని పోలీసులు పట్టుకున్న విషయం తెలిసిందే. దీంతో సెక్రటేరియట్‌లో ప్రవేశించే ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా పరిశీలించాలని ఎస్పీఎఫ్ నిర్ణయించింది.సెక్రటేరియట్‌లో రికార్డు అయిన మొత్తం డేటాను 5 నెలల పాటు అందుబాటులో ఉంచేలా సర్వర్లను ఏర్పాటు చేశారు. సచివాయంలో ప్రతిరోజు సిఎం సహా మంత్రులు ఐఏఎస్ అధికారులు విధులు నిర్వహిస్తుంటారు. వీరి భద్రతను దృష్టిలో ఉంచుకుని పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు సమాచారం.

# ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే డ్రైవింగ్ లైసెన్స్ రద్దు

## వాక్‌థాన్ ర్యాలీని ప్రారంభించి మాట్లాడిన మంత్రి పొన్నం ప్రభాకర్



కార్యక్రమంలో మాట్లాడుతున్న మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్ (బేగంపేట) జనవరి 31, ప్రభాతవార్త:** ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే డ్రైవింగ్ లైసెన్స్ రద్దు అవుతుందని రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హెచ్చరించారు.శుక్రవారం నగరంలోని హెచ్ఎండీఏ గ్రౌండ్స్ లో వాక్‌థాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొన్నం ముఖ్య అతిధిగా పాల్గొని జెండా ఊపి ప్రారంభించారు.ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని,లేని పక్షంలో కఠిన చర్యలు ఉంటాయని ఆయన హెచ్చరించారు. రోడ్డు బధ్రత అవగాహనా కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన వాక్‌థాన్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు అనిల్‌కుమార్ యాదవ్,ఎమ్మెల్సీ బల్మూరివెంకట్, రవాణాశాఖ ముఖ్య కార్యదర్శి వికాసన రాజ్,హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి,ఎమ్మెల్యే దానం నాగేందర్,డిప్యూటీ మేయర్ శ్రీలతా శోభన్‌రెడ్డి, కార్పొరేటర్ విజయారెడ్డి రవాణా శాఖ కమీషనర్ సురేంద్రమోహన్, జాయింట్ ట్రాన్స్‌పోర్ట్ కమీషనర్లు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించి తమ ప్రాణాలతోపాటు ఇతరుల ప్రాణాలను రక్షించాలని సూచించారు.రోజువారి రోడ్డు ప్రమాదాల్లో మరణిస్తున్న వారిని ఒక్కరినైనా కాపాడితే మన జీవితంలో మనకి తృప్తిని ఇచ్చేదిగా భావిస్తామన్నారు.25సంవత్సరాలుగా రాజకీయంగా అనేక కార్యక్రమాల్లో పాల్గొన్నా మన్నారు. ఇది రవాణాశాఖ ముఖ్యమైన కార్యక్రమం అన్నారు.కేంద్ర మంత్రి గడ్కరీ రోడ్డు బధ్రతా వారోత్సవాలు నుంచి ప్రాధాన్యతను పెంచి రోడ్డు బధ్రతా మాసోత్సవాలు చేసారన్నారు.

జనవరి 1న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హెల్మెట్ ధరించి ప్రారంభించిన ఈ కార్యక్రమం దాదాపు 15 లక్షల మంది విద్యార్థులకు, ప్రజలను భాగస్వామ్యం చేసి 33 జిల్లాల్లో అనేక కార్యక్రమాలు చేసిన రవాణాశాఖ అధికారులకు అభినందనలు తెలియ జేసారు. రాష్ట్రంలో ఎక్కడైతే బ్లాక్ స్పాట్స్ ప్రమాదాలు జరిగే ప్రాంతాలు గుర్తించి తొలగించి అక్కడ రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రభుత్వం చేస్తుందన్నారు. అవగాహన కల్పించిన తరువాత కూడా ట్రాఫిక్ రూల్స్ పాటించకపోతే ట్రాఫిక్ పోలీసు సహకారంతో కఠిన నిర్ణయాలు తీసుకుంటుందన్నారు. రానున్న రోజుల్లో ప్రతి స్కూలులో ట్రాఫిక్ అవేర్ నెస్ పార్కు ఏర్పాటు చేస్తాం అన్నారు. అందరూ వాహనాలను జాగ్రత్తగా నడపాలన్నారు. రవాణాశాఖ కమీషనర్ సురేంద్ర మోహన్ మాట్లాడుతూ 2025 జనవరి నెలలో జాతీయ రహదారి భధ్రతా మాసోత్సవాలు గతంలో ఎన్నడూ లేని విధంగా 33 జిల్లాల్లో కలెక్టర్,ఎస్పీ,ప్రజాప్రతినిధులు పాల్గొన్నాం ’న్నారు. పండుగ లాగా రోడ్డు సేఫ్టీ అవేర్నెస్ మంత్ జరిగిందన్నారు.దాదాపు 10లక్షల మంది భాగస్వామ్యం అయ్యారన్నారు. 2024సంవత్సరంలో దేశంలో 5లక్షల 70వేల రోడ్డు ప్రమాదాలు జరిగాయ న్నారు. లక్షా 60వేల మంది మరణించా రన్నారు. తెలంగాణాలో 26వేల రోడ్డు ప్రమాదాలు జరిగాయన్నారు.5600మంది ప్రాణాలు కోల్పోయారన్నారు. రోడ్డు ప్రమాదాలు నివారించడానికి సేఫ్ డ్రైవర్స్ కార్యక్రమాన్ని కూడా చేసింది.

# టెన్త్ స్పెషల్ క్లాసు విద్యార్థులకు స్నాక్స్

## నేటి నుంచే ప్రత్యేక క్లాసులు ప్రారంభం

### 38 రోజులపాటు కొనసాగింపు

**హైదరాబాద్, జనవరి 31, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ స్కూల్స్‌లో టెన్త్ క్లాసు విద్యార్థులకు నేటి(శనివారం) నుంచి స్పెషల్ క్లాసులు ప్రారంభం కానున్నాయి. స్పెషల్ క్లాసులకు హాజరయ్యే విద్యార్థులకు పాఠశాల విద్య ప్రత్యేకంగా స్నాక్స్‌ను అందించనుంది. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే 10వ తరగతి విద్యార్థుల్లో ఉత్తీర్ణత శాతం పెంచడం కోసం గత కొన్ని సంవత్సరాలుగా స్పెషల్ క్లాసులను పాఠశాల విద్య నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. అందులో భాగంగా నేటి నుంచి ప్రారంభించనున్న స్పెషల్ క్లాసులు 38 రోజులపాటు కొనసాగ నున్నాయి. ఫిబ్రవరి 1 నుంచి మార్చి 20 వరకు స్పెషల్ క్లాసులను నిర్వహించనున్నారు. రాష్ట్రంలోని ప్రభుత్వ, మోడల్ స్కూళ్లలో 10వ తరగతి చదువుతూ ప్రత్యేక తరగతులకు హాజరవుతున్న విద్యార్థులకు సాయంత్రం స్నాక్స్‌ను అల్పాహారంగా అందించనుంది. 10వ తరగతిలో ఉత్తీర్ణత శాతం పెంచేం దుకు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. దసరా తర్వాత చాలా చోట్ల మొదలయ్యాయి. మధ్యాహ్నం ఒంటి గంటకు భోజనం తింటే.. ప్రత్యేక తరగతులు పూర్తయి ఇళ్లకు వెళ్లడానికి ఇతర గ్రామాల విద్యార్థులకు రాత్రి 7 గంటలవుతోంది. అప్పటి వరకు ఏమీ తినకపోవడంతో విద్యార్థులు ఆకలితో ఇబ్బంది పడుతున్నారు. గతంలో కలెక్టర్ల నిర్ణయం మేరకు కొన్ని జిల్లాల్లో సాయంత్రం పూట స్నాక్స్ అందించేవారు. 2023లోనూ విద్యాశాఖనే సమగ్ర శిక్ష ద్వారా స్నాక్స్‌ను అందించేలా ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఏడాది మార్చి 21వ తేదీ నుంచి 10వ తరగతి వార్షిక పరీక్షలు మొదలవుతున్నందున.. నేటి(ఫిబ్రవరి 1) నుంచి మార్చి 20 వరకు పాఠశాలలు నడిచే 38 రోజులపాటు అల్పాహారం(స్నాక్స్) అందించనున్నారు. ఒక్కో విద్యార్థికి రోజుకు రూ.15 చొప్పున మంజూరు చేశారు. రాష్ట్రంలో సుమారు 4,500 ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు, 194 మోడల్ స్కూళ్లలో సుమారు 1.90 లక్షల మంది టెన్త్ చదివే విద్యార్థులున్నారు. వారికి 38 రోజులకు సుమారు రూ.11 కోట్ల బడ్జెట్ అవసరమని అధికారులు అంచనా వేశారు. స్పెషల్ క్లాసులకు హాజరయ్యే విద్యార్థులకు ఉడకబెట్టిన పెసర్లు, పల్లీలు బెల్లం, చిరుధాన్యాలతో చేసిన మిల్లెట్ బిస్కెట్లు, ఉడకబెట్టిన బొబ్బర్లు, ఉల్లిపాయ పకోడి, ఉడకబెట్టిన శనగలు.. రోజుకొక రకం ఇవ్వనున్నారు. మధ్యాహ్న భోజన ఏజెన్సీల మహిళల ద్వారానే స్పెషల్ క్లాసు విద్యార్థులకు స్నాక్స్‌ను అందించనున్నారు.

# హైదరాబాద్‌లో గులియన్ బారే సిండ్రోమ్ కేసు నమోదు

**హైదరాబాద్, జనవరి 31, ప్రభాతవార్త:** నగరంలో ఓ మహిళకు గులియన్ బారే సిండ్రోమ్ (జీబీఎస్) కేసు నమోదైంది. సిద్దిపేట మండలానికి చెందిన మహిళకు జీబీఎస్ ఉన్నట్లు వైద్యులు నిర్ధరించారు. బాధితురాలు ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో వెంటిలేటర్స్‌పై చికిత్స పొందుతోంది. ఇప్పటికే మహారాష్ట్రలో వంద వరకు ఈ కేసులు నమోదైన విషయం తెలిసిందే.గత కొన్ని రోజులుగా మహారాష్ట్రలో గులియన్ బారే సిండ్రోమ్ కేసులు నమోదవడం ఆందోళనకు గురిచేస్తోంది. బ్యాక్టీరియా, వైరల్ ఇన్ఫెక్షన్ కారణంగా బలహీన రోగనిరోధక శక్తి కలిగిఉన్న వ్యక్తులు ఈ జీబీఎస్ బారినపడే అవకాశాలు ఉంటాయని వైద్యులు వెల్లడించారు. శరీరానికి సోకిన ఇన్ఫెక్షన్‌కు ప్రతిస్పందించే రోగ నిరోధక వ్యవస్థ పొరపాటున నరాలపై దాడి చేసే అరుదైన పరిస్థితి ఇది.ఆ రుగ్మత బారినపడిన వారికి ఒళ్లంతా తిమ్మిరిగా అనిపించడం, కండరాలు బలహీనంగా మారడం, డయేరియా, పొత్తికడుపు నొప్పి, జ్వరం, వాంతులు వంటి లక్షణాలు కనిపిస్తాయి. కలుషిత ఆహారం, నీటి ద్వారా ఆ బ్యాక్టీరియా సోకుతుందని వైద్యులు చెబుతున్నారు. అయితే, ప్రజలు భయాందోళనకు గురికావొద్దని, జీబీఎస్ అంటువ్యాధి కాదని, చికిత్సతో నయం చేయొచ్చని వైద్యులు వెల్లడించారు.

# 40 బిసి కులాలను కేంద్ర ఒబిసి జాబితాలో చేర్చాలి

## కేంద్రానికి ప్రతిపాదనలు పంపాలి

## ప్రభుత్వానికి రాష్ట్ర బిసి కమిషన్ సిఫారసు

**హైదరాబాద్, జనవరి 31, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని 40 బీసీ కులాలను కేంద్ర ఓబీసీ జాబితాలో చేర్చేలా చర్యలు తీసుకోవాలని తెలంగాణ బీసీ కమిషన్ కోరింది. ఈ మేరకు కేంద్రానికి లేఖ రాయాలని రాష్ట్ర ప్రభుత్వానికి బీసీ కమిషన్ ప్రతిపాదించింది. తెలంగాణ బీసీ కమిషన్ ఛైర్మన్, సభ్యులు శుక్రవారం రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసి ప్రతిపాదనలు సమర్పించారు. రాష్ట్ర బీసీ కమిషన్ ఛైర్మన్ నిరంజన్, సభ్యులు రాపోలు జయప్రకాశ్, తిరుమలగిరి సురేందర్, బాల లక్ష్మీ సచివాలయంలో మంత్రి పొన్నం ప్రభాకర్‌తో భేటీ అయ్యారు. ఈ సమావేశంలో బీసీ సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి శ్రీధర్, మెంబర్ సెక్రటరీ బాలమాయాదేవి పాల్గొన్నారు. బీసీ కమిషన్ తెలంగాణ రాష్ట్రంలోని 10 ఉమ్మడి జిల్లాల్లో పర్యటించింది. పర్యటన సందర్భంగా వచ్చిన విజ్ఞప్తుల మేరకు.. కొన్ని కులాల పేర్ల మార్పుకి అభ్యంతరాలను స్వీకరించారు. అభ్యంతరాలను పరిశీలించిన అనంతరం అన్ని అంశాలను మంత్రితో చర్చించారు. వివిధ విజ్ఞప్తులను వాటి పర్యవసానాలను మంత్రితో కూలంకషంగా చర్చించినట్టు తెలిపారు. సెంట్రల్ ఓబీసీ లిస్ట్‌లో లేని 40 బీసీ కులాలను .. సెంట్రల్ ఓబీసీ లిస్ట్‌లో చేర్చే విధంగా కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున మరోసారి ప్రతిపాదన పంపాలని నిర్ణయించినట్టు తెలిపారు. బీసీల అభ్యున్నతికి కీలక అంశాలతో ముందుకు పోవాలని నిర్ణయించడం జరిగింది.

# పద్మభూషణ్‌ను తల్లిదండ్రులకు అంకితం చేస్తున్నా

## తనకు జరిగిన సన్మానంలో నందమూరి బాలకృష్ణ

## స్వర్గీయ నందమూరి తారకరామారావుకు భారతరత్న ఇవ్వాలి




పద్మభూషణ్ అవార్డు వరించిన సంస్థ ఛైర్మన్ నందమూరి బాలకృష్ణను ఘనంగా సత్కరించిన బసవతారకం ఇండో అమెరికన్ కేన్సర్ ఆస్పత్రి సిబ్బంది, యాజమాన్యం

**శ్రీహైదరాబాద్ (పంజగుట్ట), జనవరి 31, ప్రభాతవార్త:** కేన్సర్ రోగులకు అత్యాధునిక వైద్య సేవలు అందు బాటైన ధరలలో అందించాలనే లక్ష్యంతో మొదటి నుంచి పనిచేస్తున్న బసవతారకం ఇండో అమెరికన్ కేన్సర్ హాస్పిటల్ రీసెర్చి ఇన్సిస్టిట్యూట్ వారు నొప్పిలేని సర్జరీలకు దోహదపడే నాలుగో జనరేషన్ డావిన్సి రోబోటిక్ సర్జికల్ వ్యవస్థను అందు బాటులోనికి తీసుకొచ్చారు. దాదాపు రూ. 10 కోట్లకుపైగా ఖరీదైన ఈ సర్జికల్ వ్యవస్థ ద్వారా శస్త్రచికిత్సలు అవసరమైన రోగులకు నొప్పిలేని రీతిలో అత్యంత త్వరగా కోలు కోవడానికి వీలు కలుగుతుంది. ఈ ఆధునిక వ్యవస్థను శుక్రవారం ఉదయం హాస్పిటల్ ఆవరణలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో నందమూరి బాలకృష్ణ, వసుంధరదేవి దంపతుల చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం ఇటీవలే భారత ప్రభుత్వం ద్వారా పద్మభూషణ్ అవార్డును గెలుచుకున్న నందమూరి బాలకృష్ణను బసవతారకం ఇండో అమెరికన్ కేన్సర్ హాస్పిటల్, రీసెర్చి ఇన్సిస్టిట్యూట్ యాజమాన్యం, వైద్యులు, సిబ్బంది తరపున ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వసుంధరదేవి, బాలకృష్ణ దంపతులను సిబ్బంది, వైద్యులు శాలువాలు కప్పి, పుష్పమాలలతో సత్కరించి రాధాకృష్ణుల విగ్రహాలను అందజేశారు.

అంతకుముందు కార్య క్రమంలో నందమూరి బాలకృష్ణ నటజీవితంపై హాస్పిటల్ సూపరింటెండెంట్ డా. ఫణికోటేశ్వరరావు మార్గదర్శకత్వంలో రూపొందించిన ప్రత్యేక డాక్యుమెంటరీని ప్రదర్శించారు. నందమూరి బాలకృష్ణకు అభినందనలు తెలియజేస్తూ మానవసేవే మాధవసేవగా ఎందరికో సహాయం అందిస్తున్నారని ప్రశంసించారు. అనంతరం కార్యక్రమంలో జెయస్ ఆర్ ప్రసాద్, ట్రస్టు బోర్డు సభ్యులు మాట్లాడుతూ బాలకృష్ణ సినిమా, రాజకీయ రంగాలలో చేసిన పనికి ఎంతగానో గుర్తింపు, ప్రచారం కనిపిస్తోందని కానీ హాస్పిటల్ తో పాటూ ఇతరత్రా చేసే సేవా కార్యక్రమాలు అందరికీ తెలియవని అంటూ ఎందరో క్యాన్సర్ రోగులకు అండగా నిలిచిన ఘనత బాలకృష్ణదని అన్నారు. పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ మాట్లాడుతూ తనకు అవార్డు ఆలస్యంగా వచ్చిందని కొందరంటున్నారని కానీ అది సరికాదని అన్నారు. తన తండ్రి శత జయంతి జరుపుకొంటున్నవేళ, స్వర్గీయ యన్‌టిఆర్ నటజీవితానికి డెబ్బయి అయిదు సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంలో అత్యున్నత పురస్కారం పద్మభూషణ్ అందు కొంటున్నానని, ఇది సరైన సమయమని అన్నారు. అయితే తన తండ్రికి భారతరత్న అందకపోవడం కొంత అసంతృప్తికరమైన అంశమని, త్వరలోనే దీనిని సాధిస్తామన్న ఆశాభావం వ్యక్తం చేశారు. నాన్నగారి ఆశీర్వాదంతో పద్మభూషణ్ నన్ను వరించిందన్నారు. నాకొచ్చిన అవార్డు మనం దరికీ వచ్చినట్లేనని బాలకృష్ణ పేర్కొన్నారు. తాను ప్రారంభించిన అత్యాధునిక డావిన్సి రోబోటిక్ వ్యవస్థను రోగులకు అందుబాటులోకి తీసుకొని రావడం సంతోషంగా ఉందని మా అమ్మగారి ఆశయాలకు అనుగుణంగా పేదప్రజలకు అందుబాటైన ధరలలో అత్యాధునిక కేన్సర్ చికిత్స అందించాలనే లక్ష్యంలో భాగంగానే అత్యంత ఖరీదైన ఈ వ్యవస్థను హాస్పిటల్‌లో ఏర్పాటు చేస్తున్నామని ప్రకటించారు.

# దేశవ్యాప్తంగా వెలుగుచూస్తున్న కవిత లిక్కర్ దందా

## నీచ రాజకీయాల గురించి కవిత మాట్లాడడం విడ్డూరం!

## భువనగిరి ఎంపి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి

**హైదరాబాద్, జనవరి 31, ప్రభాతవార్త:** తెలంగాణ జాగృతి నాయకురాలు ఎమ్మెల్సీ కవిత లిక్కర్ దందా దేశవ్యాప్తంగా ఎక్కడెక్కడ ఉన్నాయో రోజు వెలుగులోకి వస్తున్నాయని భువనగిరి ఎంపి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి ఆరోపించారు. న్యూఢిల్లీలో ఆయన విలేఖరులతో శుక్రవారం మాట్లాడుతూ నీచమైన రాజకీయాలు ఎవరు చేస్తున్నారో యావత్ తెలంగాణ ప్రజలకు తెలుసు అని అన్నారు. మీ ఫ్యామిలీ డైవర్షన్ పాలిటిక్స్ అందరికీ తెలిసిపోయిందని,నీ లిక్కర్ సామ్రాజ్య కేసులు రోజుకోటి బయట పడుతున్నాయి ఇప్పటివరకు ఢిల్లీలోనే బయటపడిన నీ బాగోతం ఇప్పుడు కేరళలో కూడా నీ మూలాలు బయట పడుతున్నాయని భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్‌రెడ్డి అన్నారు. లిక్కర్ స్కామ్ నుంచి డైవర్షన్ పాలిటిక్స్ లో భాగంగా సీఎం రేవంత్ రెడ్డిని విమర్శించడమే పనిగా పెట్టుకున్నారని విమర్శించారు.నీళ్ల విషయంలో మీ అయ్య చేసినంత అన్యాయం తెలంగాణకు ఇంకెవరూ చేయలేదని అన్నారు. కృష్ణాలో పోతిరెడ్డిపాడు పొక్క పెద్దది కావడానికి కారణమే మీ అయ్యానే అని ఆయన అన్నారు. శ్రీశైలం నుంచి పోతిరెడ్డిపాడు ద్వారా 40 వేల క్యూసెక్కుల నుంచి 90 వేల క్యూసెక్కుల పెరిగింది మీహయాంలోనే అని గుర్తుచేశారు. అంతేకాదు రోజుకు రెండు టీఎంసీలు తీసుకెళ్లడం కోసం జగన్ రాయలసీమ ఎత్తిపోతల పథకం స్టార్ట్ చేస్తే నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరించారని దుయ్యబట్టారు. రాయలసీమ ఎత్తిపోతల పథకం కోసం ఏకంగా అపెక్స్ కౌన్సిల్ మీటింగ్ నే వాయిదా వేసిన ఘనత మీ అయ్యది అని అన్నారు. రోజా ఇంటికి వెళ్లి చేపల పులుసు తిని రాయలసీమను రతనాలసీమ చేస్తానని చెప్పింది నీ అయ్యా కాదా అని ప్రశ్నించారు.ఇలా ఏ విధంగా చూసినా కృష్ణా నీటిలో దక్షి ణ తెలంగాణకు తీవ్ర అన్యాయం చేసింది మీ అయ్యనే ఇక గోదావరి విషయంలో ఎంత తక్కువ మాట్లాడుకుంటే అంత మంచిది గోదారి మీద కట్టిన కాళేశ్వరం మూడేళ్లకే మునిగిపోయింది లక్ష కోట్లు పెట్టి ఖర్చు చేసి గోదావరి నీటి పాలు చేశారు .ఇలా నీళ్ల విషయంలో తీవ్రంగా అన్యాయం చేసింది మీ అయ్యా కేసీఆరే అని ఆమెకు చామల సమాధానం ఇచ్చారు.

# 3న ఎప్‌సెట్-2025 సమావేశం

## మధ్యాహ్నం ఐ సెట్ కమిటీ మీటింగ్

## ఆ తర్వాత సెట్స్ షెడ్యూల్ జారీకి అవకాశం

**హైదరాబాద్, జనవరి 31, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు కాలేజీల్లో ఇంజనీరింగ్‌తోపాటు ఫార్మసీ, అగ్రికల్చర్ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే ఇంజనీరింగ్ అగ్రికల్చర్ అండ్ ఫార్మసీ కామన్ ఎంట్రన్స్ టెస్ట్(ఈఏపీ సెట్)-2025 కమిటీ మొదటి సమావేశం ఈ నెల 3న(సోమవారం) నిర్వహించనున్నారు. ఎప్ సెట్-2025ను జేఎన్‌టీయూ నిర్వహిస్తున్నందున ఉదయం 10 గంటలకు కూకట్‌పల్లిలోని జేఎన్‌టీయూ క్యాంపస్‌లో ఎప్ సెట్ కమిటీ మొదటి సమావేశాన్ని నిర్వహించనున్నారు. ఈ సమావేశంలో ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ వి బాలకిష్టారెడ్డితోపాటు ఎప్‌సెట్ కన్వీనర్ ప్రొఫెసర్ డీన్ కుమార్, రెక్టార్ ప్రొఫెసర్ విజయ్‌కుమార్‌రెడ్డి పాల్గొననున్నారు. మొదటి సమావేశం అనంతరం ఎప్ సెట్-2025కి సంబంధించిన షెడ్యూల్‌ను విడుదల చేసే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది.

ఎప్‌సెట్‌లో భాగంగా ఏప్రిల్ 29, 30న అగ్రికల్చర్, ఫార్మసీ విభాగం పరీక్షలను నిర్వహించనుండగా.. మే 2 నుంచి 5 వరకు ఇంజనీరింగ్ విభాగం పరీక్షలను నిర్వహించడానికి ఇప్పటికే తేదిలను ఖరారు చేసిన విషయం తెలిసిందే. ఇక అదే రోజు జేఎన్‌టీయూ క్యాంపస్‌లోనే పీజీ ఈసెట్-2025 కమిటీ సమావేశం కూడా నిర్వహించనున్నారు. పీజీ ఈసెట్-2025 కన్వీనర్ ప్రొఫెసర్ అరుణ కుమారి. సమావేశం అనంతరం షెడ్యూల్‌ను విడుదల చేసే అవకాశం ఉంది.

పీజీ ఈసెట్‌ను జూన్ 16 నుంచి 19 వరకు నిర్వహించడానికి నిర్ణయించిన విషయం తెలిసిందే. అలాగే ఐ సెట్-2025కి సంబంధించిన కమిటీ మొదటి సమావేశంలో సోమవారం మధ్యాహ్నం తెలంగాణ ఉన్నత విద్యా మండలి కార్యాలయంలో జరగనుంది. ఐ సెట్-2025ను మహాత్మాగాంధీ యూనివర్సిటీ జూన్ 8, 9 తేదిల్లో నిర్వహించనుంది.

# కెసిఆర్ గర్జనలు, గంభీరాలు గమనిస్తున్నాం..

## ఫామ్‌హౌస్‌లోనే ఉండి మాట్లాడతారా.. అసెంబ్లీకి వస్తారా?

## మాజీ సిఎం వ్యాఖ్యలపై స్పందించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 31:** 13 నెలల పాటు ఫామ్ హౌజ్‌కే పరిమితమై ఇంతకాలం మౌనంగా ఉన్నానని ఇప్పుడేదో అంటే సరిపోదు. ప్రతిపక్ష నాయకుడంటే ప్రజల్లో తిరగాలి. ప్రజా సమస్యలు ప్రస్తావించాలని రెవెన్యూ,హౌజింగ్,సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. వర్షాలు వచ్చినా.. వరదలు వచ్చినా కనీసం ప్రజలను పరామర్శించలేదు. ఫామ్ హౌస్ దాటలేదని పేర్కొన్నారు.సీఆర్ సంచలన వ్యాఖ్యలపై మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పందించారు. అధికారంలో ఉన్ననాడు సచివాలయానికి రాలేదు. ప్రతిపక్ష నేతగా ఏడాది నుంచి అసెంబ్లీకి రాలేదు. ప్రజల్లోకి రాలేదు అని పేర్కొన్నారు. కేసీఆర్ జీవితమంతా ఫామ్ హౌసే.ప్రజలు అత్యాశకు పోయి కాంగ్రెస్‌కు ఓటేశారని కేసీఆర్ వ్యాఖ్యలు నాలుగు కోట్ల మంది తెలంగాణ ప్రజలను అవమానించేలా ఉన్నాయన్నారు. ప్రజా తీర్పును అగౌరవ పరుస్తున్నారు. ప్రజలన్నా.. ప్రజాతీర్పు అన్నా కేసీఆర్‌కు ఏనాడూ గౌరవం లేదు.పదేండ్లు అధికారం ఇచ్చిన ప్రజలకు ఓడిపోయిన తర్వాత ఈ రోజు వరకు కూడా కనీసం కృతజ్ఞత తెలపలేదన్నారు. ప్రజాతీర్పును శిరసావహిస్తున్నామని కూడా ప్రకటించలేదు.ఈ ఏడాది కాలంలో నల్గొండ, కరీంనగర్ బీఆర్ఎస్ సభల్లో కూడా.. ఈరోజు మాదిరిగానే గంభీర ప్రకటనలే చేశారు. ఆ తర్వాత ఏమయ్యారో అందరికీ తెలిసిందే అని పేర్కొన్నారు. ప్రతిపక్ష నేతగా అసెంబ్లీ ముఖం చూడని వ్యక్తి తన ఉనికిని చాటుకోవడానికి, నేనున్నానని చెప్పుకోవడానికి తుపాకీ రాముడిలా, పిట్టల దొర మాదిరి మాట్లాడుతున్నారని పేర్కొన్నారు.ప్రజలు ఏదో నమ్మి ఓటేశారని అంటున్నావు. వాస్తవాలు గ్రహించి నీ గడీల పాలన వద్దనుకుని ప్రజలు నిన్ను నీ కుటుంబాన్ని ఛీత్కరించారని చెప్పారు. పథకాలు అమలు కాలేదని ఫామ్ హౌజ్ లో కూర్చొని మాట్లాడటం కాదు. ఇప్పటికైనా ప్రజల్లోకి రావాలనే మేమంటున్నాం.అసెంబ్లీ సమావేశాలకు రావాలని ముఖ్యమంత్రి పదే పదే ఆహ్వానించారని చెప్పారు. 80 వేల పుస్తకాలు చదివినారన్నారు. మీ అమూల్యమైన సూచనలు సలహాలు ఇవ్వాలని అసెంబ్లీకి రమ్మంటే ఎందుకు రాలేదని ప్రశ్నించారు.2020 రెవెన్యూ చట్టం దేశానికే ఆదర్శమని ప్రకటించిన మీరు భూ భారతి చట్టం ప్రవేశ పెట్టిననాడైన అసెంబ్లీకి వస్తారని ఆశించామన్నారు.‘నీ ఫామ్ హౌజ్ కు కరెంటు కోతలెక్కడివి. లెక్కలు తీద్దామా. ఏ రోజు ఎంత కరెంటు సరఫరా అయింది. ఎంత సరఫరా అవుతుందని చెప్పలేదన్నారు. నీ ఫామ్ హౌజ్‌కు నీళ్లెక్కడివి. రైతు భరోసా ఇచ్చిందే మేము.

రాష్ట్రంలో ఉచిత కరెంట్ తెచ్చిందే కాంగ్రెస్. చరిత్ర ప్రజలకు తెలియదా అని అన్నారు. నీవంటున్న గురుకులాలను సందర్శిద్దామా. మాతో వస్తారా. నీవెక్కడికంటే అక్కడికి రావడానికి మేము సిద్ధంగా ఉన్నామని చెప్పారు.అద్దె గదుల్లో పెట్టి విద్యార్థులను నానా ఇబ్బందులకు గురిచేసిన మీరా మాట్లాడేదని పేర్కొన్నారు.

1-2pg7exHMNWJQE.qxd:1-2pg7exHMNWJQE.qxd 01/01/01 9:37 AM Page 1



# సిఎం చంద్రబాబును కలిసిన నూతన డిజిపి హరీష్ కుమార్



**విజయవాడ,జనవరి31,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ నూతన డీజీపీగా బాధ్యతలు చేపట్టిన హరీష్ కుమార్ గుప్తా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని ఉండవల్లి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. డీజీపీగా అవకాశం ఇచ్చిన సీఎం చంద్రబాబుకు, ప్రభుత్వానికి ధన్య వాదాలు.తెలిపారు, చంద్రబాబు 2047 లక్ష్యా న్ని ఆయనకు నిర్దేశించారు. అనంతరం డీజీపీ హారీష్‌కుమార్ మీడియాతో మాట్లాడుతూ గడిచిన 6నెలల్లో పోలీస్‌శాఖ ఎన్నో నిర్ణయాలు తీసుకుంది. టెక్నాలజీతో ప్రజలకు మంచి సేవలు అందిస్తాము. రాష్ట్రవ్యాప్తంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి సైబర్ నేరాల నియంత్రణపై స్పెషల్ ఫోకస్ పెడతాము. పోలీసులకు మౌలిక వసతులు, సంక్షేమానికి కృషి చేస్తాము. 200 మంది సైబర్ కమాండర్లను సిద్ధం చేస్తున్నాము. పోలీసులకు మౌలిక వసతుల కల్పనపై దృష్టిపెట్టి సంక్షేమానికి కృషి చేస్తానని హరీష్ కుమార్ గుప్తా హామీ ఇచ్చారు. పోలీసులు ఆరోగ్యంగా ఉంటే మెరుగైన సేవలు అందిం చగలుగుతారని అన్నారు. సోషల్ మీడియాలో అసభ్యపోస్టులు పెట్టడం ఆర్గనైజ్డ్ క్రైమ్ గా మారిపోయిందని వాటిపై ఉక్కుపాదం మోపు తామని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 200 మంది సైబర్ కమాండర్లను సిద్ధం చేస్తున్నామని తెలిపారు. డ్రగ్స్ నియంత్రణపై స్పెషల్ ఫోకస్ పెట్టనున్నట్లు డీజీపీ తెలిపారు. సీఎం 2047 లక్ష్యాన్ని నిర్ధేశించారని అది విజయవంతంగా నెరవేరడంలో పోలీసు శాఖది కూడా ప్రధాన బాధ్యత అని నూతన డీజీపీ వెల్లడించారు. గడచిన 6 నెలల్లో పోలీసు శాఖ ఎన్నో నిర్ణయాలు తీసుకుందని అన్నారు. టెక్నాలజీ సాయంతో ప్రజలకు మంచి సేవలు అందిస్తామని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సీసీ కెమెరాల ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఆర్గనైజ్డ్ క్రైమ్ చేసే వారిపై ఉక్కుపాదం మోపుతామని హెచ్చరించారు. సైబర్ నేరాల నియంత్రణపై స్పెషల్ ఫోకస్ పెడతామని వ్యాఖ్యానించారు.

# టీచర్ల బదలీల్లో పారదర్శకత కోసం ట్రాన్స్‌ఫర్డ్‌యాక్ట్

>> మకం చేసింది తెలుగుదేశం ప్రభుత్వమేనని చెప్పారు. ఉపాధ్యాయ సంఘాలతో నిత్యం సంప్ర దింపులు జరుపుతూ ప్రజాస్వామ్య స్వేచ్ఛ కల్పిస్తున్నామని మంత్రి వెల్లడించారు. జగన్ పెండింగ్ పెట్టిన ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలపై వైఎస్సా ర్సీపీ నేతలు ఆందోళనలు చేయటం విడ్డూరంగా ఉందని నారా లోకేశ్ వ్యాఖ్యానించారు.. వాట్సప్ గవర్నెన్స్‌పై మంచి ఫీడ్ బ్యాక్ వస్తోందని మంత్రి నారా లోకేశ్ తెలిపారు. అక్కడక్కడా చిన్నపాటి సమస్యలు ఉన్నా వారం రోజుల్లో పూర్తిస్థాయిలో 161 సేవలు ఎలాంటి ఇబ్బంది లేకుండా అందు బాటులోకి వస్తాయని వెల్లడించారు. సాంకేతికత వినియోగంలో ఇదో విప్లవాత్మక మార్పు అనే చెప్పాలని అన్నారు. మరిన్ని మెరుగైన సేవలు తెచ్చేందుకు చట్ట సవరణలు సైతం చేస్తున్నామని తెలిపారు. 6 నెలల్లో 520 సేవలు అందు బాటులోకి తెచ్చి సుపరిపాలన దిశగా అడుగులు వేస్తామన్నారు. వాట్సప్ గవర్నెన్స్ ద్వారా పారదర్శకత పెరిగి అవినీతి కూడా తగ్గుతుందన్నారు. వాట్సప్ గవర్నెన్స్ వాడితే వ్యక్తిగత సమాచారం బయటకు లీకయ్యే సమస్యే లేదని లోకేశ్ స్పష్టం చేశారు. జగన్ ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు రూ.3 వేల కోట్లు పెట్టి దిగిపోయారని, తాము విడతల వారీగా రూ.800 కోట్ల చెల్లింపులు చేశామని చెప్పారు. జగన్ రైతులకు పెట్టిన ధాన్యం బకా యిలు, పెండింగ్ బిల్లులు, ఉద్యోగుల బకాయిలు అన్నీ తామే తీరుస్తు న్నామని వెల్లడించారు. విద్యార్థుల సంఖ్య ఖచ్చితత్వాన్ని తెలుసుకు నేందుకు ఆపార్ కార్డ్ విధానం తెస్తున్నామ న్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల డ్రాప్ ఔట్స్ నివారణకు ప్రత్యేక వ్యవస్థ తీసుకొ స్తున్నట్లు వివరించారు. తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో పోలీసుల అత్యు త్సాహంపై మంత్రి అసహనం వ్యక్తం చేశారు.

# వాసుదేవరెడ్డి డిప్యుటేషన్ పొడిగింపు

>> లేఖ రాసింది. దీంతో 2024 ఆగస్టు 25 నుంచి వాసుదేవరెడ్డి డిప్యుటేషన్ ను ఆరు నెలల పాటు పొడిగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులిచ్చింది. ఈమేరకు సీఎస్ కె.విజయానంద్ ఈ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం మద్యం కుంభకోణం కేసులో సీఐడీ విచారణను ముమ్మరం చేసింది. వైఎస్సార్సీపీ హయాంలో మద్యం సీసాలపై ముద్రించే సెక్యూరిటీ హాలోగ్రామ్‌ల తయారీ, సరఫరా టెండర్ అప్పగింత కుంభకోణంలో ఏపీ ఎస్‌బీసీఎల్ పూర్వపు ఎండీ వాసుదేవరెడ్డి పాత్రపై సీఐడీ విచారణ కొనసాగుతోంది. మరో వైపు ఆయన బెయిల్ పిటిషన్‌పై హైకోర్టులో విచారణ జరుగుతోంది. ఇటీవల జరిగిన విచా రణలో వాసుదేవరెడ్డి పాత్రపై మరిన్ని ఆధారాలు లభించాయని, పూర్తి వివరాలతో కౌంటర్ వేసేం దుకు సమయం కావాలని సీఐడీ తరఫున పీపీ ఎం.లక్ష్మీనారాయణ హైకోర్టుకు తెలిపారు. అర్హ తలేని సంస్థలకు టెండర్‌లో పాల్గొనే అవకాశ మిచ్చారని, ఇందుకోసం వాసుదేవరెడ్డికి భారీగా సొమ్ము ముట్టినట్లు పేర్కొన్నారు. వాస్తవాలను రాబట్టేందుకు కస్టోడీలోకి తీసుకుని విచారణ చేయాలని కోర్టుకు విన్నవించారు.



శుక్రవారం పార్లమెంటు భవనం వద్ద రాష్ట్రపతి ముర్ము, ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్, ప్రధాని మోడీ

# డిజిపిగా హరీష్‌కుమార్ గుప్తా బాధ్యతల స్వీకరణ

## శాంతి భద్రతల పరిరక్షణకు శక్తి మేర కృషి చేస్తానని వెల్లడి

### పోలీసు యూనిఫామ్ ఇకపై ఉండదంటేనే భావోద్వేగంగా ఉంది: మాజీ డీజీపీ ద్వారకా తిరుమలరావు

**విజయవాడ జనవరి 31 ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీ నూతన డీజీపీగా హరీష్‌కుమార్‌గుప్తా బాధ్య తలు తీసుకున్నారు.ఆయన డీజీపీ కార్యా లయంలో బాధ్యతలను పదవి విరమణ చేసిన ద్వారకా తిరుమలరావు నుంచి స్వీకరించారు. అంతకు ముందు ఏపీ డీజీపీ ద్వారకా తిరుమలరావు కు పదవీ విరమణ వీడ్కోలు పరేడ్‌ను ఘనంగా నిర్వహించారు.ఆయన ఈ రోజు రిటైరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భావోద్వేగానికి గురయ్యారు. నా జీవితంలో ఇవి ఉద్విగ్నభరిత క్షణాలంటూ వ్యా ఖ్యానించారు.యూనిఫామ్ ఇకపై ఉండదంటేనే భావోద్వేగంగా ఉంది. సర్వీసులో చేరినప్పటి నుంచి అనేక సవాళ్లు చూశా. సంప్రదాయ పోలీసింగ్ నుంచి సాంకేతిక పోలీసింగ్ వైపు మారాం. సైబర్ క్రైమ్ , గంజాయి, చిన్నా రులపై నేరాల విషయంలో చర్యలు చేపట్టాం. విపత్తుల సమయంలో ఏపీ పోలీసులు సాహ సోపేతంగా పనిచేశారు. ప్రభుత్వ సహకారం వల్లే పోలీసు వ్యవస్థను బలోపేతం చేశాను అని వివ రించారు. ఈ సందర్భంగా నూతన డీజీపీ హరీశ్ కుమార్‌గుప్తా మాట్లాడారు. తిరుమలరావు పోలీసు శాఖలో చెరగని ముద్రవేశారని కొని యాడారు. ప్రజల భద్రత, సేఫ్టీ కోసం అనేక సంస్కరణలు చేపట్టారని గుర్తు చేశారు. మత్తు పదార్థాల నియంత్రణకు ఈగల్ టీమ్ ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. నూతన డీజీపీగా నా శక్తిమేర పని చేస్తా. ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తా. సైబర్ నేరాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి పెడతాం. సోషల్ మీడియాలో అసభ్య పోస్టులు పెట్టేవారిపై కఠిన చర్యలు తీసుకుంటాం. అస్త్రం యాప్ ట్రాఫిక్ నియం త్రణలో ఓ మైలు రాయి అని హరీశ్‌కుమార్ గుప్తా పేర్కొన్నారు.

# గత ప్రభుత్వ వైఫల్యాలు విస్తృతంగా ప్రజల్లోకి

>> ఇతరత్రా క్రియాశీలకం చేయాలని భావన చేసారు. జవాళ్ల స్థానంలో కొత్తవాళ్లకు అవకాశం ఇవ్వావలనే ప్రతిపాదన ఆయన ముందుకు తెచ్చారు.ఈ విషయంలో తాను సైతం పార్టీ పదవికి దూరంగా ఉంటానని ఆయన ఇటీవల బహిరంగంగానే వెల్లడించారు.ఇందులో ఎవ్వరికి మినహ యిపులు ఉండకూడదని ఆచ సూచించారు. తద్వారా పొలిట్ బ్యూరోలో కూడా తన వర్గాన్ని లోకేశ్ రెడీ చేసుకోబుతున్నారనే విమర్శలున్నా,పార్టీ అధ్యక్షుడు చంద్రబాబు చర్చించిన తరువాత ఈ ప్రతిపాదన తెచ్చారం టున్నారు. లోకేష్ ప్రతిపాదనలపై నేటి పొలిట్ బ్యూరో సమావే శంలో కీలకంగా చర్చించారు.బ్యూరో తీసుకునే బాధ్యులతో పాటు,పార్టీ సంస్థాగత ఎన్నికల్లో క్రియా శీలకంగా చేసే వారిపై నేటి పోలీట్ బ్యూరో సమావేశంలో కీలకంగానే చర్చించారు.ఈ సమావేశంలో నారా లోకేష్‌తో పాటు పొలిట్‌బ్యూరో సభ్యులు అచ్చెన్నాయుడు, వంగలపూడి అనిత, కేఈ కృష్ణమూర్తి, అశోక్ గజపతిరాజుసోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, అశోక్ బాబు, షరీఫ్, గుమ్మడి సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు. తమ అభిప్రా యాలు వ్యక్తం చేసారు. చంద్రబాబు పార్టీ సంస్థాగత అంశాలు, సభ్యత్వం ఇతరంశాలు,సంక్షేమ కార్యక్రమాలు గురించి ఈ సమావేశంలో చర్చకు తీసుకుని వచ్చారు.ఆయన పోలిట్ బ్యూరుల సభ్యులు అభిప్రాయాలు తీసుకున్నారు.ఇందుకు సంబంధించిన మార్పులు చేర్పులపై మే నెలలో పార్టీ మహానాడు టీడీపీ నిర్ణయం వెల్లడవుతుంది.ఈసారి మహానాడును ఘనంగా నిర్వహించాలని సమావేశంలో టీడీపీ భావిస్తోంది.ఈలోపు పొలిట్ బ్యూరోలో మార్పులు, చేర్పులు లోకేశ్. చేయాలనుకుంటున్నారు నేటి పొలిట్ బ్యూరోలో ఈ అంశమే ప్రధాన అజెండాగా ఇదే అంశాన్ని ప్రస్తావించారు.. ఎవరిని తప్పించాలి.. ఎవరికి అవకాశం కల్పించాలి.. అనే అంశాలపైనే పొలిట్ బ్యూరో చర్చించింది. సభ్యులల్లో కొంత భిన్నాభిప్రాయాలు వెల్లడయ్యాయి.అయితే లోకేష్ ప్రతిపాదనలపై అందనిరి నుంచి దాదాపు సానుకూలత వచ్చిందంటున్నారు. ఒకవేళ పొలిట్ బ్యూరోలో ఏకాభిప్రాయం కుదిరితే వెంటనే మార్పులు, చేర్పులను కూడా ప్రకటించే అవకాశం తీసుకోవాలని సమావేశంలో ప్రస్తావనకు వచ్చింది.ఒకవేళ కుదరకపోతే మరో దఫా పొలిట్ బ్యూరో సమావేశమై నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని పార్టీ వర్గాలు స్పష్టం చేసారు.ఇక సీఎం చంద్రబాబు పోలిట్ బ్యూరో సభ్యులుగా ఉన్నవారి పట్ల.ఇతన పార్టీ పదవుల్లో వున్నవారి ఇటీవల కొన్ని ఇబ్బందులు తలెత్తు తున్నా విషయం చంద్రబాబు ప్రస్తావించారు. కూటమిలో భాగ స్వామ్య పక్షాలతో సమన్వయంగా వ్యవహరించాలని ఆయన ఈ సమావేశంలో స్పష్టంచేసారు. ముఖ్యంగా పార్టీలో కొంతమంది నేతలు, ఎమ్మెల్యేలు గీతలు దాటుతున్నారు. ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తున్నారు. ఇలాంటివాటిని ఎప్పటికప్పుడు అడ్రస్ చేయాలని పార్టీ భావిస్తోందని చంద్రబాబు స్పష్టం చేసారు.కొంత మంది మీడియా మీద, మహిళలపైన పార్టీ గైడ్ లైన్స్ దాటుతున్నారు. ఎవరైనా పార్టీ లైన్ దాటితే వారిపై కఠిన చర్యలు తీసుకునేలా హైకమాండ్ సిద్ధమవుతోందపి సీఎం చంద్రబాబు స్పష్టం చేసారు.. అదే సమయంలో పార్టీకి ఎంతోకాలంగా సేవ చేస్తున్నా పదవులు దక్కని వాళ్లకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలని.. తద్వారా వాళ్లను దారికి తెచ్చుకోవాలని భావిస్తోంది. మరోవైపు పార్టీలో అందరికీ పదవులు ఇవ్వడం సాధ్యం కాదు కాబట్టి వరుసగా మూడుసార్లు ఓ పదవిలో ఉన్నవాళ్లను తప్పించి ఆ పదవిని కొత్త వాళ్లకు ఇవ్వాలని లోకేశ్ ఇటీవల సూచించారు. అలా చేస్తే చాలా మందికి అవకాశాలు దొరుకుతాయనేది ఆయన ఆలోచన. త్వరలోనే ఈ దిశగా పార్టీని అంతర్గతంగా ప్రక్షాళించేం దుకు పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేశ్ సిద్ధమవుతున్నారు. ఈ అంశంలో తన.మనలేదని తాను,కేంద్రమంత్రి కింజరపు రామ్మోనాయుడు వంటి వారు ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు.కోటి సభ్యత్వాల నమోదు, పార్టీ సంస్థాగత నిర్మాణంపై సమావేశంలో చర్చించారు. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు సంస్థాగత ఎన్నికలు మహానాడు లోపు నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నామని అన్నారు. పార్టీ అధ్యక్షుడు మినహా మిగతా ఎవరైన పార్టీ పదవులు మూడేళ్లకు మించి ఉండకూడదన్న అంశంపై పొలిట్ బ్యూరో ప్రతిపాదించే అవకాశం ఉంది. ఫిబ్రవరి నుంచి ఎమ్మెల్యేలతో పాటు పార్టీ నేతలు కూడా ప్రజల వద్దకు వెళ్లేలా కార్యచరణ చేపట్టనున్నారు.ఈసారి తెలుగుదేశం మహానాడు కడపలో నిర్వహించాలని చర్చ జరిగింది. మహానాడు తర్వాత పార్టీ రాష్ట్ర, కేంద్ర స్థాయి కమిటీలు ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నారు. జగన్ ప్రభుత్వ నిర్వాకం వల్ల ఎఫ్ఆర్‌బీఎం లిమిట్ సున్నా అయిందని చంద్రబాబు విమర్శించారు. గత ఎనిమిది నెలల్లో రాష్ట్రానికి ఆరున్నర లక్షల కోట్లు పెట్టుబడులు వచ్చినా, ప్రజల్లోకి ఈ విషయాన్ని తీసుకె ళ్లటంలో మంత్రులు, ఎమ్మెల్యేలు విఫలమవుతున్నారని సీఎం అసంతృప్తి వ్యక్తం చేశారు. 2014-19 మధ్య జరిగిన తప్పిదాలు పునరావృతం కాకూడదని తేల్చిచెప్పారు. తల్లికి వందనం, అన్నదాతసుఖీభవ పథకాలు ఈ ఏడాదే ప్రారంభించాలని సీఎం స్పష్టం చేశారు. అన్నదాత సుఖీభవకి కేంద్రం 6 వేల రూపాయలు ఇచ్చినా మిగిలిన 14 వేలు రాష్ట్ర ప్రభుత్వమే భరించి 3 విడతల్లో 20 వేలు చెల్లిద్దామని చెప్పారు. రాష్ట్ర ఆదాయం పెంచే మార్గాలు అన్వేషిస్తున్నట్లు చంద్రబాబు తెలిపారు సమావేశం అనంతరం మంత్రి అచ్చెన్నాయుడు మీడియాతో మాట్లాడారు. 7 నెలల్లో ఆర్థికంగా చాలా సమస్యలు వచ్చినా ప్రతినెలా 1వ తేదీనే పింఛన్లు ఇస్తున్నామని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ఒక్కొక్కటిగా పూర్తి చేస్తున్నామని, వరదల సమయంలో ప్రతిఒక్కరికి సహాయం చేశామని గుర్తు చేశారు. సూపర్6 అమలు చేయడం లేదంటూ మాట్లాడుతున్నారని, జూన్‌లోపు సూపర్6 అమలుకు కార్యాచరణ చేస్తున్నట్లు ప్రకటించారు. పద్మ అవార్డులు పొందిన తెలుగువారికి అభినందనలు పొలిట్ బ్యూరో తెలిపింది. బాలకృష్ణకు పద్మభూషణ్ ప్రకటించటం పట్ల సభ్యులు అభినందనలు తెలిపారు. టీడీపీ సభ్య త్వాలు కోటి దాటడం పట్ల లోకేశ్‌కు అభినందనలు తెలిపారు. విశాఖ ప్లాంట్ ప్రైవేటీకరణ జరగకుండా కాపాడిన సీఎంకు పొలిట్ బ్యూరో అభినందనలు తెలిపింది. సమావేశం అనంతరం మంత్రి అచ్చెన్నాయుడు మీడియాతో మాట్లాడారు. 7 నెలల్లో ఆర్థికంగా చాలా సమస్యలు వచ్చినా ప్రతినెలా 1వ తేదీనే పింఛన్లు ఇస్తు న్నామని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ఒక్కొక్కటిగా పూర్తి చేస్తున్నామని, వరదల సమయంలో ప్రతిఒక్కరికి సహాయం చేశామని గుర్తు చేశారు. సూపర్6 అమలు చేయడం లేదంటూ మాట్లాడుతున్నారని, జూన్‌లోపు సూపర్6 అమలుకు కార్యాచరణ చేస్తున్నట్లు ప్రకటించారు. రెండు మాసాల్లో మత్స్యకారులకు డబ్బు లు చెల్లిస్తామన్న మంత్రి, యువతకు నిరుద్యోగ భృతి, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తామని చెప్పారు. వైఎస్సార్సీపీ హయాంలో తప్పు చేసిన వారిని శిక్షించేందుకు ప్రత్యేక ట్రిబ్యునల్ ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. వైఎస్సార్సీపీ పెట్టిన అక్రమ కేసుల్ని నిర్ణీత కాలపరి మితిలో ఎత్తివేసేలా చూడాలని నిర్ణయించామన్నారు. అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం జరిగేలా వారికి చెల్లించాల్సిన మొత్తం భూమి రూపంలో ఇచ్చేలా ఆలోచన చేస్తున్నామని వెల్లడించారు. స్థానిక సంస్థల్లో బీసీలకు తగ్గిన 10 శాతం రిజర్వేషన్ కోటా పునరుద్ధరణ కు చట్టపరమైన అంశాలు పరిశీలిస్తున్నట్లు వివరించారు. ఈసారి మహానాడు కడప జిల్లాలో 3 రోజుల పాటు నిర్వహిస్తామని తెలిపారు. మే 27, 28 తేదీల్లో మహానాడు తీర్మానాలు, 29న భారీ బహిరంగ నిర్వహిస్తామన్నారు. మహానా డులో జాతీయ పార్టీ అధ్యక్షుడిగా చంద్రబాబుని ఎన్నుకుంటామని వెల్లడించారు. ఎమ్మెల్యేలు నియోజకవర్గాల స్థాయిలో ప్రతి శని వారం ప్రజాదర్బార్ నిర్వహించాలని నిర్ణయించామని రాష్ట్ర టీడీపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు తెలిపారు

# సంజయ్ సస్పెన్షన్‌ను పొడిగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ

**విజయవాడ.జనవరి31,ప్రభాతవార్తప్రతినిధి:** సీఐడీ మాజీ డీజీ, ఐపీఎస్ అధికారి సంజయ్‌పై సస్పెన్షన్ పొడిగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది ఈ ఏడాది మే 31 వరకు సస్పెన్షన్ పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. సం జయ్ సస్పెన్షన్‌ను కేంద్ర హోం మంత్రిత్వ శాఖ నిర్ధారించింది. సంజయ్ సస్పెన్షన్‌పై నియమించిన కమిటీ ఇటీవల భేటీ అయ్యింది. సంజయ్‌పై సస్పెన్షన్ పొడిగించాలని కమిటీ నిర్ణయించింది. దీంతో సంజయ్ సస్పెన్షన్ పొడిగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. సీఐడీ మాజీ చీఫ్‌గా, అగ్నిమాపకశాఖ డీజీగా ఉన్న సమయంలో పలు అవకతవకలకు పాల్పడ్డారని విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఇచ్చిన నివేదికను పరిశీలించిన ప్రభుత్వం ఆయన కేసును ఏసీబీకి అప్పగించింది. కేసు నమోదు చేసిన ఏసీబీ ప్రాథమిక సాక్ష్యాధారాలు న్యాయని నివేదిక ఇవ్వడంతో పాటు ఆయనపై క్రిమినల్



కేసును నమోదు చేసింది. దీంతో సంజయ్‌ను ప్రభుత్వం సస్పెండ్ చేసింది. ఆయన సస్పెన్షన్‌ను కేంద్రహోంమంత్రిత్వ శాఖ కూడా నిర్ధారించింది. ఈ నేపథ్యంలో సంజయ్ సస్పె న్షన్‌పై రాష్ట్ర ప్రభుత్వం నియమించిన కమిటీ సమావేశమై.. ఆయన సస్పెన్షన్‌ను పొడిగించా లని నిర్ణయించారు. ఇందులో భాగంగా మే 31 వరకు పొడిగిస్తూ కమిటీ సిఫార్సు చేసిన నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించింది. శుక్రవారం సంజయ్ సస్పెన్షన్‌ను పొడిగిస్తూ ప్రభుత్వం ఆదేశాలను విడుదల చేసింది.

# ఎమ్మెల్యేలు రాజీనామా

>> రిషి, ఆదర్శనగర్ పవన్‌శర్మ, బిఎస్ జాన్, బిజ్వాసన్‌లు కూడా తమతమ ఎమ్మెల్యేల పదవులకు రాజీనామాలు చేసారు. రాజీనామాలు చేసిన ఈ ఏడుగురు ఎమ్మెల్యేలకు ఈసారి అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ టికెట్లు ఇవ్వలేదు. దీనితో ఎన్ని కల్లో పోటీలోలేని ఈ ఏడుగురు శుక్రవారం రాజీ నామాచేసారు. ఏపార్టీలో చేరాతమన్నది మాత్రం వారు స్పష్టంచేయలేదు. 70 మంది ఎమ్మెల్యేలున్న ఢిల్లీ అసెంబ్లీకి ఫిబ్రవరి ఐదోతేదీ పోలింగ్ జరు గుతుంది. ఫిబ్రవరి 8న కౌంటింగ్ నిర్వహించి ఫలితాలు ప్రకటిస్తారు.

# గాడిన పడుతున్న రాష్ట్రం

>> మిగతా ఉపాధ్యాయ సంఘాల మద్దతు ఉందని ఈ సందర్భంగా అభ్యర్థులు సీఎంకు తెలిపారు. ఉభయ గోదావరి జిల్లాలు, ఉమ్మడి కృష్ణాగుంటూరు జిల్లాల గ్యాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పేరా బత్తుల రాజశేఖర్, ఆలపాటి రాజేంద్ర ప్రసాద్‌లను భారీ మెజారిటీతో గెలిపించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ఎన్డీఏ పక్షాలతో సమన్వయ సమావేశాలు పెట్టుకుని పని చేయాలని సూచించారు.ఎవరూ ఓవర్ కాన్ఫిడెన్స్‌లో ఉండొద్దని హితవు పలికారు. ఎన్నికల్లో అత్యుత్సహం పనికి రాదు క్లస్టర్, యూనిట్, బూత్, ఇన్‌ఛార్జ్‌లతో పాటు, జనసేన, బీజేపీ కమిటీల నేతలతో ముం దుకెళ్లాలని.ఈ విషయంలో మనమంతా ఏకపక్షమనే దిశలో మన అడుగులు పడాలన్నారు. మొదటిసారి గెలిచిన ఎమ్మెల్యేలు, కొత్తగా రాజకీయాల్లోకి వచ్చిన నేతలు మరింత చిత్తశుద్ధితో పని చేయాలని సూచించారు. రాత్రికి రాత్రి అన్నీ జరిగిపోతాయని చెప్పడం లేదని, గాడి తప్పిన వ్యవస్థలను సరిదిద్దుతున్నా మని సీఎం వెల్లడించారు. రాష్ట్రంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని అమలు చేసే దిశలో కూటమి ప్రభుత్వం ఉంటుందన్నారు.ప్రజలకు ఎప్పటికప్పుడు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు వివరించాలన్నారు.

# 6.8% ఆర్థిక వృద్ధి

>> ఆర్థికసర్వేలో సూచించారు. ప్రైవేటు వినియోగం కూడా స్థిరంగా ఉందని ఆదాయ వ్యయాలు సమన్వయం సంతులనంచేసుకుంటూ పోతుంటే 2026లో ఆర్థికవృద్ధి 6.3 నుంచి 6.8 శాతంగా ఉంటుందని ప్రభుత్వం అంచనావేసింది. 2020-201 సంవత్సరంనుంచి కూడా జిడిపి రేటు 6.3 నుంచి 6.8శాతంగానే ఉంటోందని కొవిడ్ సంవత్సరంలో మాత్రం భారత్ ప్రతికూల వృద్ధిరేటు అంటే 5.8శాతంగా నమోదయింది. 2021-22 సంవత్సరంలో జిడిపి రేటు 9.7శాతంగా ఉందని 2022-23లో ఏడుశాతం, గత ఆర్థికసంవత్సరంలో 8.2శాతంగా ఉందని ఆర్థికసర్వేలోప్రస్తావించారు. అలాగే ఆహారద్రవ్యో ల్బణం మరింత తగ్గుతుందని సీజనల్‌గా కూరగాయల ధరలు కొంతమేర తగ్గుతాయని, ఖరీఫ్ పంటల దిగుబడులు వచ్చే అవకాశం ఉందని అందువల్ల ద్రవ్యోల్బణం మరింత తగ్గుతుందని అంచనా.

వాణిజ్యరంగంలో అనిశ్చితి, భౌగోళిక ఉద్రిక్తతలవల్లనే కొన్ని సవాళ్లు ఉంటాయన్నారు. ఇప్పటికే భారత్‌ప్రపంచస్థాయిలో పోటీతత్వంతో ముందుకుపోతోందని, దేశీయ ప్రాథమిక సూత్రాలను అమలుచేసుకుంటూ మరింత ముందుకు పోతుందని అన్నారు. క్రమానుగతంగా చేపట్టే సంస్కరణలు, నిబంధనల సడలింపులతో మరింత ముందుకు పోగలమని ఆర్థికసర్వేలో చూపించారు. కృత్రిమ మేధ ఫ్రేమ్‌వర్క్‌లో దుర్వి నియోగం అరికట్టే టెక్నాలజీని కూడా అమలు చేయాలని సూచించారు. కార్పొరేట్ బాండ్ల మార్కెట్లలో ఎంట్రీ వ్యయాలు, సమాచార వ్యాప్తి, సెకండరీ మార్కెట్ సమస్యలు వంటి వాటిని పరిష్కరిస్తే ఈరంగంలోకి మరింత నగదులభ్యత పెరుగుతుందని అంచనావేసింది. 2024లో రూపాయి తరుగుదల బౌగోళిక ఉద్రిక్తతలకారణంగా డాలర్ ఒక్కసారిగా పెరగడం, అమెరికా ఎన్నికల పరంగా కొంత అనిశ్చితి కూడా రూపాయి క్షీణతకు దోహదంచేసింది.

2025లో మార్కెట్లు కొంత సర్దుబాటుకు గురవుతాయి. కొత్త రిటైల్ ఇన్వె స్టర్లుభారీ సంఖ్యలో పెట్టుబడులు పెట్టేందుకు ముందు కువస్తారని ఆర్థికసర్వేలో అంచనా వేసారు.

# ప్రజాస్వామ్యానికి బిజెపి తూట్లు

>> పార్లమెంటులో హోంమంత్రి అమిత్ షా అవమానకరంగా మాట్లాడడాన్ని తీవ్రంగా ఖండించామని, అమిత్ షా రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ డిసెం బర్ 31న వామపక్ష పార్టీలు నిరసన కార్యక్రమం నిర్వహించాయని అయినా ప్రధాని నరేంద్ర మోడీ దీనిపై నోరు ఎత్తడం లేదని విమర్శించారు. ఛత్తీస్గఢ్ ఎన్ కౌంటర్లపై సిపిఐ నిజ నిర్ధారణ కమిటీ నిజానిజాలను నిగ్గుతేలుస్తుందని చెప్పారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడుతున్న మేధావులను జైలుకు పంపుతున్నారని, వారికి బెయిల్ కూడా రాకుండా చేస్తున్నారని, ప్రశ్నిస్తున్న గొంతులను కేంద్ర ప్రభుత్వం అణిచివేస్తోందని రాజా అన్నారు. 1991 ప్రార్థన స్థలాల చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలపై సుప్రీం కోర్టును ఆశ్రయించినట్లు చెప్పారు.విశాఖ ఉక్కు కర్మాగారం ప్రైవేటీకరణకు సిపిఐ పూర్తిగా వ్యతిరేకమని, కార్యవర్గ సమావేశాల్లో విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా తీర్మానం చేసినట్టు తెలిపారు. సిపిఐ జాతీయ మహాసభలు సెప్టెంబర్ 21 నుంచి 25 వరకు చండీగఢ్ లో నిర్వహిం చనునట్టు తెలిపారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ మాట్లాడుతూ విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరించబోమని కేంద్రం నుంచి స్పష్టమైన ప్రకటన రాలేదని అన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ కోసం సొంత గనులు ఇస్తామని కేంద్రం చెప్పలేదని, విశాఖ స్టీల్ ప్లాంట్ సమస్యకు శాశ్వత పరిష్కారాన్ని కేంద్ర ప్రభుత్వం చూపించలేదని విమర్శించారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం లౌకిక రాజ్యం విధానానికి విరుద్ధంగా వ్యవహరిస్తూ మైనారిటీలను ద్వితీయ శ్రేణి పౌరులుగా చూస్తోందని విమర్శించారు. పార్టీ శతవార్షికోత్సవాల ముగింపు కార్యక్రమం డిసెంబర్ 26న ఖమ్మంలోనూ, డిసెంబర్ 24, 25 తేదీల్లో విజయవాడలో అంతర్జాతీయ సదస్సు లు జర పాలని కార్యవర్గ సమావేశం నిర్ణయం మేరకు ఈ కార్యక్రమాల విజయ వంతానికి పార్టీ శ్రేణులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. పార్లమెంటు బడ్జెట్ సమావేశాల్లో శుక్రవారం రాష్ట్రపతి ప్రసంగములు కుంభమేళా ప్రమాదాలపై ప్రస్తావన లేదని విమర్శించారు. సమావేశంలో సీపీఐ జాతీయ కార్యదర్శివర్గ సభ్యులు అజీజ్ పాషా, సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జె.వి.సత్యనారాయణ మూర్తి, సీపీఐ విశాఖ జిల్లా కార్యదర్శి ఎం.పైడిరాజు తదితరులు పాల్గొన్నారు.

# 3వ ఆర్థిక వ్యవస్థగా మారుతున్న భారత్

>> వంటి వివిధ బహుపాక్షిక వేదికలపై ప్రపంచం భారత్‌శక్తిసామర్థ్యాలు, ఉద్దేశ్యాలను గుర్తించిందని ప్రపంచ అస్థిరత సమయంలో భారత్ ఆర్థిక, సామాజిక, రాజకీయ స్థిరత్వానికి మూల స్తంభంగా మారి ప్రపంచానికి ఒక ఉదాహరణగా నిలిచిందన్నారు. ప్రభుత్వం రెండువేల కోట్ల ఖర్చుతో మిషన్ మౌసమ్‌ను ఏర్పాటుచేసి రైతులకు ప్రయోజనం కలిగించిందని, రైతులకు గిట్టుబాటుధరలు అందించేందుకు నిరంతరం శ్రమిస్తోందని అన్నారు. పిఎం జన్మాన్‌యోజన, ధర్తీఆబా గిరిజన గ్రామ్ ఉత్కర్ష్ అభియాన్ వంటివి గిరిజన సంక్షేమం పట్ల చిత్తశుద్ధిని సూచిస్తున్నాయన్నారు.
సికిల్‌సెల్ రక్తహీనతకు సంబంధించి ఆరోగ్యసమస్యలు కూడా ప్రత్యేక జాతీయ మిషన్‌పరిధిలో ఇప్పటివరకూ ఐదు కోట్లమందిని పరీక్షించారన్నారు. పేదరిక నిర్మూలనకోసం కృషిచేస్తున్న ప్రభుత్వం 25 కోట్లమందిని పేదరికంనుంచి విముక్తి కల్పించిందని, అర్హులందరికీ లబ్ధిచేకూరేలా సంక్షేమపథకాలను వేగంగా అమలుచేస్తున్నామన్నారు.
మధ్యతరగతిప్రజల సొంతింటి కలను నెరవేరుస్తున్నామని, అదనంగా మూడు కోట్ల కుటుంబాలకు ఇళ్లనిర్మాణంకోసం ప్రధానమంత్రి ఆవాస్‌యోజన పొడిగించా మనానరు. ఆయుష్మాన్‌భారత్‌పథకం కింద 70 ఏళ్లపైబడిన ఆరుకోట్లమంది వృద్ధులకు ఆరోగ్యబీమా అందిస్తోందని, అమృత్‌భారత్; నమోభారత్‌రైళ్లు నడుస్తున్నాయని, విద్యారంగంపై ప్రత్యేక ఫోకస్‌పెట్టియువతకు కొత్త ఉపాధి అవకాశాలు అందిస్తున్నట్లు తెలిపారు. కొత్త విద్యావిధానంతో ఆధునిక విద్యా వ్యవస్థను ఏర్పాటుచేసామని అన్నారు. చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్లు గొప్ప ముందడుగు అని నేషనల్ రూరల్ లైవ్లీహుడ్‌మిషన్‌కింద 91 లక్షలకుపైగా స్వయం సహాయక బృందాలకు సాధికారత కల్పించి మూడుకోట్లమందిని లక్‌పతీ దీదీగా మార్చాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. భారత్ గ్లోబల్ ఇన్నొవేషన్ పవర్‌హౌస్‌గా మార్చడమే మా లక్ష్యం అని నేషనల్ రీసెర్చ్ ఫౌండేషన్ ప్రారంభించామని, కృత్రిమ మేధరంగంలో భారత్ ఎఐమిషన్ మొదలుపెట్టా మన్నారు. మానవసహిత అంతరిక్షప్రయోగం గగన్‌యాన్‌ను ప్రయోగించేరోజు ఎంతో దూరంలోలేదని, ఎంఎస్‌ఎంఇలకు క్రెడిట్ గ్యారటీ పథకాలు, ఇకామర్స్ ఎగుమతి కేంద్రాలు దేశంలో అన్ని రంగాల్లో వ్యాపారాలను ప్రోత్సహిస్తున్నా యని అన్నారు.
డిజిటల్ టెక్నాలజీలో ప్రపంచ వేదికపై భారత్ కీలకంగా ఉందని యుపిఐ లావాదేవీల వ్యవస్థ విజయాన్ని అభివృద్ధిచెందిన దేశాలుకూడా ప్రశంసిం చాయని, మెట్రోరైల్ నెట్‌వర్క 1000 కిలోమీటర్లు దాటిందని, ప్రపంచంలోనే మూడో అతిపెద్ద నెట్‌వర్క్‌గా నిలిచిందన్నారు. ఆరోగ్య సంరక్షణకోసం దేశంలో 1.75 లక్షల ఆరోగ్యమందిర్‌లను ఏర్పాటుచేసామని, కేన్సర్ వ్యాధిగ్రస్తులకోసం వారు ఉపయోగించే ఔషధాలపై కస్టమ్స్ సుంకం రద్దుచేసామని, గర్భిణులు, పిల్లల వ్యాక్సినేషన్‌కోసమే యువిన్‌పోర్టల్ పనిచేస్తోందన్నారు. జమ్ముకాశ్మీర్‌లో 370 అధికరణం రద్దుతర్వాత పరిస్థితులు ఎంతో మెరుగయ్యాయని, సంస్కరణలు, పనితీరు, పరివర్తన అనేవి ప్రభుత్వ పాలనకు బలమైన స్తంభా లుగా మారాయన్నారు. సరిహద్దుల రక్షణ, అంతర్గతభద్రతకోసం ప్రభుత్వం చరిత్రాత్మక నిర్ణయాలు తీసుకుందని, వామపక్ష అతివాదానికి వ్యతిరేకంగా పోరాటం చివరిదశకు చేరిందని, నక్సల్స్ ప్రభావితజిల్లాలసంఖ్య 38కి తగ్గింద న్నారు. సామాజిక ఆర్థిక రాజకీయ సుస్థిరలతో ప్రపంచానికే భారత్ స్ఫూర్తి దాయకమని ఇపుడు వికసిత్‌భారత్ నిర్మాణమే మనముందున్న ఏకైకలక్ష్యమని రాష్ట్రపతి ద్రౌపదిముర్ము అన్నారు.

# నేటి నుంచి పెంపు

>> విలువలపై సగటున 6%శాతం వరకు పెంపు ఉంది. దీనిపై ప్రభుత్వం ప్రత్యేక కమిటీ ద్వారా శాస్త్రీయ విధానంలో అధ్యయనం చేయించింది. రిజిస్ట్రేషన్ విలువల పెంపును దృష్టిలో పెట్టుకొని క్రయ, విక్రయదారులతో శుక్రవారం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో రద్దీ కనిపించింది. విశాఖ, కాకినాడ, విజయవాడ, గుంటూరు, ఒంగోలు, నెల్లూరు, ఇతర నగరా ల్లో ఈ పరిస్థితి నెలకొంది. రోజూ సగటున 40 రిజిస్ట్రేషన్లు ఉండే కార్యాలయాల్లో 60,80 చొప్పున నమోదయ్యాయి.

## వారం - వర్జ్యం

తేది : 01-02-2025, శనివారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
మాఘమాసం, ఉత్తరాయణం,
శిశిర ఋతువు, శుక్లపక్షం,
శుక్ల తదియ ఉ.11.39
పూర్వాభాద్ర రా.2.32
వర్జ్యం ఉ.10.10-11.40
దు.ఉ.6.48-8.21
శుభసమయం : ఉ.8.30-9.15, సా.4.00-5.00
రాహుకాలం - ఉ.9.00-10.30

## వార్తాఫలం

**మేషం:** చికాకులు, మానసిక అశాంతి. ఆర్థిక పరిస్థితి నిరుత్సాహ పరుస్తుంది. రుణబాధలు తప్పవు.

**వృషభం:** కీలక నిర్ణయాలలో జాప్యం జరిగిన నిదానంగా తీసుకుంటారు. ఇంటా బయట ప్రోత్సాహం లభిస్తుంది.

**మిథునం:** ఆలోచనలు నిలకడగా ఉండవు. రుణవత్తిడులు ఎదురై చికాకులు పెడతాయి. వాహన సౌఖ్యం.

**కర్కాటకం :** నూతన ప్రయత్నాలు ఫలిస్తాయి. పనులలో విజయం సాధిస్తారు. కాంట్రాక్టు లభిస్తాయి.

**సింహం:** దూరప్రాంతాల నుండి వచ్చిన ఆహ్వానాలు ఆశ్చర్యపరుస్తాయి. దైవ దర్శనాలు. వాహనాలు కొనుగోలు.

**కన్య :** వాహనయోగం. దూర ప్రయాణాలలో ఆటంకాలు ఎదురైన అధిగమిస్తారు. సన్నిహితుల కలయిక.

**తుల :** అనారోగ్యం. ప్రతి విషయాలలో చికాకులు ఎదురైన అధిగమించి ముందుకు సాగుతారు.

**వృశ్చికం:** వృత్తి, వ్యాపారాలలో ఆటంకాలు ఎదురైన అధిగమిస్తారు. ఖర్చులు పెరిగినా సమర్థవంతంగా తీరుస్తారు.

**ధనుస్సు:** భాగస్వామ్య వ్యాపారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. వస్తు కొనుగోలు చేస్తారు.

**మకరం:** ఇంటిలో ప్రశాంతత వాతావరణం నెలకొంటుంది. విందు, వినోదాలలో చురుకుగా పాల్గొంటారు.

**కుంభం:** కొత్తమిత్రులు పరిచయ మవుతాయి. సంఘంలో ఆదరణ పొందుతారు. నూతన వస్తువులు కొనుగోలు.

**మీనం :** దూరప్రాంతాల నుండి వచ్చిన సమాచారం ఆనందం కలిగిస్తుంది. వస్త్రా కొనుగోలు వివాదాలకు దూరంగా వుండండి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

1-2pg10.qxd:1-2pg10.qxd 01/01/01 8:32 AM Page 1



# రంజీలోనూ స్టార్స్ ఫెయిల్


రోహిత్ శర్మ


రిషబ్ పంత్


శ్రేయస్ అయ్యర్


కెఎల్ రాహుల్


యయశ్వి జైస్వాల్

## రాణించ లేని ప్లేయర్లు

### దేశవాళీ పట్ల నో సీరియస్

**న్యూఢిల్లీ:** బిసిసిఐ అల్టిమేటం జారీ చేయడం వల్ల టీమ్ఇండియా స్టార్ ప్లేయర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, రిషభ్ పంత్, శ్రేయస్ అయ్యర్, కేఎల్ రాహుల్, యశస్వీ జైస్వాల్, రవీంద్ర జడేజా, శుభ మన్ గిల్ ఇటీవల రంజీ ట్రోఫీ బరిలో నిలిచారు. ఇటీవల కాలంలో సీనియర్లు రోహిత్, విరాట్ సహా కుర్రాళ్లు సైతం ఫామ్‌కోల్పోవడం వల్ల ఆటగాళ్లంతా దేశవాళీ టోర్నీల్లో కచ్చితంగా ఆడాలని నిబంధన పెట్టింది. ఈ క్రమంలో రోహిత్ సహా పలువురు ఇప్పటికే రంజీలో ఓ మ్యాచ్ ఆడేశారు. కోహ్లీ, రాహుల్ గురువారం ఢిల్లీ తరఫున బరిలోకి దిగారు. అయితే ఇక్కడే అందరికీ ఓ ప్రశ్న తలెత్తుతోంది. రంజీలో ఆడాలని బిసిసిఐ నిబంధన మేరకు స్టార్ ప్లేయర్లంతా బరిలోకి దిగినా, ఈ టోర్నీకి వీళ్లిచ్చిన ప్రాధాన్యం ఎంత అనే ప్రశ్న తలెత్తుతోంది. వాళ్లు దీన్ని ఏమాత్రం సీరియస్‌గా తీసుకోలేదనేది ఫలితాలను బట్టి అర్థమవుతోంది. ఈ సీజన్‌లో వీళ్లంతా ఒక మ్యాచ్‌కే పరిమితం అవ్వడం, అందులోనూ పెద్దగా రాణించకపోవడం వల్ల దేశవాళీలో బరిలోకి దిగి ఏం లాభం అనే అభిప్రాయం తలెత్తుతోంది. రోహిత్, యశస్వి జైస్వాల్, శ్రేయస్ అయ్యర్ గత వారం జమ్ము కశ్మీర్‌తో రంజీ మ్యాచ్‌లో బరిలోకి దిగారు. కానీ, ఈ ముగ్గురూ పేలవ ప్రదర్శనే చేశారు. వరుసగా రెండు ఇన్నింగ్స్‌ల్లో రోహిత్ 3, 28, జైస్వాల్ 4, 26, శ్రేయస్ 11, 17 పరుగులకు పరిమితమయ్యారు. మరోవైపు ఢిల్లీ తరఫున ఆడిన రిషబ్ పంత్ సైతం రెండు ఇన్నింగ్స్‌ల్లో 1, 17 పరుగులే చేశాడు. పంజాబ్‌కు ప్రాతినిధ్యం వహించిన శుభ్‌మన్ గిల్ తొలి ఇన్నింగ్స్‌లో విఫలమైనా, రెండో ఇన్నింగ్స్‌లో సెంచరీ సాధించాడు. ఇక జడేజా బౌలింగ్‌లో రాణించాడు. ఇక చానాళ్ల తర్వాత గురువారం రంజీ మ్యాచ్ బరిలోకి దిగిన రాహుల్ విఫలం అయ్యాడు. క్రీజులో సెటిల్ అయినట్లే కనిపించిన ఈ కర్నాటక బ్యాటర్ మంచి ప్రారంభాన్ని భారీ స్కోరుగా మలచలేకపోయాడు. హర్యానా, కర్నాటక జట్ల మధ్య జరిగిన ఈ మ్యాచ్‌లో రాహుల్ 37 బంతులు ఎదుర్కొన్నాడు. 4 ఫోర్ల సాయంతో 26 పరుగులు చేశాడు. అయితే ఎవరెలాంటి ప్రదర్శన చేశారన్నది పక్కన పెడితే, వీళ్లంతా ఈ సీజన్లో ఒక్క మ్యాచ్‌కే పరిమితం కావడం ఇప్పుడు చర్చనీయాంశం అవుతోంది. మరికొన్ని రోజుల్లో ఛాంపియన్స్ ట్రోఫీ ప్రారంభం కానున్న నేపథ్యంలో, ఆ టోర్నీ ప్రాక్టీస్ శిబిరంలో పాల్గొనడం కోసం వీళ్లంతా తర్వాతి రంజీ మ్యాచ్‌కు దూరమైనట్లు చెబుతున్నారు.



## తొలి టెస్టులో పట్టుబిగిస్తున్న ఆస్ట్రేలియా

### 610 పరుగులు వెనుకబడిన శ్రీలంక

**న్యూఢిల్లీ:** శ్రీలంకతో జరుగుతున్న తొలి టెస్టులో ఆస్ట్రేలియా పట్టు బిగిస్తోంది. రెండో రోజు ఆట ముగిసే సమయానికి శ్రీలంక 15 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 44 పరుగులు చేసింది. దీంతో లంక ఇంకా ప్రత్యర్థి తొలి ఇన్నింగ్స్ స్కోరుకు ఇంకా 610 పరుగులు వెనుకబడి ఉంది. గాలే వేదికగా జరుగుతున్న ఈ మ్యాచ్‌లో లంక బ్యాటర్లు ఒషాడోఫెర్నాండో (7), దిముత్ కరుణరత్నె (7), ఏంజెలో మాథ్యూస్ (7) అవుట్ కాగా, దినేశ్ చండీమల్ (9 బ్యాటింగ్), కమిందు మెండిస్ (13 బ్యాటింగ్) క్రీజులో ఉన్నారు. అంతకు ముందు ఆస్ట్రేలియా 154 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 654 పరుగులు చేసి తమ తొలి ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేసింది. రెండో రోజు ఆటలో ఆసీస్ స్టార్ ప్లేయర్ ట్రావిస్ హెడ్ అద్భుతమైన క్యాచ్‌తో మెరిశాడు. స్టన్నింగ్ క్యాచ్‌తో శ్రీలంక వెటరన్ ఏంజెలో మాథ్యూస్‌ను హెడ్ పెవిలియన్‌కు పంపాడు. లంక ఇన్నింగ్స్ 10వ ఓవర్ వేసిన ఆసీస్ స్పిన్నర్ నాథన్ లియాన్ మూడోబంతిని మాథ్యూస్‌కు ఆఫ్ బ్రేక్ డెలివరీగా సంధించాడు. ఆ లూపీ డెలివరీని మాథ్యూస్ ఫ్రంట్ ఫుట్ డిఫెన్స్ ఆడేందుకు ప్రయత్నం చేశాడు. కానీ బంతి బ్యాట్ ఎడ్జ్ తీసుకుని షార్ట్-లెగ్ ఫీల్డర్ కుడివైపునకు వెళ్లింది. ఈ క్రమంలో అక్కడేఉన్న హెడ్ తన కుడివైపునకు లాంగ్‌డైవ్ చేస్తూ సింగిల్ హ్యాండ్‌తో క్యాచ్ అందుకోవడంతో మాథ్యూస్ (7) నిరాశతో మైదానాన్ని వీడాడు. కాగా ఈ మ్యాచ్‌లో ఆసీస్ బ్యాటర్లలో ఓపెనర్ ఉస్మాన్ ఖ్వాజా (352 బంతుల్లో 232 పరుగులు, 16 ఫోర్లు, 1సిక్స్) కెరీర్లో తొలి డబుల్ సెంచరీ నమోదు చేసుకోగా, అరంగ్రేట ఆటగాడు జోస్ ఇంగ్లిస్ (94 బంతుల్లో 102 పరుగులు, 10 ఫోర్లు, 1 సిక్స్), స్టీవ్ స్మిత్ (251 బంతుల్లో 141 పరుగులు, 12 ఫోర్లు, 2సిక్సులు) సెంచరీలతో మెరిశారు. ఇక ఆస్ట్రేలియా ఇప్పటికే వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్‌కు అర్హత సాధించింది.


శ్రీకాంత్


శంకర్

## థాయ్‌లాండ్ మాస్టర్స్ బ్యాడ్మింటన్‌లో..

### క్వార్టర్స్‌లోకి శ్రీకాంత్, శంకర్

**న్యూఢిల్లీ;** థాయ్‌లాండ్ మాస్టర్స్-300 బ్యాడ్మింటన్ టోర్నమెంట్ పురుషుల సింగిల్స్ విభాగంలో భారత ప్లేయర్లు కిడాంబి శ్రీకాంత్, శంకర్ ముత్తుస్వామి సుబ్రమణియన్ క్వార్టర్ ఫైనల్లోకి దూసుకెళ్లారు. అలాగే ఇదే టోర్నమెంట్‌లో మహిళల సింగిల్స్ విభాగంలో రక్షిత శ్రీ రామరాజ్ క్వార్టర్ ఫైనల్ బెర్తును ఖరారు చేసుకుంది. బ్యాంకాక్‌లో జరిగిన ప్రిక్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌లో శ్రీకాంత్ 21-19, 21-15తో హాంకాంగ్‌కు చెందిన జేసన్ గుణవాన్‌పైన, అలాగే శంకర్ 9-21, 21-10, 21-17తో ఇండోనేసియాకు చెందిన చికో ద్వి వర్ధోయోపైన, మహిళల సింగిల్స్ విభాగంలో రక్షిత శ్రీ 21-15, 21-12తో చైనీస్ తైపీకి చెందిన క్లా టాంగ్ టుంగ్‌పై గెలుపొందారు.
ఇక మిక్స్‌డ్ డబుల్స్ ప్రిక్వార్టర్ ఫైనల్లో భారత్‌కు చెందిన ప్లేయర్లు గద్దె రుతిక్వ శివాని-రోహన్ కపూర్ ద్వయం 19-21, 15-21తో థాయ్లాండ్‌కు చెందిన రచాపోల్- నాథమోన్ జంట చేతిలో ఓడిపోయింది.

## మహిళల అండర్ 19 వరల్డ్ కప్‌లో..

# టైటిల్ పోరుకు భారత్

- సెమీస్‌లో 9 వికెట్ల తేడాతో ఇంగ్లండ్ ఓటమి
- ఫిబ్రవరి 2న ఫైనల్ పోరు



**న్యూఢిల్లీ:** ఐసిసి మహిళల అండర్-19 టి20 ప్రపంచ కప్-2025 టోర్నమెంట్‌లో ఇంగ్లండ్‌పై జరిగిన సెమీఫైనల్ పోరులో భారత్ ఘన విజయం సాధించింది. కౌలాలంపూర్‌లోని బేయూమస్ ఓవల్ స్టేడియంలో శుక్రవారం జరిగిన సెమీఫైనల్ మ్యాచ్‌లో డిఫెండింగ్ చాంపియన్ భారత్ తన జోరు కొనసాగించింది. లీగ్ దశ, సూపర్ సిక్స్ దశల్లో సత్తా చాటుతూ జైత్రయాత్ర యాత్రను కొనసాగించిన భారత్ అమ్మాయిలు సెమీ ఫైనల్లోనూ అదరగొట్టారు. ఫలితంగా వరుసగా రెండోసారి భారత్ ఈ ఐసిసి టోర్నీ ఫైనల్లో అడుగుపెట్టింది. ఈ రెండో సెమీ ఫైనల్ మ్యాచ్‌లో టాస్ గెలిచిన ఇంగ్లండ్ తొలుత బ్యాటింగ్ చేసింది. నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 113 పరుగులు చేసింది. ఓపెనర్ డేవీనా పెరిన్ 45 పరుగులతో సత్తా చాటగా, మరో ఓపెనింగ్ బ్యాటర్ జెమీమా స్పెన్స్ మాత్రం 9 పరుగులకే పరిమితమైంది. ఇక కెప్టెన్ అబీ నోర్‌గ్రోవ్ 30 పరుగులతో రాణించగా, లోయర్ ఆర్డర్‌లో అమూ సురేన్‌కుమార్ 14 పరుగులతో అజేయంగా నిలిచింది. మిగతా వాళ్లలో ట్రూడీ జాన్సన్ డకౌట్ కాగా, చార్లెట్ స్టబ్స్ (4), కేటీ జోన్స్ (0), ప్రిషా తానావాలా (2), చార్లెట్ లాంబర్ట్ (0) కూడా పూర్తిగా విఫలమయ్యారు. భారత బౌలర్లలో పరుణిక సిసోడియా, వైష్ణవిశర్మ ఒక్కొక్కరూ 3 వికెట్లతో చెలరేగగా, ఆయుశీ శుక్లా 2 వికెట్లు పడగొట్టింది. ఇక స్వల్ప లక్ష్యంతో బరిలోకి దిగిన భారత జట్టు కేవలం ఒక్క వికెట్ నష్టపోయి పని పూర్తి చేసింది. ఓపెనర్ జి. కమలిని అర్ధ శతకం (50 బంతుల్లో 56 రన్స్, నాటౌట్)తో మెరవగా, గొంగడి త్రిష 29 బంతుల్లో 35 పరుగులు చేసింది. అదే సమయంలో త్రిషను ఇంగ్లండ్ బౌలర్ ఫోబే బ్రెట్ ఔవుట్ చేయగా, కమలినికి తోడుగా వన్‌డౌన్‌లో ఆడిన సనికా చాల్కె 11 పరుగులతో అజేయంగా నిలిచింది. 15వ ఓవర్లో కమలిని ఫోర్ బాదడంతో భారత్ విజయం ఖరారైంది.

## మహిళల అండర్ 19 టి20 ప్రపంచ కప్‌లో..

# ఫైనల్స్‌కు దక్షిణాఫ్రికా

**న్యూఢిల్లీ;** ఐసిసి మహిళ అండర్-19 టీ20 వరల్డ్ కప్-2025 టోర్నీలో సౌతాఫ్రికా ఫైనల్స్‌కు దూసుకెళ్లింది. ఆస్ట్రేలియా మహిళా జట్టును ఓడించి టైటిల్ పోరుకు అర్హత సాధించింది. వరల్డ్ కప్ తాజా ఈవెంట్లో ఇప్పటికే గ్రూప్1 నుంచి భారత్, ఆస్ట్రేలియా, గ్రూప్2 నుంచి దక్షిణాఫ్రికా, ఇంగ్లండ్ సెమీ ఫైనల్స్‌కు చేరాయి. ఈ క్రమంలో శుక్రవారం ఉదయం సౌతాఫ్రికా ఆస్ట్రేలియా మధ్య తొలి సెమీ ఫైనల్ మ్యాచ్ జరిగింది. కౌలలంపూర్లోని బేయూమస్ ఓవల్ మైదానంలో టాస్ గెలిచిన ఆసీస్ అండర్ 19 మహిళా జట్టు తొలుత బ్యాటింగ్ ఎంచుకుంది. అయితే, సౌతాఫ్రికా బౌలర్ల దెబ్బకు కంగారు జట్టు బ్యాటర్లు ఎక్కువసేపు క్రీజులో నిలవలేకపోయారు. ఓపెనర్లలో ఇనెస్ మెకియోన్ డకౌట్ కాగా, గ్రేస్ లియాన్స్ 2 పరుగులే చేసి అవుటైంది. ఇక వన్డౌన్‌లో వచ్చిన కెప్టెన్ లూసీ హామిల్టన్ 18 పరుగులు చేయగా, మిగతా వాళ్లలో ఎలియనోర్ లారోసా (7), హస్రత్ గిల్ (1), ఖ్లోయే ఐన్స్‌వర్త్ (1), లిలీ బాసింగ్ వైట్ (2), టెగాన్ విలియమ్సన్ (3) పూర్తిగా విఫలమయ్యారు.
అయితే, మిడిలార్డర్ బ్యాటర్ కాయిమే బ్రే 36 పరుగులతో రాణించగా, ఎల్లా బ్రిస్కో మెరుపు ఇన్నింగ్స్ ఆడింది. 17 బంతుల్లో 4 ఫోర్ల సాయంతో 27 పరుగులతో అజేయంగా నిలిచింది. వీరిద్దరి కారణంగా ఆస్ట్రేలియా నిర్ణీత 20 ఓవర్లలో 8వికెట్ల నష్టానికి 105 పరుగులు చేయగలిగింది. ఇక సౌతాఫ్రికా బౌలర్లలో ఆష్లేవాన్ విక్ 4 వికెట్లతో చెలరేగగా, ఎంతబిసెంగ్ నిని, కెప్టెన్ కైలా రెయ్‌నెకె, షేష్నీ నాయుడు ఒక్కో వికెట్ పడగొట్టారు. ఇక స్వల్ప లక్ష్యంతో బరిలోకి దిగిన సౌతాఫ్రికాకు ఓపెనర్ జెమ్మా బోతా (24 బంతుల్లో 37 రన్స్) శుభారంభం అందించగా, మరో ఓపెనర్ సిమోనే లౌరెన్స్ (5) మాత్రం నిరాశపరిచింది. వన్‌డౌన్ బ్యాటర్ ఫే కౌలింగ్ (7) కూడా విఫలం కాగా, కైలా కెప్టెన్ ఇన్నింగ్స్ బాధ్యతాయుతంగా ఆడి 26 బంతుల్లో 26 పరుగులు చేసింది.

# రికార్డుస్థాయిలో ఐఫోన్ల సేల్స్

**న్యూఢిల్లీ, జనవరి 31:** భారత్‌లో ఆపిల్ విక్రయాలు జోరందుకున్నాయి. గతంలో ఎన్నడూ లేనంతగా రికార్డు స్థాయిలో విక్రయాలు నమోదయ్యాయి. ఈ విషయాన్ని కంపెనీ సిఇఒ టిమ్ కుక్ శుక్రవారం వెల్లడించాడు. అదే సమయంలో భారత్‌లో అత్యధికంగా అమ్ముడైన స్మార్ట్‌ఫోన్ మోడల్‌గా అవతరించిందన్నారు. అక్టోబరు-డిసెంబరు త్రైమాసికంలో ఐఫోన్ రికార్డు స్థాయిలో అమ్మకాలను నమోదు చేసిందని టిమ్ కుక్ తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా ఐ ఫోన్ రెండో అతిపెద్ద స్మార్ట్‌ఫోన్ మార్కెట్ అని పేర్కొన్నారు. ఇక పిసిలు, ట్యాబ్లెట్లకు మూడో అతిపెద్ద మార్కెట్‌గా ఆపిల్ నిలిచిందన్నారు. భారత్‌లో అత్యధికంగా అమ్ముడైన స్మార్ట్‌ఫోన్ మోడల్‌గా ఐఫోన్ నిలవడం ఇదే తొలిసారి. భారత్‌తో పాటు అమెరికా, చైనా, బ్రిటన్, ఫ్రాన్స్, ఆస్ట్రేలియా, జపాన్ దేశాల్లో వీటి విక్రయాలు జోరందుకున్నట్లు కుక్ తెలిపారు. కౌంటర్ పాయింట్ రీసెర్చ్ ప్రకారం 2024లో విలువపరంగా ఆపిల్ 23 శాతం, శాంసంగ్ 22 శాతం మార్కెట్ వాటాతో నిలిచాయి. వివో 16శాతం, ఒప్పో 14శాతం, షావోమి 9శాతం వాటాతో తర్వాత స్థానాల్లో నిలిచాయి. ఆపిల్ ప్రత్యేకంగా భారత్‌దేశంపై ఆసక్తిగా ఉందని టిమ్‌కుక్ తెలిపారు. ఆపిల్ ఇంటెలిజెన్స్‌ను ఇంగ్లీష్‌తో సహా మరిన్ని భాషలకు సపోర్ట్ చేసేలా తీసుకొస్తామని వెల్లడించారు. భారత్‌లో ఎంటర్‌ప్రైజ్ విభాగం నుంచి



ఆపిల్‌కు బలమైన డిమాండ్ ఉందని పేర్కొన్నారు. ఇదిలా ఉండగా, 2023 ఏప్రిల్‌లోనే ఢిల్లీ, ముంబైలో రెండు రిటైల్ స్టోర్లను ప్రారంభించింది. ఈ స్టోర్లకు వచ్చిన ఆదరణ నేపథ్యంలో విస్తరణ దిశగా అడుగులు వేస్తోంది. త్వరలోనే బెంగళూరు, పుణె, ఢిల్లీ-ఎన్‌సిఆర్, ముంబైలో మరో నాలుగు స్టోర్లు ప్రారంభించనున్నట్లు ప్రకటించింది.

## వినియోగం పెంచితేనే ఎకానమీకి బూస్ట్

**న్యూఢిల్లీ, జనవరి 31:** మోదీ ప్రభుత్వం మూడోసారి అధికారం చేపట్టాక పూర్తి సంవత్సరానికి ప్రవేశపెడుతున్న బడ్జెట్‌పై సర్వత్రా ఆసక్తి చూపుతోంది. వృద్ధిరేటు అంచనాలు క్షీణించిన వేళ, దీన్ని తిరిగి గాడిన పెట్టేందుకు చర్యలు తీసుకోక తప్పని పరిస్థితి. ముఖ్యంగా ప్రజల కొనుగోలు శక్తిని పెంచడం ప్రధానమైన టాస్క్ ఇందులో భాగంగానే వేతన జీవులకు ఊరటనిచ్చే అంచనాలు ఉన్నాయి. దీనితో పాటు అన్ని వర్గాల వినిమయాన్ని పెంచాల్సిన అవసరం ఉందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి జీడీపీ వృద్ధి రేటు 6.4 శాతంగా నమోదు కావొచ్చని కేంద్ర గణాంక కార్యాలయం అంచనా వేసింది. గత ఆర్థిక సంవత్సరంలో ఇది 8.2 శాతంగా ఉంది. దేశీయ వృద్ధి అంచనాలు నాలుగేళ్ల కనిష్ఠ స్థాయికి చేరిన వేళ నిర్మల సీతారామన్ బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. ఈ నేపథ్యంలో వేతన జీవులకు పన్ను ఊరట కల్పించడం ద్వారా ఆర్థిక వ్యవస్థకు ఊతం ఇవ్వొచ్చని ఎక్కువ మంది ఆర్థిక నిపుణులు విశ్లేషిస్తున్నారు. ఓ వైపు ద్రవ్యోల్బణాన్ని అదుపుచేస్తూనే వృద్ధికి చర్యలు తీసుకోవడంతో కూడిన వ్యవహారమేనని అభిప్రాయపడుతున్నారు. వినియోగ వ్యయానికి, దేశాభివృద్ధికి మధ్య ప్రత్యక్ష సంబంధం ఉంటుంది. ఈ వ్యయాలు ఎంత ఎక్కువగా పెరిగితే అభివృద్ధి అంతగా ఊపందుకుంటుంది. దాంతో పరిశ్రమలు కార్మికశక్తిని పెంచుకోవాల్సి వస్తుంది. వారి ఆదాయాలు పెరిగి జీవన ప్రమాణాలు మెరుగవుతాయి. ఫలితంగా స్థూల దేశీయోత్పత్తి పెరుగుతుంది. ఇదంతా ఒక చక్రంలా పనిచేస్తుంది. కాబట్టి దేశవినియోగంపై ఆధారపడి ఉంటుంది. ఇతర మౌలిక సదుపాయాల కల్పనపై పెట్టుబడులు పెరగాలని ఆర్థికనిపుణులు సూచిస్తున్నారు. వృద్ధికి చర్యలు చేపడతారన్న అంచనాలతో ఈ సారి బడ్జెట్‌పై వేతనజీవులు గంపెడాశలు పెట్టుకున్నారు. ముఖ్యంగా కొత్త పన్ను విధానంలో శ్లాబుల సవరణ, రిబేట్ పెంపు, స్టాండర్డ్ డిడక్షన్ పెంపు ఉన్నాయి. ప్రస్తుతం పన్ను విధానంలో ఉన్న రూ.75 వేల స్టాండర్డ్ డిడక్షన్ పరిమితిని లక్ష రూపాయలకు పెంచాలని కొత్త పన్ను నిపుణులు కోరుతున్నారు.



## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జనవరి 31:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు వరుసగా నాలుగోరోజు లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ సానుకూల సంకేతాల మధ్య ఉదయం లాభాల్లో ప్రారంభమైన మార్కెట్లు రోజంతా అదే బాటలోనే పయనించాయి. ఐటి, ఆటో రంగ షేర్లలో కొనుగోళ్లతో సూచీలు రాణించాయి. దీంతో మార్కెట్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 740 పాయింట్లు పెరిగి 77,500.57 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 258 పాయింట్లు పెరిగి 23,508 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.86.61 వద్ద స్థిరపడింది. ఎల్‌అండ్‌టి, ఇండస్ ఇండ్ బ్యాంకు, నెస్లే ఇండియా, టైటాన్ కంపెనీ, టాటా స్టీల్, టాటా మోటార్స్, ఐటిసి, హిందుస్థాన్ యూనిలీవర్, మారుతి సుజుకి, ఏసియన్ పెయింట్స్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. భారతీఎయిర్‌టెల్, బజాజ్ ఫిన్‌సర్వ్, బజాజ్‌ఫైనాన్స్, ఐసిఐసిఐబ్యాంకు, కోటాక్ మహీంద్రా బ్యాంకు వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి.




# వాణిజ్యం

## నేటి నుంచి మారుతున్న రూల్స్

**ముంబై, జనవరి 31:** సామాన్యులపై ప్రభావం చూపే అనేక ప్రకటనలు ఫిబ్రవరిలో ఉన్నాయి. కేంద్రాల్లోని ప్రకటనలతో పాటు ఆర్బీఐ బడ్జెట్ రేట్లపై నిర్ణయాలు, యూపీఐ నిబంధనల్లో కొత్త మార్పులు అమల్లోకి రానున్నాయి. వీటితో పాటు అంశాలు ఫిబ్రవరిలో చోటు చేసుకుంటున్నాయి. 2025-26 ఆర్థిక సంవత్సరానికి గానూ కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఫిబ్రవరి 1న బడ్జెట్ (యూనియన్ బడ్జెట్ 2024) ప్రవేశపెట్టనున్నారు. ఇందులో ఎలాంటి మార్పులు ఉండబోతున్నాయోనని దేశ ప్రజలు ఎంతో ఆశతో ఉన్నారు. ఆదాయపు పన్ను చెల్లింపుదారులకు ఊరట, నిరుద్యోగులకు భరోసా, కిసాన్ సమ్మాన్ నిధి పెంపు వంటి అంచనాలు ఉన్నాయి. ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకోనుందో తెలియాలంటే గంటలు ఆగాల్సిందే. 2023 ఫిబ్రవరి నుంచి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రెపో రేటును 6.5 శాతం వద్ద కొనసాగిస్తూనే ఉంది. ద్రవ్యోల్బణం తగ్గుముఖం పట్టడంతో ఫిబ్రవరి 7న నిర్వహించే ఆర్బీఐ ద్రవ్య పరపతి విధాన కమిటీ (ఎంపిసి) ప్రకటన వడ్డీ రేట్ల తగ్గింపు ఉండే అవకాశం ఉందని ఆర్థికవేత్తలు అంచనా వేస్తున్నారు. అంచనాల కంటే వృద్ధి నెమ్మదించడం, కమిటీలో కొత్త సభ్యులు చేరికల కారణంగా ఈ సారి వడ్డీ రేట్ల కోతనే ఆశలు మళ్లీ చిగురించాయి. డిజిటల్ చెల్లింపులకు మరింత భద్రతపెంచే దిశగా నేషనల్ పేమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పిసిఐ) ముందడుగు వేసింది. ఇందులో భాగంగా యూపీఐ లావాదేవీలకు సంబంధించి కొత్త నిబంధనను తీసుకొచ్చింది. యూపీఐ లావాదేవీ ఐడీ కచ్చితంగా ఆల్ఫానమరికా ఉండేలా చూడాలని పేమెంట్ ప్లాట్‌ఫామ్‌లకు సూచించింది. ఐడీలో అంకెలు, అక్షరాలు మాత్రమే ఉండాలని, స్పెషల్ క్యారెక్టర్లుఉంటే లావాదేవీలను అనుమతించబోమని ప్రకటించారు. ఫిబ్రవరి 1 నుంచి ఈ నిబంధన అమల్లోకి రానుంది. దాదాపు అన్ని ప్లాట్‌ఫామ్‌లు ఇప్పటికే ఈ నిబంధనలను పాటిస్తున్నాయి. ఒకవేళ పాటించకపోతే మీ లావాదేవీ ఆగిపోయే అవకాశం ఉంది. కాబట్టి మీ యాప్‌ను అప్‌డేట్ చేయండి. మరిన్ని వివరాలకు మీ కస్టమర్‌లను సంప్రదించండి. దేశీయ కార్ల తయారీ దిగ్గజం మారుతీ సుజుకీ కార్లధరల పెంపును తాజాగా ప్రకటించింది. ఫిబ్రవరి 1 నుంచి ఈ పెంపు అమల్లోకి వచ్చింది. సెలెరియా, ఇన్విక్టో, వ్యాగన్‌ఆర్, స్విఫ్ట్, ఎసయూవీ బ్రెజా, విటారా, ఆల్టో, ఎక్స్‌ప్రెసో, బాలెనో, కాంపాక్ట్ ఎస్యూవీ, డిజైర్




ఇలా అన్ని మోడళ్లపై ధరలు పెంపు ఉంటాయి. కారు మోడల్ ఆధారంగా అత్యధికంగా రూ.32,500 వరకు పెంపు ఉన్నట్లు ఇటీవలే ప్రకటించింది. ప్రతి నెలా ఒకటో తేదీన చమురు సంస్థలు ఎల్పీజీ సిలిండర్ ధరలను సవరిస్తుంటాయి. గృహ అవసరాలకు వినియోగించే సిలిండర్లతో పాటు వాణిజ్య సిలిండర్ ధరలను అంతర్జాతీయ మార్కెట్ ధరలకు అనుగుణంగా సవరిస్తుంటాయి. ఈ సారి ఎలాంటి మార్పులు చేస్తారో చూడాలి.

## కరెంటు ఛార్జీల భారం ఇబ్బందికరం: సిఇఎ అనంత నాగేశ్వరన్

**ముంబై, జనవరి 31:** రాష్ట్రాలు వ్యాపార రంగంలోని సంస్థలపై కరెంటు ఛార్జీలను భారీ మోపుతున్నాయని చీఫ్ ఎకనామిక్ అడ్వైజర్ అనంత నాగేశ్వరన్ అభిప్రాయపడ్డారు. ఆర్థిక సర్వే 2025 విడుదల అనంతరం ఆయన విలేకర్లతో సమావేశమయ్యారు. మారుతున్న భౌగోళిక రాజకీయ సమీకరణలు చాలా కీలకమని పేర్కొన్నారు. మార్పులో గ్లోబలైజేషన్ శక్తిగా ఆయన.. ప్రపంచ స్థాయిలో జీవన ప్రమాణాలను, అనుసంధానతను పెంచింది. వ్యయాలను తగ్గించిందని అభివర్ణించారు. ప్రపంచ స్థాయిలో చైనా అత్యంత వేగంగా ఎదుగుతోందని నాగేశ్వరన్. కేవలం 10 ఏళ్ల కాలంలోనే ప్రపంచంలోనే 70 శాతం సౌరశక్తి ఆధారిత విద్యుత్తు తయారీ కేంద్రంగా మారింది. సూక్ష్మ, చిన్న, మధ్యతరగతి పరిశ్రమలపై నియంత్రణలను తగ్గించాలని ఆయన అభిప్రాయపడ్డారు. వేగవంతమైన ఆర్థిక వృద్ధి కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంస్కరణలను చేసి.. చిన్న, మధ్యతరగతి సంస్థలు వ్యయ నియంత్రణలతో, పోటీగా నిర్వహించేలా తయారు చేయాలి అని పేర్కొన్నారు. ప్రధాన భారత్‌లో చాలా రాష్ట్రాల వ్యాపారాలపై అత్యధిక కరెంటు ఛార్జీల భారం మోపుతోంది. ఈ వియత్నాం, బంగ్లాదేశ్ వంటి దేశాలతో మనం పోటీ పడే పరిస్థితి లేకుండా పోతుంది. వియత్నాంలో పరిశ్రమలకు అనుకూలమైన ఈ ఛార్జీలుఉన్నాయి. వ్యవసాయ రంగంపై ప్రత్యేక దృష్టి ఉంది. ఈ రంగంలో బలమైన వృద్ధి నమోదైతే, జీడీపీ వృద్ధిరేటులో 0.75 శాతం నుంచి 1 శాతం వరకు ఉంటుంది. 2026 నాటికి ప్రతి పిల్లవాడికి ప్రాథమిక అక్షరాస్యత, గణితం వచ్చేలా చేయాలన్న లక్ష్యంతో నైపుణ్యం భారత్ కార్యక్రమంపై దృష్టిపెట్టారు. దీని వల్ల బిహార్, గుజరాత్ వంటి చోట్ల సానుకూల ఫలితాలు వచ్చాయి. భారత్‌లో గత పదేళ్లకు పైగా మౌలిక వసతుల అభివృద్ధిపై దృష్టిసారించడం సానుకూలఫలితాలను ఇచ్చింది. సరికొత్త రైళ్ల, ఎయిర్ పోర్టు, ఓడరేవులు అందుబాటు లోకి రావడంతో టర్న్ అరౌండ్ టైం 4 గంటల నుంచి 30 గంటలకు తగ్గింది. విద్యుత్తు రంగంలో ఉత్పత్తి పెరుగుదల, డేటా వ్యయం తగ్గింపు, టెలికాంఫ్రా ఇన్‌స్కాషన్‌లో కీలక విజయాలు. తప్పుడు వాణిజ్య ప్రకటనలు, సెలబ్రిటీల ఎండార్స్‌మెంట్‌లు, అస్పష్టమైన లేబులింగ్‌లు ఆందోళనకరం. ముఖ్యంగా అల్ట్రా ప్రాసెస్డ్ ఫుడ్‌ను ఈ విధానాలలో అమ్మడం వినియోగదారుల ఆరోగ్యాన్ని తీవ్రంగా దెబ్బతీసే ముప్పు ఉంది. కేన్సర్లు, శ్వాస సంబంధ సమస్యలు, గుండెజబ్బులు, జీర్ణకోశ సమస్యల ముప్పు పొంచి ఉంది. ఈ యేడాది తొలి అర్ధ భాగంలో ఆర్థిక వృద్ధి 6శాతం ఉంది. ద్వితీయార్థంలో మరింత బలపడినట్లు అంచనా వేస్తున్నాం.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd, at Plot Nos. 56&58, 9th line, Ramnagar, Ongole - 523001, ph: 2312451, Fax: 08592-236879, RNI No, 64847/96, Editor.Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act, Regd. No.H/SD/337/12-14 Air Surcharge:Delhi:40 Ps